ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

6-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 64 పేజీలు: 10+4 వెల: 8.00

**యుఎస్‌లో 20వేల మంది రెవెన్యూ ఉద్యోగుల కోత**

**మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి: అమిత్‌షా**

5లో

# బలమైన ఆర్థికశక్తిగా ఎపి



శనివారం ముప్పాళ్ల గ్రామంలో జరిగిన సభలో డ్వాక్రా మహిళలతో చంద్రబాబు

## 10నెలల్లోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం

## ఎస్సీల సంక్షేమం కోసం 27 పథకాలను అమలు చేశాం

## పి4తో పేదరికాన్ని తరిమికొడతాం

## ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. పేదరికమనే ఊసు రాని ఒక నిర్మాణాత్మక వ్యవస్థను స్థాపించాలనే లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి అంశంలోను మన ప్రభుత్వం నూతనంగా ఆలోచిస్తోంది.మేధోమథనం చేస్తోంది,తరువాత కార్యచరణపెడతామన్నా విషయం గుర్తుంచుకోవాలి ఇవాళ్టి రోజుల్లో సెల్‌ఫోన్ అందరికీ అత్యవసర వస్తువుగా మారిందన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని గుర్తు చేశారు. మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశమని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్రపటాలకు చంద్రబాబు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ముప్పాళ్లలో వెంకట్రావమ్మ ఇంటికి ముఖ్యమంత్రి వెళ్లారు. వారి కుటుంబసభ్యుల వివరాలు తెలుసు కున్నారు. ఎస్సీ వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితమే నిర్ణయించాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు అని చంద్రబాబు తెలిపారు. వేదాద్రికంచల ఎత్తిపోతల పునరుద్ధరణ పనులకు రూ.15 కోట్లు ఇస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. సుబాబుల్ పంటకు మద్దతుధర ఇచ్చే అంశం సమీక్షిస్తున్నామని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రైల్వే జోన్ సాధించామని గుర్తుచేశారు. పీ4 ద్వారా మరిన్ని మంచి కార్యక్ర మాలు చేపట్టనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. అమరావతి నిర్మాణం జరగాలి, పోలవరం కట్టాలి. సూపర్6 కూడా అమలు చేయాలి. కష్టమైనా ఇష్టంగా పనిచేస్తున్నా అన్ని పరిష్కరిస్తాం. ముప్పాళ్ళలో ఐదుగురు మార్గదర్శులు, 41 బంగారు కుటుంబాలు ఉన్నాయి. ఇంటికి కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత నాదన్నారు. తలసరి ఆదాయం పెరగాలి 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా ఉంటుంది. ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోంది. చిన్నతనంలోనే సమాజం లోని అసమానతలపై జగ్జీవన్ రామ్ పోరాడారు. ఆ రోజుల్లో పాఠశాలల్లో రెండు కుండల సిద్ధాంతం ఉంటే కుండలు బద్దలు కొట్టిన ధైర్యశాలి జగ్జీవన్ రామ్. దేశంలో తొలిసారిగా ఎన్టీఆర్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహం హైదరాబాద్ లో ఏర్పాటు చేశాం. ఎస్సీలను ఆర్థికంగా పైకి తెచ్చాంఎస్సీల కోసం రూ. 8,400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకొచ్చాం. ఎన్టీఆర్ ప్రారం భించిన రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం. 1997లో స్టడీ సెంటర్లు ఏర్పాటుచేశాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 190రెసిడెన్షియల్ స్కూళ్లలో లక్షా 18వేల మంది విద్యార్థులు ఉన్నారు. రెసిడెన్షియల్ హాస్టళ్లలో లక్షమంది ఉన్నారు. నూటికి నూరు శాతం ఎస్సీ, బీసీ పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివించే బాధ్యత తీసుకుంటాం.

**పీ4తో చరిత్ర తిరగరాస్తాం:** పేదరికం నిర్మూలనే లక్ష్యంగా పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశాం. ఒకప్పుడు నేనిచ్చిన జన్మభూమి పిలుపుకు స్పందించి ప్రపంచంలోని తెలుగువారు కదిలివచ్చారు. గత పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టుపట్టించారు. రాష్ట్రాన్ని రాబందుల్లా దోచుకున్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు మన నెత్తిపై వేశారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. అయినప్పటికీ ప్రజాసేవే పమావధిగా ముందుకు వెళ్తున్నాను. నేను నిత్యం సమాజాన్ని అధ్యయనం చేస్తూ ఉంటాను. ఏదయినా 20, 30 ఏళ్ల ముందే >>2



# ప్రధాని మోడీకి మిత్రవిభూషణ్

## ఆదేశ అత్యున్నత పురస్కారం అందచేసిన అధ్యక్షుడు దిసనాయకే

**కొలంబో, ఏప్రిల్ 5:** శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్రవిభూషణ్ పురస్కారాన్ని ప్రధానిమోడీ అందుకున్నారు. బ్యాంకాక్‌లోజరిగిన బిమ్‌స్టెక్ సదస్సునుంచి నేరుగా శ్రీలంక పర్యటనకు వెళ్లిన ప్రధానికి అక్కడి ఎయిర్‌పోర్టులోసాదర స్వాగతం లభించింది. ఆ దేశ అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయక ఒక ప్రత్యేకకార్యక్రమంలోప్రధానిమోడీని అత్యున్నత పురస్కారంతో సత్కరించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతంచేయడంలో మోడీ కీలకపాత్రపోషించారని శ్రీలంకఅ ధ్యక్షుడు దిసనాయకే చెప్పారు. శ్రీలంకలో అత్యున్నత పౌరపురస్కారం అయిన మిత్రవిభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆనాటి అధ్యక్షుడు మహీంద రాజపక్ష అవార్డును నెలకొల్పారు. గతంలోమాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా అధినేత యాసర్ అరాఫత్‌లు ఈపురస్కారం అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్రవిభూషణ్ అందచేయడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఇది 140 కోట్లమంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసి డెన్షియల్ సెక్రటేరియట్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం >>2

# మరో మూడు రోజులు వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ అండమాన్ పరిసర ప్రాంతాలలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఈరోజు ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతాలలో ఉంది. సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది. ఉత్తరదక్షిణ ద్రోణి ఉత్తర మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర తమిళనాడు వరకు అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయి. దీని వలన రాగల మూడు రోజులు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 3040 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది . దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమల్లోను మూడు రోజులపాటు ఇదే పరిస్థితి ఉంటుంది.కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రాగాల నాలుగు రోజుల్లో క్రమంగా 2 నుండి 4 డిగ్రీల >>2

# పి4కి అనూహ్య స్పందన

# లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.10 కోట్ల వితరణ

## కాకుమాను మండలంలో 5,315 ఎకరాల కోసం లిఫ్ట్ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాత

**విజయవాడ, ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** అట్టడుగున ఉన్న పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన పీ4 కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. ముఖ్యమంత్రి పిలుపు మేరకు పేదలకు చేయూతను అందించేలా పీ4 కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు సంపన్నవర్గాలు ముందు కొస్తున్నాయి. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు మార్గదర్శకులుగా ఉండి బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఈక్రమంలో ఏకంగా సొంత నిధులతో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మించి ఇవ్వడానికి గుంటూరు జిల్లాలో ఒక పారిశ్రామిక వేత్త ముందుకు వచ్చారు. గుంటూరు జిల్లా కాకమాను మండలంలో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కెనాల్ ద్వారా నీటి సౌకర్యం ఉన్నా.. చివరి భూములకు నీరు అందడం లేదు. ఇక్కడ లిఫ్ట్ నిర్మిస్తే ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయి. దీంతో ఈ సమస్యను పరిష్కరించడానికి పి4పై సిఎం ఇచ్చిన పిలుపును అందుకుని ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ ముందుకు వచ్చారు. తమ సొంతూరులో రైతులు సాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడం ప్రముఖ విత్తన తయారీ సంస్థ ప్రసాద్ సీడ్స్



లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి రూ. 10 కోట్ల వితరణ ఇస్తామని సీఎం చంద్రబాబుకు అంగీకార పత్రం అందిస్తున్న ప్రసాద్ సీడ్స్ ఛైర్మన్ ప్రసాద్

యాజమాన్యాన్ని కదిలించింది. సమస్య పరిష్కారం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వంతో భాగస్వాములు అవుతామని ఈ మేరకు ప్రసాద్ సీడ్స్ ఛైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రిని కలిసి వివరించారు. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్లు వితరణ ఇస్తామని చెప్పారు. తద్వారా తమ సొంతూరు కాకుమాను గ్రామంతో పాటు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో సాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రసాద్ వితరణ ఎంతోమందికి స్ఫూర్తి కారుమంచి ప్రసాద్ సూచించిన విధంగా కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు డీపీఆర్ సిద్ధం చేసి, త్వరగా అనుమతులు ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రసాద్ అందించే ఆర్థిక సాయం ద్వారా లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. సొంత గ్రామంలో రైతులకు మేలు చేసేందుకు పెద్దమనసుతో ప్రసాద్ ముందుకు రావడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. తాను ఏ ఆలోచనతో అయితే పి4 విధానాన్ని ప్రకటించానో. దాన్ని అర్థం చేసుకుని వివిధ వర్గాల ప్రజలు ముందుకు >>2

# సిఐడి విచారణకు సీనియర్ అధికారి

**విజయవాడ ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎంపీ ప్రస్తుత శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజును వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వహయాంలో సీఐడీ కార్యాలయంలో చిత్రహింసలకు గురి చేసిన కేసులో నాటి గుంటూరు జిల్లా ఉన్నతాదికారిగా పనిచేసిన సీనియర్ ఐఏఎస్ అధికారిని దర్యాప్తు అధికారులు విచారించనున్నారు. తాజాగా మౌఖిక సమాచారం ఇవ్వగా నోటీసు ఇస్తే వస్తానని ఆ అధికారి చెప్పినట్లు తెలిసింది. ఈ మేరకు దర్యాప్తు అధికారులు తాఖీదు పంపనున్నారు. తనపై కస్టోడియల్ టార్చర్ జరిగిందని రఘురామకృష్ణరాజు గతేడాది నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ కేసులో నాటి గుంటూరు జిల్లా ఉన్నతాధికారిని విచారించాలని గతంలో ఆయన మీడియా ముఖంగా కోరారు. నా అరెస్టు కన్నా ముందే ఆ ఉన్నతాదికారి గుండె వైద్యులను సిద్ధంగా ఉంచాలంటూ అప్పటి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతికి సమాచారమిచ్చారు. ఆయన ఎవరి రిఫరెన్స్ మేరకు అలా చేశారో పిలిచి >>2

# మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధే లక్ష్యం

## రానున్న మూడేళ్లలో లక్షమందికిపైగా అభివృద్ధి

## వర్క్‌షాపును ప్రారంభించిన మంత్రి నారాయణ



శనివారం విజయవాడలో మెప్మా వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ, తదితరులు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు.రానున్న మూడేళ్లలో లక్ష మందికి పైగా మహిళా పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేస్తామన్నారు. విజయవాడ లోని ఓ ప్రైవేటు కన్వెన్షన్ లో మహిళా వ్యాపారాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికపై ఒక రోజు వర్క్ షాపును మంత్రి నారాయణ శనివారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పుంస్కరించుకుని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ముందుగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసుకున్న అన్ని కార్యక్రమాల్లో వంద శాతం ప్రగతి సాధించినందుకు సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒక్క రోజులో అత్యధిక ఎస్ హెచ్ జీ ఉత్ప త్తులు ఆన్లైన్ ద్వారా అమ్మి గిన్నిస్ రికార్డు, మూడు వరల్డ్ రికార్డు యూనియన్ ద్వారా ప్రపంచ రికార్డులు సాధించినందుకు ప్రతి ఒక్కరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కేవలం మూడు నెలల్లోనే ఎస్ హెచ్ జీ ప్రొఫైలింగ్‌ను పూర్తిచేసి పట్టణాల్లోని సంఘాల సమగ్ర సమాచారం ఆన్లైన్ చేయడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది కనీసం 80వేల సంఘాలకు రూ. 8వేల కోట్ల రుణాలను బ్యాంకు లింకేజీ ద్వారా పట్టణ పేద కుటుంబాలకు అందించాలని మెప్మా సిబ్బందికి మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ద్వారా లక్ష మందికి లబ్ధినందించాలన్నారు. స్వయం సహాయక సంఘ మహిళల 20వేల ఉత్పత్తులను ఈకామర్స్‌లో అన్బోర్డ్ చేసి ఈ ఏడాది రూ. 10వేల కోట్ల విలువైన విక్రయాలు జరపాలని లక్ష్యాన్ని నిర్దేశి స్తున్నట్లు పేర్కొన్నారు. మెప్మాలో ఖాళీలను త్వరలో పూర్తి చేస్తామన్నారు. మెప్మా సిబ్బందికి ముఖ్యమంత్రి హెచ్‌ఆర్ పాలసీని ఇచ్చారన్నారు. >>2

# కృష్ణా కరకట్ట రోడ్డు నాలుగు వరసలుగా అభివృద్ధి

**- సిఎం చంద్రబాబు**

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా కరకట్ట రోడ్డును నాలుగు వరసలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కొండవీడు వాగు నుంచి రాయపూడి వరకు ఈ రహదారి విస్తరణకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్) ప్రతిపాదనకు ఆయన మొగ్గు చూపడంతో ఈ ప్రాజెక్టుపై పూర్తి స్పష్టత వచ్చింది. కృష్ణానది వరదను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో కరకట్ట రోడ్డు దుర్భేద్యంగా ఉండేలా ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించాలన్న ప్రతిపాదనకు కూడా సీఎం అంగీకారం తెలిపారు. దీనికి సంబంధించి మున్సిపల్ మంత్రి నారాయణ, జలవనరులశాఖ ఉన్నతాధికారులు చర్చించి,తుది నిర్ణయం తీసుకోవాలని >>2



# అట్టడుగు వర్గాల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం

## రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపి పురందేశ్వరి

**విజయవాడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గంలో అట్టడుగు వర్గాలను వృద్ధిలోకి తెచ్చేలా ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అద్యక్షురాలు ఎంపీ పురందేశ్వరి అన్నారు,.రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని పలువురు నాయకులు కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. జగ్జీవన్ రామ్ జీవిత పర్యంతరం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని పేర్కొన్నారు. వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 , పౌరసత్వం బిల్లు లాంటివి చేసిందని గుర్తు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు త్వరలో చట్టమవుతుందని పేర్కొన్నారు. విజయవాడ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పురందేశ్వరి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు పురందేశ్వరి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అట్టడుగు వర్గాల కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. అప్రజాస్వామికంగా వక్ఫ్ సవరణ బిల్లు తెచ్చారని సోనియా గాంధీ అన్నారని పురందేశ్వరి విమర్శించారు. సోనియా ఆ సమయంలో రాజ్యసభలో ఉన్నారో లేదో తెలియదని రాహుల్, ప్రియాంక కూడా కనిపించలేదన్నారు. వక్ఫ్ బిల్లు ఏప్రిల్ 3న లోక్‌సభలో, 4న రాజ్యసభలో పాస్ అయిందని చెప్పారు. అల్లా మీద విశ్వాసంతో ధార్మిక కార్యక్రమాలకు భూమిని ఇస్తే అది వక్ఫ్ అవుతుందని పురందేశ్వరి అన్నారు. వక్ఫ్ బోర్డులో మాత్రమే సవరణ చేసారని, మతపరమైన అంశంలో కేంద్రం ఏమీ చెప్పలేదని అన్నారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో తలదూర్చలేదని స్పష్టం చేశారు. >>2



శనివారం ఛత్తీస్‌గఢ్‌దంతెవాడలో బస్తర్‌పాండుమ్ సాంస్కృతికవేడుకల్లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను సత్కరిస్తున్న ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి

# బలమైన ఆర్థిక శక్తిగా ఏపి

>> ఆలోచిస్తాను. నా మాటలు ఆచరణలో పెట్టిన వారు బాగుపడ్డారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొస్తే నేను రెండో తరం సంస్కరణలకు శ్రీకారం చుట్టాను. ప్రధాని మోడీ సమర్థ నాయకత్వంలో 2047 నాటికి ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటుంది. అమెరికా వంటి దేశాల్లో అక్కడి వారికంటే మన భారతీయులదే అత్యధిక తలసరి ఆదాయం నమోదవుతోంది. స్వర్ణాంధ్ర విజన్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది ఎన్డీఏ ప్రభుత్వ సంకల్పంగా పెట్టుకున్నాం. 2047 నాటికి రూ.54.60 లక్షల తల సరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాం. తలసరి ఆదాయం 2023-24 మధ్య రూ.2.66 లక్షల కాగా 2024-25 మధ్య రూ.2.98 లక్షలకు పెరిగింది.

**సంక్షేమ వసతి గృహన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు:** ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను



తానుపెట్టిన కాఫీని అందరికి అందిస్తున్న సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు. చంద్రబాబుతో పాటు ఈ పర్యటనలో హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని ,నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధే కీలకంగా పనిచేస్తున్న ఎంఎల్ఏ తంగిరాల సౌమ్యను ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి ముందు చంద్రబాబు అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.డ్వాక్రా స్టాల్స్‌ను పరిశీలించారు, మంత్రులు కొల్లురవీంద్ర , సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వవిప్ తం గిరాల సౌమ్య ఎంపీ కేశినేని శివనాథ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.10 కోట్ల వితరణ

>>రావడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని సీఎం అభిప్రాయ పడ్డారు. 4 దశాబ్దాలు గా సీడ్స్ బిజినెస్ గుంటూరుజిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకు మాను గ్రామానికి చెందిన కారుమంచి ప్రసాద్ 4 దశాబ్దాలుగా విత్తన వ్యాపారంలో ఉన్నారు. 1995 నుంచి ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన సహాయం చేస్తూ వస్తున్నారు. పెదనందిపాడు లిఫ్ట్ స్కీంను పూర్తి చేయడానికి 1995లో ఆయన ఆర్థిక సాయం అందించారు. **కొమ్మమూరు లిఫ్ట్ ఇలా** 43 కి.మీ పొడ వున్న కొమ్మమూరు కాలువలో చివరి 10కి.మీ. మేర భూములకు ఎన్నాళ్లుగానో సాగునీరు సరిగ్గా అందడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్ ను నిర్మించాల్సి ఉంది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాకారమైతే కాక మాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు పుష్కలంగా నీరు అందు తుంది. అలాగే కాకమాను మండలంలో ప్రజలకు తాగునీటి సమస్య తీరుతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి 10 కి.మీ. పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువ అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టుకు సాయం చేసేందుకు ప్రసాద్ ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.

# మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధే లక్ష్యం

>> ఇప్పుడు మెప్మా సిబ్బందికి హెచ్ఆర్ఎంఎస్ ను రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలలో సుయోగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి సింగల్ విండో సిస్టం ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాలు పట్టణ పేదలకు అందించాలన్నారు. మెప్మాలో అన్ని విభాగాలలో డిజిటల్ ఇనిషియేటివ్ ల ద్వారా పారదర్శకత పెంపుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. మెప్మా లో ఈకామర్స్ పాలసీని రూపొందించి తద్వారా మన ఉత్పత్తులను దేశ, ప్రపంచ వ్యాప్తంగా విస్తృత మార్కెట్ కల్పించాలన్నారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చెప్పిన విధంగా విజన్2047 లో పేదరిక నిర్మూలన ఒక అంశమని, అలాగే ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ఉండేలన్నదే లక్ష్యమని మెప్మా సిబ్బంది తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఒక ఏడాదిలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చేయడం మన లక్ష్యమని, అయితే అదనంగా మరో 20వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మహిళా పారిశ్రామికవేత్తల వార్షిక టర్నోవర్ రూ. కోటి కి పైగా ఉండాలా వారిని ప్రోత్సహించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అసంఘటిత కార్మికులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ లిట్రసీ, ఫైనాన్షియల్ లిట్రసీ పై అవగాహన పెంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం స్వయం సహాయక సంఘ మహిళల కోసం మెప్మా అధికారిక వెబ్ సైట్, మహిళా కాశం యాప్, పట్టణ నిరాశ్రయుల వసతి గృహం కోసం నివాసం యాప్, సంఘాలలోని సదుపాయం కోసం మెప్మా లోన్ ఛార్జ్ క్రియేషన్ మెకానిజం, మెప్మా సిబ్బంది కొరకు హెచ్ఆర్ఎంఎస్ డాష్ బోర్డ్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. అలాగే అసంఘటిత కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఈశ్రమ్ పథకంతో అనుసంధానం చేస్తూ వారికి ఆర్థిక భద్రత కల్పించేందుకు గాను మెప్మా, కార్మిక శాఖ మధ్య అవగాహన ఒప్పందం(ఎంఓయూ) చేసుకున్నారు. ఎస్సీ లబ్ధిదారులకు మార్చి 2025, బ్యాంకు లింకేజీ రుణం రూ. 143.55 కోట్లు, పీఎం స్వానిధి రుణం రూ. 2.21 కోట్లు చెక్ లను మంత్రి నారాయణ చేతుల మీదుగాఅందచేశారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన ఎస్సీ మహిళా వ్యాపారవేత్తలకు ప్రశంసా పత్రాలు, ఎక్స్ లెన్స్ సర్టిఫికెట్లను అందచేశారు కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎం.వి. శేషగిరి బాబు, మెప్మా మిషన్ డైరక్టర్ ఎన్. తేజ్ భరత్, ఏడీ ఐ. మాధవి, ఉన్నతాధికారులు, ప్రాజెక్ట్ డైరక్టర్లు, స్వయంసహాయక మహిళలు, స్టేట్‌మిషన్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం

>> 2013 లో ఎన్నికలకు కొన్ని నెలల ముందువక్ఫ్ బోర్డును సవరణ చేసారన్నారు. మైనారిటీలలోనే విభజన తీసుకొచ్చేలా 2013 లో యూపీఏ ప్రభుత్వం చేసిందని అన్నారు. 9.5 లక్షల ఎకరాల భూమి వక్ఫ్ కలిగి ఉందని, రైల్వే డిఫెన్స్ తరువాత అంత ఎక్కువ భూమి కలిగి ఉన్నది వక్ఫ్ మాత్రమేనని తెలిపారు. వక్ఫ్ బోర్డు వద్ద ఉన్న భూములు సరిగా వినియోగించితే మైనారిటీల ఇబ్బందులు దూరం చేసే అవకాశం ఉందని అన్నారు. వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిద్యం కల్పించారన్నారు. ఆర్టికల్ 14ను అనుసరించే సవరణలు చేశారని పురందేశ్వరి వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల అభిప్రాయ సేకరణ చేయాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి రిఫర్ చేశాం. 92 లక్షలకుపైగా పిటిషన్స్ జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వచ్చాయి. 25 రాష్ట్రాల నుంచి వక్ఫ్ బోర్డులు వారి రిప్రజెంటేషన్ ఇచ్చారు. 1.25 కోట్ల మందికి పైగా అభిప్రాయాలు తీసుకున్నాం. వక్ఫ్ బోర్డులో మాత్రమే సవరణ చేశారు. ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో తలదూర్చలేదు. రైల్వే డిఫెన్స్ తర్వాత వక్ఫ్‌కే ఎక్కువ భూమి ఉంది. వక్ఫ్ బోర్డులో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించారు. ఆర్టికల్ 14ను అనుసరించే సవరణలు చేశారు.

# మరో మూడు రోజులు వర్షాలు

>> సెంటీగ్రేడ్ పెరిగే అవకాశముంది. రాయలసీమలో రాగల రెండు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలలో గణనీయమైన మార్పు లేదు. తదుపరి రోజుల్లో స్వల్పంగా పెరిగే అవకాశముంది. ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనం.ఉత్తర మధ్య మహారాష్ట్ర నుండి ఉత్తర తమిళనాడు వరకు అంతర్గత కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ఉత్తరదక్షిణ ద్రోణి వీటి ప్రభావంతో ఈరోజు రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం.రేపు ,ఎల్లుండి రాష్ట్రంలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం.గంటకు 30-40 కి.మీ. వేగం తో గాలులు వీచే అవకాశం ఉంది,

# సిఐడి విచారణకు సీనియర్ అధికారి

>> విచారించాలి. ఒకవేళ నాకు ఆరోగ్యం బాగోలేకపోతే కేసు దర్యాప్తు అధికారి వైద్యులను అందుబాటులో ఉంచాలని కోరడం సహజం. ఏ మాత్రం సంబంధం లేని ఆ ఉన్నతాదికారి జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను కోరడం చూస్తే నాపై అప్పట్లో జరిగింది కుట్ర కాక ఏమనాలి అని ఆయన ప్రశ్నించారు. మరోవైపు పూర్వపు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిని ఈ నెల 7,8 తేదీల్లో విచారించేందుకు దర్యాప్తు అధికారులు నోటీసులిచ్చారు. ఇదే కేసులో విచారణకు రావాలంటూ ఐపీఎస్ సునీల్‌నాయక్‌ను నోటీసులు పంపగా ఆయన ఎప్పటికప్పుడు ఏదో కారణం చెప్పి తప్పించుకుంటున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో డిప్యుటేషన్‌పై వచ్చి సీఐడీ డీఐజీగా పనిచేసిన ఆయన్ను విచారణకు హాజరయ్యేలా ఆదేశించాలని బిహార్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని భావిస్తున్నారు.

# నాలుగు వరసలుగా అభివృద్ధి

>> సూచించారు. దీంతో రెండురోజుల్లో మంత్రి, అధికారులు భేటీ కాబోతున్నారు. ఈ ప్రాజెక్టుకు వారం రోజుల్లో టెండర్లు పిలిచేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. సీఎంతో చర్చించి అనుమతులు తీసుకున్న మేరకు కరకట్ట రహదారి పొడవు 7కి.మీ సెంట్రల్ డివైడర్‌తో నాలుగు వరసల విధానంలో ఉంటుంది. ముందుగా రిటెయినింగ్ వాల్ నిర్మాణం పూర్తయిన తర్వాత ఎర్త్‌వర్క్, వెట్‌మిక్స్, హాట్ మిక్స్ వంటి పనులు చేపట్టి బీటీ లేయర్ వేస్తారు. సెంట్రల్ మీడియం, సెంట్రల్ లైటింగ్‌తో ఫినిషింగ్ టచ్ ఇస్తారు. ఈ ప్రాజెక్టునిర్మాణానికి రూ.1,200 కోట్లు వ్యయం అవుతుందని ఏడీసీ అధికారులు అంచనా వేశారు.

# ఉద్యోగుల కోసం రియల్ టైమ్ డ్యాష్ బోర్డు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులు సమర్థంగా సేవలందించేలా కార్యాచరణ చేపట్టనుంది. దీనికోసం ఉద్యోగుల పనితీరు సూచించేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోంది. ఈ డ్యాష్ బోర్డులో ఉద్యోగుల హాజరు వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటి క్లియరెన్సుకు తీసుకున్న సమయం, పనితీరుకు సంబంధించిన అంశాలు తెలిసేలా వివరాలను డిస్‌ప్లే చేయాలని భావిస్తున్నారు.తద్వారా ఉద్యోగుల పనితీరును ఎప్పటికప్పుడు రియల్ టైమ్ లోనే నిశితంగా పరిశీలించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ డ్యాష్ బోర్డు ద్వారా రోజువారీగా ఉద్యోగులు విధులకు హాజరయ్యే వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటిని క్లియరెన్సు చేసేందుకు తీసుకున్న సమయం లాంటి అంశాలను కూడా నమోదు చేయాలని భావిస్తున్నారు. ఉద్యోగుల పనితీరును రియల్ టైమ్ లోనే వారివారి విభాగాధిపతులు పరిశీలించి ఆదేశాలిచ్చే విధంగా ఈ కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచేందుకు ఈ సరికొత్త విధానం అమలు చేయాలన్నది ఆలోచన. ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్లు: ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సాంకేతికను పెద్ద ఎత్తున వినియోగించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ అంటూ సంస్కరణలు తెచ్చింది. వీటితో పాటు పౌరసేవలను సులభతరంగా ప్రజలకు అందాలన్న లక్ష్యంతో అటు ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్లు పెట్టాలని భావిస్తున్నారు. తద్వారా వేగంగా పౌరసేవలు అందటంతో పాటు సులువుగా వారికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీనికోసం ఉద్యోగుల పనితీరును సూచించేలా ఓ రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ప్రభుత్వం రూపొందించాలని ఆలోచన చేస్తోంది.

తద్వారా ఉద్యోగుల పనితీరును ఎప్పటికప్పుడు రియల్ టైమ్ లోనే నిశితంగా పరిశీలించేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ డ్యాష్ బోర్డు ద్వారా రోజువారీగా ఉద్యోగులు విధులకు హాజరయ్యే వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటిని క్లియరెన్సు చేసేందుకు తీసుకున్న సమయం లాంటి అంశాలను కూడా నమోదు చేయాలని భావిస్తున్నారు. ఉద్యోగుల పనితీరును రియల్ టైమ్‌లోనే వారివారి విభాగాధిపతులు పరిశీలించి ఆదేశాలిచ్చే విధంగా ఈ కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. వాస్తవానికి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచేందుకు ఈ సరికొత్త విధానం అమలు చేయాలన్నది ఆలోచన. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగుల పని సామర్థ్యంపైనా నిశితంగా దృష్టి సారించింది.. దీనికితోడు ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు కూడా ఈ రియల్ టైమ్ డ్యాష్ బోర్డు ఉపకరించనుంది. పౌరసేవలను సులభతరం చేస్తూ సాంకేతికతను జోడించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగుల పని సామర్థ్యంపైనా నిశితంగా దృష్టి సారించింది. ప్రభుత్వ ఉద్యోగులు సమర్థంగా సేవలందించేలా కార్యాచరణ చేపట్టనుంది. దీనికోసం ఉద్యోగుల పనితీరు సూచించేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోంది. ఈ డ్యాష్ బోర్డులో ఉద్యోగుల హాజరు వివరాలతో పాటు దస్త్రాలు వెళ్లిన సంఖ్య, వాటి క్లియరెన్సుకు తీసుకున్న సమయం, పనితీరుకు సంబంధించిన అంశాలు తెలిసేలా వివరాలను డిస్‌ప్లే చేయాలని భావిస్తున్నారు. దీనికితోడు ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు కూడా ఈ రియల్ టైమ్ డ్యాష్ బోర్డు ఉపకరించనున్నది. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సాంకేతికను పెద్ద ఎత్తున వినియోగించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే వాట్సప్ గవర్నెన్స్ అంటూ సంస్కరణలు తెచ్చింది. వీటితో పాటు పౌరసేవలను సులభతరంగా ప్రజలకు అందాలన్న లక్ష్యంతో అటు ఉద్యోగులకూ కొన్ని బెంచ్ మార్క్లు పెట్టాలని భావిస్తున్నారు. తద్వారా వేగంగా పౌరసేవలు అందటంతో పాటు సులువుగా వారికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీనికోసం ఉద్యోగుల పనితీరును సూచించేలా ఓ రియల్ టైమ్ డ్యాష్ బోర్డును ప్రభుత్వం రూపొందించాలని ఆలోచన చేస్తోంది. పాలనకు అత్యంత కీలకమైన రాష్ట్ర సచివాలయంలో ఉద్యోగులకు సంబంధించిన వివరాలను సాధారణ పరిపాలన శాఖ ప్రస్తుతం నమోదు చేస్తోంది. అయితే ఇందులో ఉద్యోగుల హాజరు వివరాలు వరకూ మాత్రమే డ్యాష్ బోర్డులో నమోదు అవుతున్నాయి. ఇక నుంచి వారి వద్దకు వెళ్లిన ఇఫైళ్లు, ఇతర వివరాలను కూడా నమోదు చేయనున్నారు. హెచ్ఓడీ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ తరహా వ్యవస్థను రూపకల్పన చేసేలా రియల్ టైమ్ డ్యాష్ బోర్డును సిద్ధం చేస్తున్నారు. రియల్ టైమ్‌లోనే ఉద్యోగుల పనితీరును బేరీజు వేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠినంగా వ్యవహరించాలనేది ప్రభుత్వ ఆలోచన. ప్రత్యేకించి ఉద్యోగుల్లో జవాబుదారీ తనం పెంచేందుకు వీలుగా ఈ డ్యాష్ బోర్డు ఉపకరిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# కచ్చతీవులో పట్టుకున్న తమిళజాలర్లను విడిచిపెట్టాలి

## శ్రీలంక అధ్యక్షుడికి ప్రధాని మోడీ విజ్ఞప్తి

**కొలంబో, ఏప్రిల్ 5:** శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ తమిళ జాలర్ల సమస్యను లేవనెత్తారు. ద్వైపాక్షిక చర్చల్లోభాగంగా అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే వద్ద ఈ అంశాన్ని ప్రస్తావించారు. తమిళజాలర్లను వెంటనే విడుదలచేయాలని వారి పడవలను విడిచిపెట్టాలనికోరారు. రెండుదేశాలమధ్య ఎన్నో ఏళ్లుగా ఈ అంశం నలుగుతోంది. దానికి పరిష్కారం చూపేదిశగా తాజా పర్యటనలో చర్చలుజరిగాయి. మత్స్యకారుల సమస్యలకు పరిష్కారంచూపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఇప్పటికే తమిళనాడుప్రభుత్వం పలుసార్లు వెల్లడించింది. మోడీ శ్రీలంక పర్యటన నేపథ్యంలో ఇటీవల దీనిపై అభ్యర్థనలుచేసిన సంగతి తెలిసిందే. కచ్చతీవు వద్ద రాష్ట్ర జాలర్లు చేపలు పట్టేందుకు అను మతించేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు సీఎం స్టాలిన్ తెలిపారు. తమ రాష్ట్ర మత్స్యకారులను భారతీయ జాలర్లుగా కేంద్రంచూడాలన్నారు. కచనచతీవులో చేపలు పట్టడానికి వీలుగా శ్రీలంకతో కొత్త ఒప్పందం అవసరమని అన్నారు. 2010 తర్వాత శ్రీలంక భారత్‌మధ్య జాలర్ల అంశంపై చర్చలు లేవన్నారు. ఈక్రమంలోనే తాజాగామోడీ దీనిపై అభ్యర్థించడం జరిగింది. ప్రధానిమోడీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పురస్కారాన్ని ప్రధానంచేసింది. ద్వీపదేశ అధ్యక్షుడు అనురకకుమార దిసనాయకే శ్రీలంక మిత్రవిభూషణ పురాస్కరం అందచేసారు. మూడురోజులపర్యటనలోభాగంగాప్రధాని ఆదేశంలో పర్యటిస్తున్నారు. థాయిలాండ్‌లో బిమ్‌స్టెక్ సదస్సు ఉ ముగిసిన అనంతరం ప్రధానిమోడీ నేరుగా అక్కడకు చేరుకున్నారు. బండారునాయకే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగిన ఆయనను లంక ప్రభుత్వం ఘనంగా స్వాగతించింది. శనివారం ఉదయం ఇండిపెండెన్స్ స్క్వేర్‌వద్ద అధ్యక్షుడు సాంప్రదాయ పద్దతుల్లోఆహ్వానం పలికారు. ఇరుదేశాలమధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలకు ప్రతీకగా ఈ స్వాగతం నిలిచింది. రెండుదేశాలమధ్య కీలకరక్షణ ఒప్పందం కుదిరింది. రెండుదేశాలమధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. సంతకాలుకూడా జరిగాయి. ట్రింకోమలిని ఇంధనకేంద్రంగా అభివృద్ధిచేయ డం, శ్రీలంక తూర్పుప్రాంతానికి భారత్‌గ్రాంట్ అందించడం వంటి ఒప్పందాలుజరిగాయి. అలాగే ఇద్దరునేతలు సాంపూర్ సౌరవిద్యుత్‌ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభించారు. ద్వైపాక్షిక చర్చల అనంతరం మోడీ మాట్లాడుతూ 2019లో జరిగిన ఉగ్రదాడి కొవిడ్ మహమ్మారి ఇటీవలి ఆరినతక సంక్షోభం ఎలాంటి క్లిష్టసమయంలో అయినా భారత్ శ్రీలంక వెంట ఉంది. రెండుదేశాల భద్రతా ప్రయోజనాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి.ఈ దిశగాజరిగిన రక్షణ సహకారం ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని మత్స్యకారుల సమస్యపై మానవతా ధృక్పథంతో వ్యవహరించాలని అంగీకారానికి వచ్చామన్నారు. శ్రీలంకప్రభుత్వం తమిళన ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందనిఆశిస్తున్నామన్నారు. భారతప్రయోజనలపరంగా అధ్యక్షుడుసానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు అని తెలిపారు. భారత ప్రయోజనాలకు విరుద్ధంగా శ్రీలంక భూభాగాన్ని వినియోగించనివ్వబోమని ఆదేశాధ్యక్షుడు వెల్లడించారు. క్లిష్టసమయాల్లో న్యూఢిల్లీ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అన్నారు.



# నేడే భద్రాచలంలో సీతారాముల కల్యాణం

## ముత్యాల తలంబ్రాలు,పట్టువస్త్రసాలు సమర్పించనున్న టిఎస్ ముఖ్యమంత్రి రేవంత్

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరగనుంది. రామయ్య కళ్యాణం కోసం భద్రాద్రి అంగరంగవైభవంగా ముస్తాబైంది. రామాలయంలో మూలవరులకు ఏకంతంగా తిరుకళ్యాణం నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారి సన్నిధి నుంచి మంగళవాయిద్యాలతో మిథిలా కళ్యాణ మండపంనకు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకుని వస్తారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి 12.30 గంటల వరకు కళ్యాణ క్రతువు జరుగుతుంది. అభిజిత్ లగ్నంలో శ్రీసీతారాముల కళ్యాణంలో భాగంగా మాంగళ్యధారణ జరగనుంది. సుమారు 40వేల మంది భక్తులు ప్రత్యక్షంగా కళ్యాణం వీక్షించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు రాకతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటులేకుండా సుమారు 2వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. రాములోరి, సీతమ్మ కళ్యాణ శుభముహూర్తం శ్రీరామనవమి సందర్భంగా మహాద్భుతఘట్టాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇప్పటికే భద్రాద్రికి చేరుకున్నారు. ఆదివారం ఉదయానికి భక్తుల రాక మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచే రామాలయం విద్యుత్ దీపాల అలంకరణతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది. కళ్యాణం వేడుక జరిగే మిథిలా స్టేడియంలో శిల్పకళాశోభితమైన మండపాన్ని చక్కగా అలకరించారు. కళ్యాణాన్ని కన్నులారా చూసి తరించే భక్తులకు ఎండ, ఉక్కపోతతో ఇబ్బందులు పడకుండా మునుపెన్నడూ లేని విధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చొరవతో ఫాగ్‌మిస్ట్ (చల్లని మంచుపొగ)ను ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించారు. అంతేకాకుండా సెక్టార్‌లలో కూలర్‌లు, ఫ్యాన్‌లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భక్తులకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు ప్రకటించారు. అదేవిధంగా స్వామి వారి తలంబ్రాలు 200ల క్వింటాలను విక్రయించేందుకు 80 క్వింటర్లు, లడ్డూ ప్రసాదాలను 19 క్వింటర్లను భక్తులకు అందుబాటులో ఉంచనున్నారు.

రాములోరి కళ్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తరుపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలతో ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి వారి సన్నిధికి చేరుకుంటారు. రాములోరి కళ్యాణ క్రతువును నిర్వహించే మిథిలాస్టేడియంలో వేదపండితుల చేతులమీదుగా ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాల కాలంలో కేవలం 2015వ సంవత్సరంలో మాత్రమే నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ కళ్యాణమహోత్సవానికి హాజరై పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం తరుపున ఒక్క పర్యాయమే రావడం కావడం జరిగింది. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సంవత్సరం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో గత కల్యాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరు కాలేదు. కానీ నేడు జరిగే శ్రీరామనవమి తిరుకళ్యాణ మహోత్సవానికి భారీ భద్రత నడుమ ముఖ్యమంత్రి పట్టువస్త్రాలతో హాజరు కావడం మరొకసారి భద్రాచల అభివృద్ధికి దోహదం చేస్తుందని, రాష్ట్ర విభజన అనంతరం అన్ని విధాలుగా నష్టపోయిన భద్రాచలంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆదుకోవాలని భద్రాద్రి వాసులు కోరుతున్నారు. ఇప్పటికే రామాలయ మాఢవీధుల అభివృద్ధికి సుమారు రూ.35కోట్ల నిధులు విడుదల చేసి రామాలయంపై రేవంత్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని మంత్రులు తెలియజేశారు. నేడు సీఎం రాక సందర్భంగా రాష్ట్రానికి చెందిన అనేకమంది మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొననున్నట్లు అధికారులు తెలియజేశారు. భద్రాద్రికి రాజకీయ శోభ సంతరించుకుంది.

**సందడిగా ఎదుర్కోలు ఉత్సవం**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీసీతారామచంద్ర స్వామి వారికి శనివారం రాత్రి ఎదుర్కోలు ఉత్సవం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం దేవస్థానంలోని యాగశాలలో



విద్యుత్‌దీపకాంతులతో భద్రాచలం

యాగశాలపూజ, చతుఃస్థానార్చనం శాస్త్రోక్తంగా జరపారు. రాత్రి ఎదుర్కోలు ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు.ఈ క్రతవులో భాగంగా ఉత్సవమూర్తులను పల్లకీపై ఆశీనులను చేసి ప్రధాన ఆలయం నుంచి మంగళ వాయిద్యాలతో మిథిలా స్టేడియం ముఖద్వారం వద్దకు తీసుకుని వచ్చారు. వైకుంఠ ద్వారం వద్ద రామచంద్రుడిని, మిథిలా స్టేడియం ద్వారం వైపు సీతమ్మను ఎదురెదురుగా ఆశీనులను చేశారు. రామచంద్రుడు వైపు దేవస్థానం ఉపప్రధానార్చకులు కోటి శ్రీమన్నారాయణాచార్యులు, సీతమ్మ వైపు స్థానాచార్యులు వివరించారు. వర్ణనా కార్యక్రమం తరువాత రామయ్య, సీతమ్మల తరుపున అర్చకస్వాములు సన్నాయి, మంగళవాయి ద్యాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ మాలికా పరివర్తనం కార్యక్రమాన్ని ఆహ్లాదంగా నిర్వహించారు. ఈ సమయంలో భక్తుల కరతాల ధ్వనులు అంబురాన్నంటాయి. అనంతరం సీతారామచంద్రులను పక్కపక్కన ఆశీనులను చేసి ప్రత్యేక హారతిని సమర్పిచారు. చివరగా శ్రీసీతారామచంద్రస్వామి వారిని గరుడ వాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవకు తీసుకుని వెళ్లారు.

# ప్రధాని మోడీకి మిత్రవిభూషణ్

>> చేసారు. ప్రశంసా పత్రంతోపాటు రజత పతకాన్ని అందచేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో తొమ్మిది రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులుంటాయి. మెడల్‌పై ధర్మచక్రం బౌద్ధ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తున్నది. వరి కంకులతో ఉన్నపూర్ణ కలశం సమృద్ధికి చిహ్నం.

## వారం - వర్జ్యం

తేది : 06-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల శ్రీరామనవమి రా.7.28
పుష్యమి పూర్తి
వర్జ్యం మ.1.37 - 3.17
దు.సా.4.38 - 5.27
శుభసమయం : ఉ.6.10-6.40, సా.7.30-8.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలుగుతాయి. ఆరోగ్యంపట్ల శ్రద్ధ చాలా అవసరం.

**వృషభం :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**మిథునం:** ఉద్యోగాలలో మార్పులు పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులను కలుసుకొని కష్టసుఖాలను పంచుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**సింహం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** మీ అంచనాలు తప్పుతాయి. శ్రమాధికం. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**తుల :**ఋణ బాధలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**వృశ్చికం:**నూతన యత్నాలు అను కూలిస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వస్తులాభం.

**ధనుస్సు:** ప్రముఖుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మకరం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి. వాహనసౌఖ్యం.

**కుంభం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు అధిగమించి ముందుకు సాగరతారు. ఆరోగ్య సమస్యలు.

**మీనం :** ఊహించని విధంగా ధన లాభం పొందుతారు.వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్ర రాజధాని పరిధిలో పలుచోట్ల వినోద, క్రీడలు, తదితర హబ్‌లు

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ రాజధాని అమరావతికి చుట్టు పక్కల ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పలుచోట్ల వినోద, క్రిడలు, తదితర వాటికి హబ్‌లుగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ సన్నద్ధమవుతోంది. ఎక్కువ విస్తీర్ణంలో అటవీ భూములు తీసుకునేందుకు సీఆర్డీఏ ప్రయత్నాలను ప్రారంభించింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంది. మళ్లింపు (డైవర్షన్) విధానంలో ఈ భూములను తీసుకుని ఇతర ప్రాంతాల్లో ఇంతే విస్తీర్ణంలో బదలాయించేందుకు దృష్టి సారించింది. డైవర్షన్ విధానంలో అటవీ భూమి: రాజధాని ప్రాంతంలోని వివిధ అటవీ బ్లాక్‌లలో పలు కార్యకలాపాలు చేపట్టేందుకు సీఆర్డీఏ నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాల్లో సుమారు 10,357 ఎకరాల అటవీ భూమి ఇతర అవసరాల రీత్యా మళ్లించనున్నారు. డీనోటిఫికేషన్ కంటే డైవర్షన్ విధానం మేలన్న నిర్ణయానికి వచ్చారు. దీని కోసం సీఆర్డీఏ అధికారులు ఏలూరు, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల అటవీ అధికారుల నుంచి వివరాలను తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని గుడిమెట్ల, కొత్తూరు, చంద్రగూడెం, దాసుళ్లపాలెం, టి.గన్నవరం, తోలుకోడు, వెల్వడం, కొండపల్లి, జంగాలపల్లి. కృష్ణా జిల్లాలోని మెట్లపల్లి. ఏలూరు జిల్లాలోని కాట్రేనిపాడు, వట్టిగుడిపాడు నుంచి 5,090.52 ఎకరాలు తీసుకోనున్నారు. గుంటూరు, పల్నాడులో కర్లపూడి, కొండవీడు, మోతడక, నిడుముక్కల, పెదమద్దూరు, వెంకటాయపాలెం ఎక్స్‌టెన్షన్1, 4, 5, 7, 8 బ్లాక్‌ల్లో 5,267.28 ఎకరాల భూమి అవసరమని అధికారులు గుర్తించారు. ఈ భూములకు సంబంధించి గతంలో సర్వే చేసిన వివరాలు, పటాలను సీఆర్డీఏ అధికారులు తీసుకున్నారు. సర్వతోముఖాభివృద్ధి దిశగా: అటవీశాఖ నుంచి తీసుకునే భూములను దశల వారీగా అభివృద్ధి చేయాలని సీఆర్డీఏ తలపోస్తోంది. గోల్ఫ్ కోర్టు, జూ పార్కు, సైన్స్ సిటీ, క్రీడా అకాడమీలు, పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలన్నది ప్రణాళిక. ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లి అటవీ బ్లాక్‌లో గోల్ఫ్‌కోర్టు ఏర్పాటుకు అనుకూలంగా ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లా పరిధిలోకి వచ్చే వెంకటాయపాలెం బ్లాక్‌ల నుంచి దాదాపు 2 వేల ఎకరాలకు సంబంధించి స్పష్టత వచ్చింది. వేద్రాది హిల్ వేతో పాటు, అక్కడ నుంచి విజయవాడ భవాని పురం వరకు బోట్ షేరింగ్ ఏర్పాటు చేయనున్నది.



01పిఎన్‌డిజి05రైటప్: డా. బాబూ జగ్జీవన్ రామ్‌కు సీఎం

# మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్‌కు సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:**భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. తన వ్యక్తిగత కార్యాలయ ప్రాంగంలోని బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ మేరకు సోషల్ మాధ్యమంలో సీఎం చంద్రబాబు ఓ ట్వీట్ చేశారు. తన జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ ఆశించిన సమాజాన్ని నిర్మిద్దామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ఓ ట్వీట్ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానవని అభివర్ణించారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని నారా లోకేష్ పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న ఆలయంలో నేడు శ్రీరామనవమి ఆస్థానం



**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఆదివారం శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం6.30గంటల నుండి 8గంటలవరకు హనుమంతవాహనసేవ ఊరేగిస్తారు. ఆ తరువాత రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా నేటి సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంథాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. నేడు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దయ్యాయి.

## ఆద్యంతం భక్తిభావంతోనే శ్రీవారి దర్శనం

### - సామాన్యభక్తుడిలా అన్నప్రసాదం స్వీకరించిన మంత్రి నాదెండ్ల



**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆద్యంతం భక్తిభావంతోనే గడుపుతూ సాంప్రదాయదుస్తుల్లో రాష్ట్రపౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ కుటుంబంతో కలసి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ మీదుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ సాంప్రదాయాలతో సాధారణరీతిలోనే మంత్రిగా శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం బాగా జరిగిందని అన్నారు. శ్రీవారి దర్శనానంతరం నాదెండ్ల మనోహర్ కుటుంబంతో కలసి సామాన్యభక్తుడిగా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనానికి వెళ్ళారు. అక్కడ సామాన్యభక్తులతో కలసి ఆయన అన్నప్రసాదాలు స్వీకరించారు. టిటిడి తీసుకువచ్చినమార్పులతో నాణ్యతగా, రుచిగా అన్నప్రసాదం ఉండటం అభినందనీయమని తెలిపారు.

## వెంకన్న ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవి, ఎంపి రఘునందనరావు, సుప్రభాతసేవలో సినీ దర్శకుడు నాగఅశ్విన్ కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. దేవదేవుడిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి

### - ప్రధాని ముఖ్యకార్యదర్శి శక్తికాంత్‌దాస్



**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మనసు సంతోషంగా ఉందని, దేశ ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రధానమంత్రి ముఖ్యకార్యదర్శి శక్తికాంత్‌దాస్ ఆకాంక్షించారు. నుదుటిన తిరునామం ధరించి భక్తితో, సాంప్రదాయ దుస్తుల్లో శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం సాధరస్వాగతం పలికారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి శక్తికాంత్‌దాస్ కుటుంబానికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అమరావతిలో ప్రైవేట్ సంస్థలతో స్థిరాస్తి ప్రాజెక్టుల అభివృద్ధి

**విజయవాడ ఏప్రిల్ 05 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో ప్రైవేట్ సంస్థల ద్వారా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. రాజధానిలో భూములు కేటాయిస్తే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు చేపట్టేందుకు సిద్ధమని ఇప్పటికే నరెడ్కో ప్రకటించింది. ఇందులో భాగంగా పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, పురపాలకశాఖ కమిషనర్ సంపత్‌కుమార్ తదితరులు శుక్రవారం బెంగళూరులో పర్యటించారు. స్థిరాస్తి వ్యాపార రంగం అభివృద్ధి కోసం కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను పరిశీలించారు. అక్కడి ప్రముఖ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ల ప్రతినిధులు , స్థిరాస్తి వ్యాపారులతోనూ మంత్రి సమావేశమయ్యారు. పలు రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను పరిశీలించారు. అమరావతిలో ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించి మరింత అధ్యయనం తర్వాత ప్రభుత్వం అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

# ఆర్ట్‌గ్యాలరీ విజేతలకు బహుమతి ప్రదానం



**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** విజయవాడ ఐటిఐ కాలేజ్, స్కూల్‌ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆవరణలో ఇండియా ఆర్ట్ వన్‌డే వర్క్‌షాపులో పాల్గొన్న విజేతలకు శనివారం బహుమతి ప్రధానోత్సవం చేశారు. డ్రీం వర్క్ ఆర్ట్‌గ్యాలరీ, విజయవాడ స్కూల్‌ఆఫ్ ఆర్కిటెక్చర్ , ఏపి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా ఈ ప్రదర్శన వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి, మరియు ఇతర రాష్ట్రాల నుండి 300 మంది కళాకారులు, 2,500 మంది పిల్లలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్కూల్‌ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ కొండ రమేష్, బిబిఏ ప్రెసిడెంట్ భాషా, కళారత్న జయన్న, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# అయిదేళ్ల చిన్నారిపై 15 ఏళ్ల బాలుడు అత్యాచారం - పోక్సో కేసు నమోదు

**లక్కవరపుకోట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త** (ఉమ్మడి విజయనగరం జిల్లా)మండలములోని రంగరాయపురం గ్రామములో ఐదేళ్ల చిన్నారి పై15 ఏళ్ల మైనర్ బాలుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. విజయనగరం డి ఎస్ పీ ఎం శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ప్రక్క ఇంటిలో ఉండే మైనర్ అబ్బాయి టి వి చూసేందుకు చిన్నారి ఇంటికి 9 గంటల ప్రాంతం లో రాగా చిన్నారి తల్లి పాపని ఇంట్లో వదిలేసి ఇంటిబయట గిన్నెలు తోముకుని తిరిగి వచ్చే లోపు చిన్నారి పై బాలుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ దృశ్యాన్ని ఇంట్లోకి వచ్చిన తల్లి చూసి శుక్రవారం రాత్రే ఎల్ కోట పోలీసులకు పిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టామని బాధిత చిన్నారిని ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం వేపాడ ఎస్ ఐ బి దేవి ఆధ్వర్యములో పంపించామని చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. క్లూస్ టీమ్ అలాగే డాక్టర్స్ ఇచ్చిన రిపోర్ట్ మేరకు అత్యాచారం జరిగినట్లు ప్రాధమిక విచారణలో తేలిందని నిందితుడి పై అత్యాచారం, పోక్సో కేసు నమోదు చేశామని మైనర్ కావడం తో నిందిత బాలుడ్ని జువైనల్ కోర్టులో హాజరు పరుస్తామని అన్నారు.

బాధిత చిన్నారిని ఆర్ డి ఓ దాట్ల కీర్తి, ఎల్ కోట తహాసీల్దార్ ప్రసాద్ రావు లు ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం తరుపున సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో సి ఐ ఎల్ అప్పలనాయుడు, ఎస్ ఐ సి హెచ్ నవీన్ పడాల్ పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాలకు యోచన

**విజయవాడ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుకై యోచన చేస్తున్నట్లు ఈఎస్ఐ సూపరింటెండెంట్ డా వర్రా జ్యోతి అన్నారు. శనివారం ఏపియుడబ్ల్యుజె విజయవాడ యూనిట్, ప్రెస్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందజేశారు. ఐఎస్ఐ గుణదల ఆసుపత్రి జనరల్ మెడిసన్, సర్జికల్, గైనకాలజి, గుండె వైద్య నిపుణులు, రమేష్, కామినేని ఆసుపత్రికి చెందిన డాక్టర్లు, అమరావతి కంటి వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. ఏపియుడబ్ల్యుజె విజయవాడ అధ్యక్షుడు చావా రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా జ్యోతి మాట్లాడుతూ నామమాత్రపు చందాతో కార్మికునికి ఇఎస్ఐలో లక్ష వైద్య సదుపాయం అందిస్తున్నామన్నారు. కార్మికులు, వారి కుటుంబసభ్యులకు ఈఎస్ఐ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. ఈఎస్ఐ వర్తించే సంస్థలో పనిచేసే కార్మికులు, వారి కుటుంబసభ్యులు సంస్థలో చేరిన రోజు నుండి వైద్య సౌకర్యం అందుకునే అర్హత పొందుతారని, అవసరమైతే సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలందుకోవచ్చన్నారు. కార్మికులు పనిచేస్తుండగా అస్వస్తతకు, ప్రమాదాలకు గురైతే వారు చెల్లించిన చందాతో నిమిత్తం లేకుండా ఎటువంటి పరిమితులు లేకుండా వైద్య సదుపాయం కల్పిస్తామన్నారు. తమ వద్ద పనిచేసే కార్మికుల యాజమాన్యాలు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలన్నారు. చందా గోరంత అయితే కార్మికునికి లభించే భద్రత కొండంత అని ఈఎస్ఐ గుణదల డా.పూజారి రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో ఐజెయు జాతీయ సమితి సభ్యులు షేక్‌బాబు, ఏపియుడబ్ల్యుజె విజయవాడ కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# యువతిపై దాడి ఘటన బాధాకరం

### బాధితురాలికి అండగా ఉంటాం - జిల్లా టిడిపి అధ్యక్షుడు కిమిడి నాగార్జున, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

**గరివిడి ఏప్రిల్ 5 ప్రభాతవార్త** (ఉమ్మడి విజయనగరం జిల్లా )ప్రశాంతమైన పల్లెల్లో యువత ల పై దాడులు జరిగే విష సంస్కృతి రావడం బాధాకరమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం ఎంపీ కలశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం గరివిడి మండలం శివరాం గ్రామంలో కోంద్రు అఖిల అనే యువతి పై దాడి జరిగిన ఘటనపై నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయనగరం లోగల ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితురాలను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా నాగార్జున, అప్పలనాయుడు మాట్లాడుతూ నిందితుడికి కఠిన శిక్ష తప్పదని తెలిపారు. మహిళలపై దాడులు చేసే వారి పట్ల కూటమి ప్రభుత్వం ఉపేక్షి ంచబోదని స్పష్టం చేశారు.

చట్టాలు ఎంత కఠినంగా అమలవుతున్నప్పటికీ.. ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. బాధితురాలికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. ఆమెకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అధైర్యపడవద్దని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి నేతలు సువ్వాడ వనజాక్షి , కుమిలి శ్రీనివాసరావు,గవిడి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతంగా ఎదిగేందుకు ప్రభుత్వ భరోసా - ప్రతిభావంతులకు ఉపకరణాలను అందించిన ముఖ్యమంత్రి



**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్‌సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఎస్‌సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్ ఉన్నతి వడ్డీలేని రుణాల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి.. మహిళలతో మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ. 3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో ట్రై సైకిల్ రూ. 60 వేలు కాగా.. రూ. 1,80,000 విలువైన మూడు బ్యాటరీ ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ. 35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ. 8,500 విలువైన రెండు వీల్‌ఛైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రూ. 3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 5,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కోయంబత్తూరు నుంచి భగత్‌కి కోఠి(జోధ్‌పూర్)వెళ్లే నెంబర్ 06181ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 10వ తేదీ నుంచి జూలై 3వరకు ప్రతి గురువారం తెల్లవారుజామున 2.30గంటలకు కోయంబత్తూరు నుంచి బయలుదేరి శనివారం ఉదయం 11-30గంటలకు భగత్‌కి కోఠి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భగత్‌కి కోఠి నుంచి కోయంబత్తూరు వెళ్లే నెంబర్ 06182ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి జూలై 6వ తేదీ వరకు ప్రతి ఆదివారం రాత్రి 11గంటలకు భగత్‌కి కోఠి నుంచి బయలుదేరి, బుధవారం ఉదయం 9.30గంటలకు కోయంబత్తూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో తెలుగు రాష్ట్రాల్లో రేణిగుంట,కడప,ఎర్రగుంట్ల, గుత్తి,డోన్, కర్నూలు సిటీ,మహబూబ్ నగర్, కాచిగూడ, కామారెడ్డి, నిజామాబాద్,ముధ్ఖేడ్ స్టేషన్లతో పాటు ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి. బెంగళూరు-గుల్బర్గా ప్రత్యేక రైళ్లు : బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06519 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 5 నుంచి 26వ తేదీ వరకు ప్రతి శనివారం రాత్రి 9-15గంటలకు బయలుదేరి ఆదివారం ఉదయం 7-40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06520ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6 నుంచి 27వరక్లు ప్రతి ఆదివారం ఉదయం

గుల్బర్గా నుంచి 9-35గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 8గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.

మార్గమద్యలో ఈ రైళ్లు యలహంక, ధర్మవరం,అనంతపురం, గుంతకల్లు, ఆదోని,మంత్రాలయం,రాయచూరు,క్రిష్ణా,యాద్గీర్,షాహ్‌బాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి.

# తిరుమలలో ఇక గదుల పరిశుభ్రత కేటాయింపుకు ప్రత్యేక యాప్

**తిరుమల,ఏప్రిల్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మరింత సులభంగా దర్శనం, వసతి కల్పించేందుకు టిటిడి చర్యలు తీసుకుంటుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. తిరుమలలోని అతిధిగృహాలు, కాటేజీ గదులు పరిశుభ్రతను పెంచేందుకు సిబ్బందికి ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొందించి. ఈ యాప్‌పై అవగాహన కల్పించి తద్వారా వచ్చే ఫిర్యాదుల ద్వారా సమస్యలను పరిష్కరించి పరిసరాలు మరింత శుభ్రంగా ఉంచుకునే వీలు కలుగుతుందన్నారు. టిటిడిలో భక్తులకు కల్పించాల్సిన సత్వర సేవలపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి ఆయన సమీక్షించారు. ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సర్వదర్శనాలు.

ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా
ఓడరేవులు, షిప్పింగ్ & జలమార్గాల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం
ఇరిగేషన్ సర్కిల్ ఆఫీస్ కాంప్లెక్స్, గవర్నర్‌పేట్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా, ఎ.పి. పిన్: 520 002.
ఫోన్: 0866-2575123, ఇ-మెయిల్: dirvijayawada@iwai.gov.in, iwainw4@gamail.com

టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన

ఇ-టెండర్ నం: IWAI/VJA/NW-4/11/టెండర్లు/2024

ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (IWAI) ప్రాజెక్ట్‌ల అమలు, పర్యవేక్షణ & పనిచేయుటకు IWAI, విజయవాడకు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన అవసరమైన సాంకేతిక మానవ వనరుల సరఫరా మరియు విస్తరణకు వర్క్ కాంట్రాక్ట్ కొరకు అనుభవజ్ఞులైన, ప్రఖ్యాత మ్యాన్‌పవర్ సప్లై ఏజెన్సీల నుండి ఆన్‌లైన్ బిడ్లు/టెండర్లను ఆహ్వానిస్తుంది. వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్‌ను మా వెబ్‌సైట్ 'www.iwai.nic.in' మరియు CPPP పోర్టల్ 'https://eprocure.gov.in/eprocure/app' నుండి 03.04.2025 నుండి 16.04.2025 వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఆన్‌లైన్ బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 16.04.2025 15.00 గంటల వరకు మరియు టెండర్ తెరచు తేది: 17.04.2025న 15.30 గంటలకు. ఆన్‌లైన్ బిడ్‌లు https://eprocure.gov.in/eprocure/app ద్వారా సమర్పించవలెను.

డైరెక్టర్

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-1**
3rd Floor, Triveni Complex,
Palace Heights Hotel Building, Abids, Hyderabad- 1
O.A.No. 438 of 2024

Between
State Bank of India, SARB-II, Chikkadapally, Hyderabad. ... Applicant
AND
Mr.Bheesetti Ramu ... Defendant

To,
Mr. Bheesetti Ramu, R/o.7-128, Gavarapet, Veeravasaram Mandal, Konithiwada Post, Konthiwada, West Godavari, A.P. - 534 240.
Also at: E/o. ITC Infotech Pvt.Ltd,1-8-566,RTC 'X' Road, Zamistanpur, Hyderabad, Telangana - 500 020.

Take notice that the Applicant-bank has filed a case for recovery of Rs.25,38,171/- from you with further interest and costs. The notices sent to you were returned un-served. The Hon'ble Tribunal ordered the present paper publication under substitute of service of notice.

Take notice that the above case is posted on 09-05-2025 at 10.30 a.m. for your appearance in person or through Advocate, failing which the case will be determined in your absence.

Notice issued as per the orders of the Hon'ble Tribunal, dated 04-04-2025.

Place: HYDERABAD
Date: 04-04-2025

Sd/-Registrar,
Debts Recovery Tribunal-1

# అభివృద్ధివైపు అడుగులు - భక్తులకు మెరుగైన సౌకర్యాలు, - ఎమ్మెల్సీ సోమువీర్రాజు

**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తున్నాయని బిజెపి ఎంఎల్‌సి సోమువీర్రాజు తెలిపారు. హిందూ ధర్మప్రచారానికి, ఆలయాల నిర్మాణానికి టిటిడి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అభివృద్ధివైపు రాష్ట్రం అడుగులు వేస్తోందని అన్నారు. తిరుమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు పాలనసాగుతుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. శనివారం ఉదయం టిటిడి బోర్డు



సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్రఅధికారప్రతినిధి కోలా ఆనంద్‌తో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు.

# ముందుకు సాగని ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ పనులు

నెలవెట్ల సతీష్‌కుమార్ రెడ్డి

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్‌ఎల్‌బిసి) సొరంగ మార్గంలో జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోయారు. వీరిని రక్షించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్న సంగతితెలిసిందే. ఇప్పటికి రెండు మృతదేహాలను బయటకు తీసి వారి సొంత గ్రామాలకు పంపించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా కూడా పంపించారు. కేంద్ర రాష్ట్ర,ప్రత్యేక బలగాలను కూడా రంగంలోకిదింపి రెస్క్యూ చర్యలను ముమ్మరంచేసింది. అయితే వీరిజాడను పట్టుకోవటం అతిపెద్ద సవాల్‌గామారింది. సొరంగం లోపల నీళ్లు, బురుద పేరుకుపోవటంతో ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకోవడం అత్యంత క్లిష్టంగా మారిందని చెప్పవచ్చు. ఎస్‌ఎల్‌బిసి ప్రమాద ఘటనతో ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. దశాబ్దాలు గడుస్తున్నాప్రాజెక్ట్ పనులు మాత్రం పూర్తి కావటం లేదు. అసలు ఈ ప్రాజెక్ట్ స్వరూపం ఏంటి? సొరంగం అవసరం ఎందుకు? లాంటి అంశాలను ఒకసారి తెలుసుకుందాం.. ఎస్‌ఎల్‌బీసీ ( శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టు) తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టుల్లో ఒకటి, ఈప్రాజెక్ట్ పూర్తి కోసం20ఏళ్లుగా ఎదురు చూపులు తప్పడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను వినియోగించుకుని నల్గొండ జిల్లాలో ప్రధానంగా దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీటిని, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు తాగునీటి అందించేందుకు శ్రీశైలం ఎడమగట్టు బ్రాంచ్ కెనాల్ (ఎస్.ఎల్.బి.సి) ప్రాజెక్ట్‌ను తీసుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టాక మొదలైన సాగునీటి ప్రాజెక్టుల జలయజ్ఞంలో భాగంగా ఎస్‌ఎల్‌బిసి కార్యరూపం దాల్చింది. మూడులక్షల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో సుమారు రెండువేలకోట్ల అంచనాతో2007లో పనులు మొదలయ్యాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదంఇచ్చింది. ప్రాజెక్టుకు అప్పటి సీఎంవై.ఎస్. రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా 2007లో నిర్మాణపనులు ప్రారంభమయ్యాయి. నిర్ణీత గడువు మేరకు ప్రాజెక్టు పనులు మొదలయ్యాక నాలుగేళ్లకు పూర్తికావాల్సి ఉండాలి. కానీ ఇప్పటికీ పనులు మాత్రం పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టులో 43.93 కిలోమీటర్ల సొరంగం (టన్నెల్)మార్గం నిర్మించడంకీలకమైనది. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండు చోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్,రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులో కాల్వలు తవ్వాల్సిన ప్రాంతమంతా నల్లమల రిజర్వు అటవీ ప్రాంతంలో ఉండడంతో ప్రాజెక్టు పట్టాలు ఎక్కడానికి ప్రతిబంధకంగా మారింది. దీంతో సొరంగ మార్గాల నిర్మాణాలకు



కార్యాచరణ రూపొందించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి సొరంగం ద్వారా నీటిని తీసుకుని నల్గొండ జిల్లా పరిధిలోని చందంపేట మండలం తెల్దేవర్ పల్లి వద్ద నీటిని బయటకు పోయడానికి మొత్తంగా సుమారు 44కిలోమీటర్ల మేర సొరంగం తవ్వాల్సిన అవసరం ఏర్పడింది. శ్రీశైలం వైపు ఇన్‌లెట్ 13.9కి.మీ నిడివిలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ఔట్ లెట్‌కు 20.4 కిమీటర్ల నిడివిలో సొరంగాలు తవ్వాలి. దీనికికోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చింది.టన్నెల్ బోర్ మిషన్ (టీబీఎం)ను తెప్పించింది. ఇది రెండు సార్లు శ్రీశైలానికి భారీ వరదలు వచ్చిన సమయంలో నీటిలో మునిగిపోయి మర్మమతులకు గురైంది. ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టును రూ.1925 కోట్ల అంచనాతో మొదలు పెడితే అదిప్పుడు రూ.4 వేలకోట్లను దాటిపోయింది. ఈప్రాజెక్ట్ పూర్తికోసంమరో 2వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతాయి. ఏళ్లతరబడిగా టన్నెల్ పనులు జరుగుతుండటంతో సమస్యలు పెరగటమే కాకుండా బడ్జెట్ పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ ప్రాజెక్ట్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. 2026 జూన్ లోపు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా మంత్రులతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఈ మధ్యనే పనులు మొదలైనట్లుగా నీటి పారుదలశాఖ అధికారులు చెబుతున్నారు.అంతలోనే టన్నెల్ ప్రమాదంజరిగింది. తెలంగాణలో సుదీర్ఘకాలంగా నిర్మాణం జరుగుతున్న ప్రాజెక్టుగా ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టును చెప్పుకోవచ్చు. దీని నిర్మాణానికి సుమారు 42 ఏళ్ల కిందట ఆలోచన మొదలుకాగా, 20 ఏళ్ల కిందట నిధుల ఆమోదంతో పనులు కొనసాగుతూ వస్తున్నాయి. దాదాపు 44 కిలోమీటర్ల మేర ఎందుకు సొరంగం తవ్వుతున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండుచోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన మొదటి సొరంగం (టన్నెల్1) 9.2 మీటర్ల వ్యాసంతో 43.93 కిలోమీటర్లు నిర్మించాల్సి ఉండగా 34.37 కిలోమీటర్లు పూర్తయినట్లుగా నీటిపారుదల శాఖ ప్రకటించింది. దీనికి సంబంధించి రెండు వైపుల నుంచి అంటే ఇన్‌లెట్, అవుట్‌లెట్ వైపు నుంచి పనులు చేసుకుంటూ వచ్చారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద పనులు చేపట్టి అచ్చంపేట మండలం మన్నెవారి పల్లి వద్ద టన్నెల్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇంకా 9.56 కిలోమీటర్ల టన్నెల్ నిర్మించాల్సి ఉంది. మరో సొరంగం (టన్నెల్ 2) 8.75 మీటర్ల వ్యాసంతో 7.13 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయ్యింది. ఇది నల్లగొండ జిల్లా చందంపేట మండల తెల్‌దేవరపల్లి నుంచి నేరెడుగొమ్మ వరకు ఉంది. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లిపాకాల, ఉదయ సముద్రం రిజర్వాయర్ నిర్మించాల్సి ఉంది. ఈ ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు ద్వారా సుమా రు 30 టీఎంసీల నీటిని కృష్ణానది నుంచి తరలించాలనేది ప్రణాళిక. దీనిద్వారా నల్లగొండ,సూర్యాపేట, యాదాద్రి భువ నగిరి జిల్లాలోని నాలుగు లక్షలఎకరాలకు సాగునీరు అందిం చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నీటిని తరలించాలని నిర్ణయించారు. 2010 నాటికే పనులు పూర్తికావాల్సి ఉండగా, కొన సాగుతూ వచ్చాయి. ఈ విషయంపై తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్ బీబీసీతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు ఉమ్మడి ఏపీలోనే 52 శాతం పనులుపూర్తయ్యాయి. ఆ తర్వాత గత పదిన్నరేళ్లలో 23శాతం పనులు అయ్యాయని చెప్పారు. ఈప్రాజెక్టు నుంచి నీటిని తరలించే ప్రాంతం పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. పర్యావరణ నిబంధనల మేరకు ఓపెన్ కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైనపని. అనుమతులు లభించే పరిస్థితిలేదని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు గ్రావిటీ దృష్ట్యా కూడా టన్నెల్ ద్వారా నీటిని తరలించాలనేది ఎన్నో ఏళ్లనుంచి ఉన్న ప్రతి పాదన. ఈ ప్రాజెక్టు ప్రతిపాదిత రూట్లో వన్యప్రాణి సంరక్షణ కేంద్రంఉంది. దీనివల్ల అటవీ,వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి ఎలాంటి ఆటంకం లేకుండా పనులుచేసుకోవచ్చని కేంద్ర పర్యా వరణశాఖ గతంలో అనుమతులు ఇచ్చింది. రక్షిత అటవీ ప్రాంతంకావడంతో మొదట్లో ప్రతిపాదించినప్పటి నుంచికూడా సొరంగం ద్వారానే నీటిని తరలించాలనే ప్రణాళిక ఉంది. 40 సంవత్సరాల కిందటే బీజం ఈ శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల కిందటే బీజం పడింది. ఇప్పటివరకు ఆరుసార్లు ప్రాజెక్టు పూర్తికి గడువులు పొడిగించు కుంటూవచ్చారు. ప్రస్తుతం 2026 జూన్ లోపు పూర్తి చేయా లనేది లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇన్‌లెట్ వైపు టన్నెల్ నుంచి పెద్దఎత్తున సీపేజీ (ఊట) వస్తుండటంతో పనులు చేపట్టడం ఇబ్బందికరంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. డీవాటరింగ్, డీ సిల్టింగ్ చేసుకుంటూ పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టులో సీపేజీని నియంత్రించడం చాలా కష్టంతో కూడుకున్నది. ముఖ్యంగా శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో జరుగుతున్న పనుల్లో ఊట భారీగా ఉంటుంది. ఆ నీటిని తోడిపోస్తూ పనులు చేయడం సవాలుగా మారింది. ●


రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు అంచనా మరోసారి కూడా పెంచింది. 2017లో రూ. 3,152 కోట్లకు అంచనా వ్యయం పెరగగా.. దాన్నిరూ.4,637 కోట్లకు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. నీటి పారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ)అనిల్ కుమార్ సారథ్యంలో ప్రభుత్వం ఓ కమిటీవేసింది.తిరిగిప్రాజెక్టు (సొరంగం) పనులు ప్రారంభించాలంటే సీపేజీ నివారణ, బోరింగ్ మెషిన్ బేరింగులు ఏర్పాటు చేయాల్సి ఉందని కమిటీ భావించింది. ఇందుకు ముందస్తుగా రూ.50కోట్లను నిర్మాణ సంస్థకు కేటాయించేందుకు ప్రతిపాదించింది. ఈ మేరకు నిరుడు ప్రభుత్వం నిధులు విడుదలచేసింది. అలాగే 2024–25 బడ్జెట్‌లో రూ.800కోట్లు ప్రభుత్వంకేటాయించింది. రెండేళ్లలో పూర్తి చేసేలా చర్యలు చేస్తామని నిరుడు జులైలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం నెలకు 300మీటర్ల చొప్పున టన్నెల్ తవ్వాలనేది నిర్మాణ సంస్థ ప్రణాళిక.దానికి తగ్గట్టుగా రెండు, రెండున్నరేళ్లలో ప్రాజెక్టు పూర్తవుతుందని ఇటీవల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో దోమలపెంట వద్ద జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ,నేవి,సింగరేణి,కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవ యుగలకు చెందిన ఉన్నతాధికారుల బృందం సహాయక చర్యల్లోపాల్గొంటున్నారు. వీరితో పాటు 14మంది ర్యాట మైనర్స్‌ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితో పాటు, టన్నెల్‌లో ఉన్నవారి ఆచూకి తెలుసుకునేందుకు స్నిప్పర్ డాగ్స్‌లను కూడా రప్పించారు. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వీయర్ బెల్ట్‌కు మరమ్మత్తులు చేప ట్టారు.టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీ యడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ఆదేశాలిచ్చారు.

# ఈ 'న్యాయం' ఏ సిరాతో?

ఉత్తరప్రదేశ్

ఎ.వి.వి ప్రసాద్

ఒక వ్యక్తి నేరం చేస్తే, చేసినట్లు సాక్ష్యాధారాలతో రుజువైతే ఆ వ్యక్తిని శిక్షించాలా! లేక అతడికి చెందిన కుటుంబ సభ్యులందరిని కూడా శిక్షించాలా? ఇప్పటి సంక్షుభిత సమాజంలో ఇదో పెద్ద ధర్మ సందేహం. చట్టాలకు, న్యాయానికి అతీతంగా 'సొంత న్యాయం' అమలు చేసే ప్రభుత్వాలు, రాజకీయ నేతలు ఉన్న చోట మరింత పెద్దగా వినిపించే 'ధర్మసంకటం'. ఈ కృత్రిమ న్యాయానికి అపోహలు, ఆరోపణలే ఆధారాలు. ఇటువంటి అమానవీయ 'న్యాయా'నికేబుల్డోజర్‌న న్యాయం' అనే ముద్దుపేరు కూడా ఉంది. నేరస్తుడో కాదో తేలకుండానే ఆ ఆరోపణలకు గురైన వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడం ఇటీవల చాలా చోట్ల కనిపిస్తున్న దృశ్యమే. ఈ మధ్య మీడియాలో వచ్చిన ఓ ఫొటో దేశంలో సున్నిత మనస్కులందరిని ఎంతో కలచివేసింది. ఉత్తరప్రదేశ్‌లో ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో భాగంగా బుల్డోజర్లు తమ పూరిల్లు వైపు దూసుకొస్తుండగా ఓ ఎనిమిదేళ్ల బాలిక ఇంట్లోంచి తన పుస్తకాలు తీసుకొని పరుగులు పెట్టిన విడియో, చిత్రం మీడియాలో హాల్‌చల్ చేసే సరికి హృదయం ఉన్నవారంతా నోళ్లు నొక్కుకున్నారు. ఇంత అన్యాయమా? అంటూ మెటికలు విరిచారు. 'తప్పు తప్పు' అంటూ చీదరించుకొన్నారు. అది ఆక్రమణో, కాదో అది తేల్చడానికి కోర్టు ఏమంటుందో, చట్టం ఏం చెబుతుందో! అన్నీ వదిలేసి బుల్డోజర్‌ను పంపించేస్తే ఎలా? ఈ ప్రశ్నే అందరి నుంచి వ్యక్తమైంది. అలాగే ఒక వ్యక్తి ఏదో నేరం చేశాడని చెప్పి అతడు ఉండే ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడం అదెక్కడి న్యాయం? నేరం చేసింది ఒక రైతే, ఇంటిని కూల్చివేయడం వల్ల అతడి కుటుంబ సభ్యులంతా నిలువనీడ కోల్పోతారు. అంటే నేరం ఒకరిది, శిక్ష మరో నలుగురికి అన్నమాట. ఇలా చేయమని ఏ 'క్రిమినల్ ప్రొసీజర్ కోడ్' చెబుతుంది? ఏ శిక్షా స్మృతిలో ఉంది. చెప్పనప్పుడు కొన్ని ప్రభుత్వాలు, కొందరు పోలీసులు అలా వ్యవహరిస్తే అది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమే అనుకోవాలి కదా! ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో ఇళ్ల కూల్చివేతపై గత మంగళవారం (1,ఏప్రిల్) సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ తీరు అమానుషమనీ, చట్టవిరుద్ధమనీ తీర్పు చెప్పింది. బాధిత కుటుంబాలకు ఆరు వారాల లోగా రూ. 10లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని కూడా ఆదేశించింది. ప్రభుత్వ తీరు దిగ్భ్రాంతికి గురి చేసిందని అంటూ నివాస భవనాల కూల్చివేత ఒక ఫ్యాషన్ కాకూడదని హితవు పలికింది. బాధితులు కోర్టుకు వెళ్లి, విచారణలు జరిగి, నిజం నిరూపణ అయితే ఇలాంటి తీర్పులే వస్తాయి. కానీ కొందరు బాధితులకు న్యాయసహాయం కోరే అవకాశమైనా ఉండదు. మరి వారేం చేయాలి? బుల్డోజర్ల కింద చితికి పోవలసిందేనా? రాజకీయ నాయకుడుగా మారిన గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ ఇంటిని ప్రభుత్వం 2021లో బుల్డోజర్‌తో కూల్చివేసింది.



కూల్చివేతలు

అతడిపై వచ్చిన ఆరో పణలు న్యాయమో, అన్యాయమో చర్చించడం లేదు. అది కోర్టులు చేయవలసిన పని. కానీ ఒక లాయర్, ఒక ప్రొఫెసర్, మరో ఇద్దరు మహిళలు కూడా ఆ ఘటనలో నిర్వాసితులయ్యారు. వారికి అతీక్‌కు ఎలాంటి సంబంధం లేదు. తర్వాత అతీక్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. అయితే అది వేరే విషయం. బాధితులందరూ విద్యావంతులు కావడంతో సుప్రీంకోర్టు దాకా వెళ్లారు. చివరికి న్యాయం జరిగింది కానీ 'బుల్డోజర్ న్యాయం' ఆగుతుందా? అనేది మరో ధర్మసందేహం. నిజానికి ఈ బుల్డోజర్ జాడ్యం ఇప్పుడు దేశమంతా కలకలం సృష్టిస్తోంది. అధికారంలో ఉన్న రాజకీయ నాయకులకు ఎవరైనా వ్యతిరేకమైతే వారి ఇళ్ల వైపు బుల్డోజర్లు కదులుతాయనే భయం కూడా పెరిగిపోతోంది. గుజరాత్, తర్వాత ఉత్తరప్రదేశ్, ఆ తర్వాత మహారాష్ట్ర, బీహార్ ఇలా.. అనేక రాష్ట్రాలలో ఈ బుల్డోజర్ ఉదంతాలు తరచుగా వెలుగు చూస్తూనే ఉన్నాయి. యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ కైతే 'బుల్డోజర్ బాబా' అనే పేరు కూడా వచ్చేసింది. అటువంటి బాబాలు ఇప్పుడు చాలా రాష్ట్రాల్లోనే కనిపిస్తున్నారు. నేరాలకు శిక్షణా బుల్డోజర్లు ఉపయోగించడాన్ని సుప్రీంకోర్టు ఇంతకుముందు కూడా పలుమార్లు తప్పుపట్టింది. నిర్మాణరంగానికి పరిమితమైన సాధనాన్ని రాజకీయ ఆయుధంగా ప్రయోగించడం అమానుషమని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ కూడా గతంలో పలుమార్లు పేర్కొన్నారు.చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని కూడా ఆయన హితవు పలికారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రతవారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయనీ, వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు లేదనీ, ఓ కేసువిషయంలో ఆయన తీర్పుచెప్పారు. అనుమతి ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆ తీర్పులో ఆయన చెప్పారు. ఇటు ఇలాంటి తీర్పులు, విచారణలు జరుగుతూనే ఉన్నాయి. అటు బుల్డోజర్లు కూడా కదులుతూనే ఉన్నాయి. ఢిల్లీలోని జహాంగీర్ పురి, మధ్యప్రదేశ్‌లోని ఖర్గోస్, బీహార్‌లోని పాట్నా, ఇంకా మరికొన్ని చోట్ల గతంలో సంచలనాత్మక కూల్చివేత ఘటనలు వెలుగు చూశాయి. నేరానికి తగిన శిక్షవిధించడం వేరు, కక్షసాధింపు చర్యవేరు. ఈ రెండింటి మధ్య వ్యత్యాసం చాలా ఉంది. కానీ ఆ రెండూ ఒక్కటే అనుకునేలా చేయడమే బాధాకరం. సమాజంలోని వ్యక్తులకు జీవించే, నివాసం ఉండే చట్టబద్ధమైన హక్కులకు గండికొడితే అశాంతి పెరిగిపోయి అల్లర్లకు దారితీయడం అనాగరికమే కదా! పాలకులు, అధికారులు ఆలోచించాలి. మానవహక్కుల ఉల్లంఘన ఏ కోణం నుంచి చూసినా అవాంఛనీయమే. బుల్డో జర్ న్యాయానికి ఎంత త్వరగా స్వస్తి పలికితే సమాజానికి అంత మంచిదని గ్రహించాలి. ప్రజాప్రతినిధులు ప్రజలయోగక్షేమాల కోసం పనిచేయాలి గాని వారిని మరింత సంక్షోభంలోకి నెట్టివేయకూడదు కదా! ●

# పుతిన్‌తో దోస్తీకి ట్రంప్ తహతహ!

అమెరికా

గన్ని మోహన్

ప్రపంచ దేశాల్లో ప్రకంపనలు సృష్టిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ జాన్ ట్రంప్ సుంకాలుషురూ చేసారు. ఈక్రమంలో ఆయన మిత్ర దేశాలను సైతం వదలలేదన్నది తెలిసిందే. అసలు జనమే లేని పదికి పైగా దీవులపైనా ట్రంప్ యంత్రాంగం 10శాతం సుంకాలను ప్రకటించిందంటే ఎంతటి వాణిజ్యాపేక్ష కనిపిస్తున్నదో అర్థం అవుతుంది. ఈక్రమంలో భారత్‌పై కొంత మెతక వైఖరి చూపించినట్లు కనిపిస్తున్నా ఇతర ప్రపంచ దేశాలపై అమెరికా సుంకాలు విధించడం బహుశా ప్రపంచ చరిత్రలో ఇదే మొదటి సారేమోనని అనిపిస్తోంది. అన్నింటికంటే వింతగొలిపే అంశం ఏమిటంటే జనావాసాలులేని పది ద్వీపకల్ప దేశాలపైనా 10శాతం సుంకాలు విధించారంటే ట్రంప్ కార్యాచరణ మొత్తం ఆయన సన్నిహితుడు డోజ్ చీఫ్ ఎలాన్ మస్క్ మార్గదర్శకత్వంలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కోతలతో దడపుట్టిస్తున్నమస్క్ వైఖరి రానురాను పాలనలో జోక్యం చేసుకుంటే భారీ ముప్పు తప్పదన్న సంకేతాలు ఉన్నప్పటికీ ట్రంప్ మాత్రం మస్క్ కనుసన్నల్లోనే కొనసాగుతున్నారు. అలాగే గడచిన వంద సంవత్సరాల చరిత్రలో అమెరికాను పాలించిన ఏ రిపబ్లికన్,డెమొక్రాట్ అధ్యక్షుడు కూడా ఇలాంటి సుంకాల కార్యాచరణ అమలు చేయలేదు. ఇప్పుడు అందరికీ భిన్నంగా వ్యవహరిస్తూ డొనాల్డ్ ట్రంప్ ఈసుంకాలను ప్రకటించారు. అంతే కాకుండా యేయే దేశంపై ఎంతెంత వసూలు చేస్తామన్నది కూడా టేబుల్‌ను స్వయంగా ప్రదర్శించడం గమనార్హం. అన్నింటికంటే ఆశ్చర్యం కలిగించే అంశం ఏమిటంటే శాశ్వత శత్రువుగా కొనసాగుతున్న దేశాల్లో అత్యంత కీలకమైన రష్యాపై ఈ ట్రేడ్‌వార్‌లో ఎలాంటి సుంకాలు ప్రకటించకపోవడం గమనార్హం. ట్రంప్ ప్రకటించిన జాబితాలో పుతిన్‌కు మినహాయింపు నిచ్చారు.దీనికి వైట్‌హౌస్ వర్గాలుకూడా కొత్త భాష్యం చెపుతున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంపై మధ్యవర్తిత్వం వహించడం ఒకటి. మరోవైపు ఇప్పటికే రష్యాపై ఆంక్షలు కొనసాగుతున్నాయని అందువల్ల కొత్తగా విధించాల్సిన అత్యవసరం ఏమిలేదని పేర్కొంటున్నాయి. వినడానికి సర్దుబాటు ధోరణిగానే కనిపిస్తున్నా ట్రంప్ రెండోసారి ఎన్నికైనప్పటి నుంచి పుతిన్ దోస్తీ కోసం తహతహలాడిపోతున్నారన్నది సత్యం. అన్నింటికంటే భిన్నంగా ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించేందుకు సిద్ధపడకపోతే రష్యా నుంచి వచ్చే చమురుపై అదనపు సుంకాలు ఉంటాయని కూడా హెచ్చరించిన ట్రంప్ అసలు రష్యా ప్రస్తావనే తీసుకురాలేదు.ఇప్పటికిప్పుడు జాబితాను చూస్తే చైనా, భారత్, జపాన్,యూరోపియన్ యూనియన్లు ఉన్నాయి. వీటితోపాటు రష్యా నుంచి కూడా కొన్ని దిగుమతులున్నాయి. బద్ధశత్రువులుగా ఉన్నప్పటికీ రష్యా నుంచి అమెరికా మరింతగాఎక్కువ వాణిజ్యం చేస్తోంది. మారిషస్ లేదా బ్రూనే దేశాలకు సైతం సుంకాలు విధించిన ట్రంప్‌రష్యాను మినహాయించడం వెనుక అంతుబట్టని రహస్యం ఏమిటన్న అంశంపై




డొనాల్డ్ ట్రంప్

ఇప్పుడు ఆయన ప్రత్యర్థులు దుర్భిణీవేసి మరీ శోధిస్తున్నారు. యుద్ధం ఎదుర్కొంటున్న ఉక్రెయిన్‌పైనా అమెరికా 10శాతం సుంకాలువిధించింది. అటువంటిది రష్యాపై ఎందుకు విధించలేదన్న వాదన ఇప్పుడు అమెరికాలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో చర్చకు వచ్చింది. ఉక్రెయిన్‌తోపాటు రష్యా సమాఖ్య మాజీ దేశాలు ఉజ్బెకిస్థాన్, కజికిస్థాన్ వంటి వాటిపైనా ఈ ఆంక్షలుప్రకటించిన ట్రంప్ రష్యాను పక్కనపెట్టారు. యుద్ధం ముగించి శాంతి చర్చలకు రాకపోతే అమెరికాకు వచ్చే రష్యా దిగుమతులపై 25శాతం సుంకాలు అదనంగా విధిస్తామని హెచ్చరించారు.ఇప్పటికే ఉన్న సుంకాలకు అదనంగా ఈ సుంకాలుంటాయని కూడా చెప్పారు. అలా కాకూడదంటే నెలరోజుల లోపు రష్యా కాల్పుల విరమణకు సిద్ధం కావాలన్న షరతును కూడా విధించిన ట్రంప్ హఠాత్తుగా ఇలా మారిపోయాంరెందుకన్న ప్రశ్నలు ఇప్పుడు అన్నివర్గాలను చుట్టుముడుతున్నాయి. వాస్తవానికి ఎన్నికలైన మరుక్షణం నుంచీ ట్రంప్ పుతిన్ జపం చేయడం మనం చూస్తూనేఉన్నాం. పుతిన్‌తో తనకు మంచి సంబంధాలున్నాయని, తనకు మంచి మిత్రుడని, తాను గంటసేపుపైగా పుతిన్‌తో మాట్లాడానని ఆయనే స్వయంగా తన సోషల్ మీడియా ట్రూత్‌లో నిజాలు వెల్లడించారు. అప్పటి నుంచి సమయం సందర్భం వచ్చినపుడల్లా పుతిన్‌ను వెనకేసుకు వస్తూనే ఉన్నారు. అయితే పుతిన్ మాత్రం ఏమాత్రం బెణకలేదు. సరికదా మరికొన్ని షరతులు విధిస్తూ అల్టీమేటం ఇచ్చారు. దీనితో ట్రంప్‌కు కోపం వచ్చినా ఉక్రెయిన్ కారణంగా కొంతమెతక వైఖరితోనే కొనసాగారు. మరీవిచిత్రం ఏమిటంటే అమెరికాను తరచూ హెచ్చరిస్తూ వస్తున్న నియంత కిమ్‌జాంగ్ ఉన్ దేశం ఉత్తర కొరియా కూడా ఈ జాబితాలో లేదు. బెలారస్,క్యూబాలపై ఆంక్షలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఈ ప్రతీకార సుంకాల జాబితాలోలేవు. ఇరాన్, సిరియాల్లో మాత్రం అధిక సుంకాల వత్తిడిని ఎదుర్కొంటున్నాయి.ప్రతీకార సుంకాల పరంగా ఇరాన్‌పై పదిశాతం, సిరియాపై 40 శాతం సుంకాలు విధించినట్లు ట్రంప్‌చెప్పుకొచ్చారు. అధ్యక్ష పగ్గాలు చేపట్టక ముందు నుంచి ట్రంప్ చెపుతున్న కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం ప్రతీకార సుంకాలని ప్రకటించిన ట్రంప్ కెనడా ఇంధనంపై కొంతమేర తగ్గించారు. ముఖ్యంగా అమెరికాను ముందు నుంచీ కూడా నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లు ఢీకొంటున్న చైనాపై ప్రతీకార సుంకాల రూపంలో మొత్తం 54 శాతం విధించారు. ఇప్పటికే 20శాతం సుంకాలు ఎదుర్కొంటున్న చైనా అక్రమ ఫెంటనిల్ సరఫరా చేస్తున్నదని నిర్ధారణ కావడంతో అదనంగా 34శాతం సుంకం విధించింది. దీనితో చైనాపై అమెరికా విధించే మొత్తం ప్రతీకార సుంకం 54 శాతానికి పెరిగింది. రష్యా పట్ల పుతిన్ అనుసరిస్తున్న వైఖరిని చూస్తుంటే అధ్యక్ష ఎన్నికల్లో రష్యా ప్రమేయం ఉందన్న డెమొక్రాట్ల వాదనకు మరింత బలం చేకూర్చేదిగా ఉంది. ప్రత్యర్థుల దాడులకు ఒక్క అమెరికా అధ్యక్షుడే జవాబుదారి కాక తప్పదు. ●

# 'ట్రంపరితనం'లో కొత్త పుంతలు!

బి.లలితానంద ప్రసాద్

అగ్రరాజ్యం అమెరికాను అభాసుపాలు గావించడంలో టెంపర్ ట్రంపు తన రెండవ టర్మ్‌లో అనుదినం కొత్త పుంతలు తొక్కుతున్నారు. ఈరెండున్నర నెలలోనే యావత్ ప్రపంచానికి తన విరాట్ వికృతరూపం వివిధ రూపాల ప్రదర్శించారు. ఇకముందు ఎన్నెన్నో విధాల ప్రదర్శిస్తారనటంలో సందేహంలేదు.వివరణ చర్విత చరణం అవుతుంది. అయితే ప్రతిదీ ప్రపంచాన్ని అంతటినీ కకావికలు గావించేది, ప్రకంపనలు సృష్టించేది గావటం ఆయనకే ప్రత్యేకం. ఈ నడుమ ప్రతి సందర్భంలో మీడియాలో వచ్చే ఏకపక్ష వార్తలు, వ్యాఖ్యలు, సంపాదకీయాలు, కార్టూన్లు, చర్చోప చర్చలు వగైరాలు అన్ని ప్రతికూలంగానే ఉండడం గమనార్హం. అవి చాలావరకు వాస్తవాలే. వివరించాల్సిన అవసరం లేదు. అవన్నీ పచ్చినిజాలు కాబట్టి. ఇదే సందర్భంలో అనేకులు పూర్తిగా విస్మరించిన ట్రంప్ మరో పార్శ్వాన్ని కూడా తప్పక పరిగణలోకి తీసుకోవాలి. తద్వారానే నిష్పాక్షికంగా ఆయన్ని, ఆయనపాలన తీరును రాగద్వేషాలకు అతీతంగా, వాస్తవాల ప్రాతిపదికపై అంచనా వేయడానికి వీలవుతుంది. ఈ క్రమంలో ముందుగా గమనంలోకి తీసుకోవాల్సింది అతని ఎన్నికల ప్రణాళిక, వాగ్దానాలు. ప్రజాస్వామ్యంలో ఏ ఎన్నికైన నేతకైనా తొలి ప్రాధాన్యత తన పార్టీ ప్రణాళిక అమలుపరచడం. ఎన్నికలప్పుడు ఆయన ఇచ్చిన హామీలు, వాగ్దానాలు అమలుపరిచే ప్రయత్నాన్ని ఎవరైనాఎలా తప్పుపట్టగలరు?.అక్కడి ప్రజలు ఆయన్ని ఎన్నుకున్నది అందుకే కదా!.ఉదాహరణకి అక్రమ వలసదారుల తరలింపు. అందులో తప్పేముంది? అందుకు పాటించిన విధానం ఆమోదయోగ్యమైనది కాకపోవచ్చు. వీరి కారణంగా దేశీయంగా ఉద్యోగ అవకాశాలకు గండిపడి అక్కడే నిరుద్యోగుల బ్రతుకులు బజారుపాలు అవ్వడం నిజమేకదా!. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అక్కడ ప్రభుత్వ నేతగా ఆయనపై ఉంటుంది కదా!. ఆ బాధ్యత నెరవేర్చడం తప్పు ఎలా అవుతుంది?.ఇలాంటివే మిగతావి. అలాగే సుంకాలకు సంబంధించి ఏ దేశ పాలనాధినేత అయినా ముందుగా తన దేశ ప్రయోజనాలనే కదా చూసేది. ఈ ప్రక్రియలో ఎన్నికల వాగ్దానంలోనే చెప్పారు కదా! ఆయన సుంకాల గురించి తాను చేపట్టబోయే చర్యల గురించి. తన దేశీయ, విదేశీ వాణిజ్య, ఆర్థిక వ్యవస్థల్ని చక్కదిద్దుకునే, కాపాడుకోవడానికి తగిన చర్యలు గైకొనటం అందుకు సంబంధించిన విధానం నిర్ణయాలు తీసుకోవటం అన్నివైపుల నుండి ఆరోపిస్తున్నట్లు తప్పు ఎలాఅవుతుంది? ఏ దేశాన్ని ఆ దేశం తనని తాను కాపాడుకోకుంటే ఎవరు వచ్చి కాపాడతారు?. నిర్ణయాల పరిణామాలకి ప్రతిఫల సానుకూల, ప్రతికూలతలని తప్పక ఆయనతోపాటు ఆ దేశ ప్రజలు అనుభవిస్తారు.ఈ సందర్భంగా అమెరికా విదేశీ వాణిజ్యం అన్ని ఖండాల్లోని వివిధ దేశాల తోటి కలిగిన లోటు,మిగులు వస్తువులకు సంబంధించిన 2024 సంవత్సర యూఎస్ సెన్సెస్ బ్యూరో వారి గణాంకాలు దీనిని స్పష్టం చేస్తున్నాయి. ఇవి ఆయా దేశాలతో అమెరికా వాణిజ్యానికి సంబంధించిన గణాంకాలు అక్కడ వాస్తవ పరిస్థితులకు అద్దంపడతాయి. తూర్పు ఏషియా దేశాలైన చైనాతో 295 బిలియన్ డాలర్లు(బి.డా), తైవాన్తో 74 బి.డా, జపాన్తో 68 బి.డా, దక్షిణ కొరియా 66, థాయిలాండ్ 46, మలేషియా 25, ఇండోనేషియా 18, వియత్నం 123 బిలియన్ డాలర్లు. ఒక్క హాంకాంగ్ 22 బి. డాలర్లు,ఆస్ట్రేలియా 18 బిలియన్ డాలర్లు మాత్రమే మిగులు. అతి పెద్ద ప్రాంతీయ భాగస్వామ్య దేశాలతోనూ అమెరికా వాణిజ్య లోటు గణనీయమైనది. లోటులో రెండో స్థానం గల మెక్సికోతో 172, కెనడాతో 63, మధ్యప్రాచ్యం/ ఆఫ్రికా/ సౌత్ ఏషియా దేశాలైన ఇజ్రాయిల్, ఇరాక్‌తోను లోటు వాణిజ్యమే. ఒక యూఏఈతో మాత్రం 19 బిలియన్ డాలర్లమిగులు. ఇండియా 46.ఇక యూరోప్ మధ్య ఆసియా, ప్రాంతీయ భాగస్వామ్య దేశాలతో లోటు స్విట్జర్లాండ్తో 38, ఇటలీ 44, ఐర్లాండ్ 87, ఫ్రాన్స్ 16, జర్మనీ 85 బి. డా. అక్కడ ఒక్క నెదర్లాండ్తోనే 56 బి. డాలర్ల విదేశీ వాణిజ్య మిగులు. ఇంతటి తీవ్ర విదేశీ వస్తు వాణిజ్య లోటును అమెరికా తట్టుకోగలుగుతుంది అంటే కొంతమేరకైనా అక్కడి సర్వీస్ సెంటర్ ప్రాబల్యం




వలన మాత్రమే సాధ్యమవుతుంది. అయినప్పటికీ అక్కడ మొత్తం మీద 2024లో విదేశీ వాణిజ్యలోటు 918 బిలియన్ డాలర్లు. ఇలాంటి ఆర్థిక వాణిజ్య గడ్డు పరిస్థితులు సహజంగానే అక్కడ పాలకులపై వారి అధినేతపై విపరీతమైన ఒత్తిడి తెస్తాయి. పరిష్కార మార్గాలపై అన్వేషణకై నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. సంక్షోభాలు, విపత్కర పరిస్థితులలో నిర్ణయాలు కఠోరంగానే ఉంటూ ఉంటాయి. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎంతటి అనివార్య కఠిన నిర్ణయాలు తీసుకున్నా అవి ఉభయ దేశాలలోని సామాన్య ప్రజల దీర్ఘకాల ప్రయోజనాలకు ఏమాత్రం హాని కలిగించరాదు అనేది విస్మరించకూడదు. అసలు లోటు అంటేనే ఆ దేశీయులు విదేశీయుల వాస్తు సామాగ్రివిశేషంగా కొంటున్నారని. ప్రపంచంలో ఎక్కడ ఏ యుద్ధం ప్రారంభమైనా, జరిగినా,జరుగుతున్నా అందుకు ప్రత్యక్ష పరోక్షహస్తం అమెరికాదే అనేది బహిరంగ రహస్యం. అసలు అక్కడపాలన సాగించేది వెపన్స్‌లాబీ అంటుంటారు. పరస్పర యుద్ధాల్లో ఇరుపక్షాలకు ఆయుధాల సామాగ్రి సరఫరాచేసి తమ పబ్బం గడుపుకుంటూ తమాషాలు చూసే నైజం ఆ దేశానికి అనాదిగా వెన్నతో పెట్టిన విద్య. అయినప్పటికీ ఇంత చరిత్ర కలిగి తన ఎన్నికల సందర్భంగా దీర్ఘకాలంగా కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం తానుఎన్నికైన 24 గంటల లోపల ఆపుతాను అనటం ఎవరైనా ఊహించగలరా?. అలా అనడం, అన గలగటం ఒక్క ట్రంప్కేసాధ్యం. అందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. అవి ఎంతవరకు సఫలీకృతం అవుతాయనేది వేరే విషయం. యుద్ధాలు సమసిపోవాలని శాంతి వెల్లివిరియాలని ఆశించటం ఆ దేశపు అనాదిగా గల తాత్విక పునాదులు ఎరిగిన ఎవరైనా కలలోనైనా ఊహించగలరా?. అందులో పూర్తి నిజాయితీ ఎంత వరకు అన్నది ఆయన అంతరంగానికి తెలియాలి. పైగాఒక ప్రక్క గ్రీన్‌ల్యాండ్, గాజా, పనామా, ఉక్రెయిన్ ఖనిజ వన రులు లాంటి అనేకంపై కన్నేసి, పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలపై కలిపేస్తానని దాష్టికం చలాయిస్తూ ప్రవచనాలు ప్రబోధించడం ట్రంప్ నిజాయితీకి కొలబద్ద. అన్నింట అగ్రరాజ్యాన్ని ఢీకొనే చైనా సైతం ఈ విషయంలో తక్కువేమీ తినలేదు. చైనా కనీసం 18 దేశాలతో పేచీలు పెట్టుకుంది. ఇండియా సరిహద్దుల్లో ఉద్రిక్తతలకు నిరంతరం ఆజ్యం పో స్తూనే ఉంది. 2027 కల్లా తైవాన్ను చేజిక్కించుకోవడానికి, ఏషియాలో అమెరికా దాని మిత్రరాజ్యాల ప్రాబల్యానికిగండి కొట్టాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం వేగంగా సైన్యాన్ని సన్నద్ధం చేస్తుంది. గత 12 సంవత్సరాలలో తన రక్షణ బడ్జెట్‌ను రెట్టింపుకు మించి పెంచటం ప్రపంచ ఆధి పత్యం కోసం చైనా ఎంతగా తహతహలాడుతుందో కళ్లకు కడుతుంది. పైపెచ్చు చైనా దాని చంకలోని పాకిస్తాన్ వలన భారత్‌కు రెండు వైపులా ప్రమాదకర పరిస్థితులు పొంచి ఉండడంతో ఇటీవల బడ్జెట్ కేటాయింపులు 9.53 శాతం పెంచక తప్పలేదు. మన ఆయుధాల ఆధునీకరణకు 1.48 లక్షలకోట్లు ప్రత్యేకిస్తే అందులో 75శాతం దేశీయంగా ఖర్చుచేయడానికి నిర్ణయించడం గమనార్హం. ప్రజాస్వామ్యంలో ఎలాంటి ప్రజలకు అలాంటి ప్రభుత్వాలు లభిస్తాయి అనేది నానుడి. అగ్రరాజ్యంగా ఎంతో ఖ్యాతిగాంచిన అమెరికాలో 75 ఏళ్ల పైబడిన వారు గత రెండు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నిక అవుతున్నప్పుడు అక్కడి మధ్య వయస్కులు, యువత, విద్యావంతుల, మేధావులకు రాజకీయాలలో ఎంతగా భాగస్వామ్యం ఉన్నదో, అది ఎటువంటి,ఎంతటి పురాతనప్రజాస్వామ్య దేశమో,వారి విజ్ఞత ఏపాటిదో తెలుపుతుంది. రాజకీయాలంటేనే ఎందుకు పనికిరాని వారికి చివరి అవకాశం అని ఎవరోఅన్నది బాగా వంట పట్టించుకున్నట్లు అనుదినం విశ్వవ్యాప్తంగా ఏరికోరి ఎంచుకున్న ప్రభుత్వాలు ప్రతి చోట ఎవరికి వారు తమదైన ప్రత్యేకతీరులో నిరూపి స్తూనే ఉన్నారు. మంచి చెడ్డలు ఆలోచించి దిశానిర్దేశం చేయగల నిజమైన ఆలోచనాపరులు పౌర సమాజం పోకడల గురించి పట్టించుకోకపోవటం వలన ఎందుకు కొరగానివారంతాఅన్ని చోట్ల రాణిస్తున్నారు. రాజకీయాలను వెనక నుండి నడిపేస్తూ, సంపాదన కోసం అర్రులుచాస్తున్నారు కానీ మానవాళి దైనందిన విపత్కర జీవనాన్ని, శ్రేయస్సును కాపాడగల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఫలితంగా మానవాళి అంతా అపరిమితంగా అవస్థల పాలవుతోంది అంతకంతకు అనుదినం.వీటినుండి విముక్తికివేయికళ్లతో నిరీక్షిస్తుంది అనుక్షణం.ఈనిరీక్షణ ఏనాటికైనా ఫలించేనా!?. ●

# యుఎస్‌లో 20 వేలమంది రెవెన్యూ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్న ట్రంప్ యంత్రాంగం తాజాగా రెవెన్యూ విభాగంలో సంస్కరణలకు సిద్ధమైంది. పునర్ వ్యవస్థీకరణలో భాగంగా 20 నుంచి 25శాతం సిబ్బందికి లేఆఫ్‌లు ఇవ్వనున్నట్లు యుఎస్ ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ అధికారులు వెల్లడించారు. వీరిలో ముందుగా పౌర హక్కుల కార్యాలయ ఉద్యోగులపై వేటు పడుతున్నట్లు తెలిపారు. ఈమేరకు సిబ్బందికి మెయిల్స్ వెళ్లాయన్నారు. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా వివిధ ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలకు కోత విధిస్తున్న అమెరికా సర్కారు ఆదేశాలమేరకు యుఎస్ ఇంటర్నల్‌రెవెన్యూ సర్వీస్ ఉద్యోగాల తొలగింఉనకు సిద్ధమయింది. ఫలితంగా రెవెన్యూ విభాగానికి చెందిన బహుళ కార్యాలయాలు ఉద్యోగాల్లోని సిబ్బందిపై వేటుపడనుందని రెవెన్యూ ఉద్యోగులకు పంపిన మెయిల్స్ లో పేర్కొన్నారు. పౌర హక్కుల కార్యాలయంనుంచి 75శాతం మందిని తొల గిస్తామని మిగిలిన ఉద్యోగులనుప్రత్యేక కార్యా లయం కిందకు మారుస్తామని దశలవారీగా తొలగింపులు జరుగుతాయని అందులో తెలిపారు. కాగా ఫెడరల్ వర్క్‌ఫోర్స్ నుంచి ఇప్పటికే రెండులక్షలమంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. ప్రభుత్వ ఉద్యోగాల కోతల్లో భాగంగా ట్రంప్ యంత్రాంగం ఇటీవల అక్కడి ఆరోగ్య విభాగంపై కొరడా ఝుళిపించింది. ఇందులో భాగంగా 10వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ఆరోగ్యశాఖమంత్రి రాబర్ట్ ఎఫ్ కెన్నడీజూనియర్ ప్రకటించారు. తద్వారా ఏడాదికి దాదాపు 1.8 బిలియన్ డాలర్లు ఆదా అవుతుందన్నారు. కార్మికశక్తిని 82 వేలనుంచి 62 వేలకు తగ్గించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఉద్యోగాల తొలగింపునకు ట్రంప్ సర్కారు బై అవుట్‌ను అస్త్రంగాచేసుకుంది. ఈ మేరకు ఒక ఈ మెయిల్ 20 లక్షలమంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకొంటే ఎనిమిదినెలల జీతం ఇస్తారని అందులో ఉంది. ఉద్యోగాలు మానే ద్దామని అనుకుని ఆగిపోయినవారు దీనిని ఎంచుకోవచ్చు అని విజయవంతంగా అమలయితే అమెరికా ప్రభుత్వ ఖర్చులు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకూ తగ్గుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



## మరేం పర్వాలేదు.. బిలియనీర్లమైపోతాం..

### మార్కెట్లపతనంపై డొనాల్డ్ ట్రంప్

డొనాల్డ్‌ట్రంప్ టారిఫ్‌ల ధాటికి ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. అగ్రరాజ్యమార్కెట్లుకూడా వీటిలో భాగమే. మరోవైపు ఈ ఆర్థిక అనిశ్చితులతో మాంద్యం తప్పదన్న భయాలు కూడా వెంటాడుతున్నాయి. అధ్యక్షుడు ఈపరిణామాలపై స్పందిస్తూ టారిఫ్‌లపై తన నిర్ణయం మరోసారి సమర్థించుకున్నారు. అమెరికా సుసంపన్నం కావడానికి ఇదే సరైన తరుణమన్నారు. మార్కెట్లపతనంపై ఆయన ట్రూత్‌సోషల్‌మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. అమెరికాలోకి చాలా మంది ఇన్వెస్టర్లు వస్తున్నారు. పెదనద మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు. దీనిపై నా విధానాల్లో ఎలాంటి మార్పుఉండదు. మునుపెన్నడూలేనివిధంగా ధనవంతులు కావడానికి ఇదే గొప్ప సమయం అని ట్రంప్ అన్నారు. పెద్ద వ్యాపారులు ఎవరికీ ఆందోళనలేదు. వారు ఇక్కడే ఉంటారని వారికి తెలుసు. మన ఆర్థికవ్యవస్థను మరింత బలోపేతంచేసే అంశంపై వారు దృష్టిపెట్టారు. ఇదే చాలాముఖ్యం అని ట్రంప్ మరోపోస్ట్‌లో వెల్లడించారు. భారత్‌స హా పలుదేశాలపై ట్రంప్ సుంకాలమోతమోగించిన సంగతి తెలిసిందే. దీనితో ట్రేడింగ్‌లోభారీగా క్షీణించాయి. డోజోన్స్ 5.5శాతం, ఎస్‌అండ్‌పి 500 సూచీ 5.97 శాతం మేర నష్టాలపాలయ్యాయి. ఈరెండు రోజుల్లో అమెరికా మార్కెట్ విలువ ఏకంగా ఐదు లక్షలకోట్ల డాలర్లమేర తగ్గిపోయింది. ఈ పరిణామాలు ఆర్థిక మాంద్యానికి దారితీస్తాయని ఇప్పటికే పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ధరల బెంగతో స్టోర్లకు అమెరికన్లు పరుగులు

చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అగ్రరాజ్యంలో ఈ నిర్ణయంతో అనేక వస్తువుల ధరలు మరింత ప్రియం కానున్నాయి. దీంతో అమెరికన్లు స్టోర్లకు క్యూ కడుతున్నారు. ధరలు పెరగకముందే వస్తువులు కొనుగోళ్లు చేపడుతున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. తైవాన్‌పై ట్రంప్ 32 శాతం సుంకాలు విధించడంతో ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రా నిక్ ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. దీంతో ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, కెమెరాలకు ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. కార్లు, ఇతర గృహోపకరణాలకు కూడా పెద్దఎత్తున ఆర్డర్లు



వస్తున్నాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి. 'యేడాది కాలంగా కొత్త ల్యాప్‌టాప్ కొనాలని చూశా. తైవాన్ బ్రాండ్ కావాలని ఆశపడ్డా. ఇప్పుడు ధర పెరగనుండటంతో అధ్యక్షుడు సుంకాలలు ప్రకటించిన రోజే ల్యాప్‌టాప్‌కు ఆర్డర్ పెట్టా' అని టెక్సాస్‌కు చెందిన యువకుడు జాన్ గుటిరెచ్ వెల్లడించారు. ఈ సుంకాల కారణంగా అమెరికాలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతాయని ఇప్పటికే ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిరుద్యోగ సమస్య, ద్రవ్యోల్బణం వల్ల కుదేలవుతున్న అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థకు ఇది మరింత విఘాతం కలిగించనుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాలు మాం ద్యానికి దారితీయొచ్చని అనుమానిస్తున్నారు.

ఇదిలా ఉండగా ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు ఇప్పటికే అమలులోకి వచ్చాయి. అమెరికా కాలమానం ప్రకారం ఏప్రిల్ 5వ తేదీ ప్రారంభమయ్యే 12 గంటల నుంచి ఈ సుంకాల వసూలు ప్రారంభించారు. ప్రస్తుతం ఆయా దేశాలపై విధించిన టారిఫ్‌ల్లో బేస్‌లైన్ 10 శాతాన్ని నేటి నుంచి అమలు చేస్తున్నారు. మిగతా మొత్తాన్ని ఈ నెల 10 నుంచి విధిస్తా మని ఇప్పటికే అగ్ర రాజ్య సర్కారు వెల్లడించింది. ఈ క్రమంలోనే యుఎస్ సముద్ర పోర్టులు, ఎయిర్‌పోర్టులు, కస్టమ్స్ వేర్‌హౌస్‌ల వద్ద ఈ అర్ధరాత్రి నుంచి (అమెరికా కాలమానం ప్రకారం) దిగుమతులపై సుంకాల వసూలు చేపట్టి నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, యుఎస్‌కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ బులిటెన్ ప్రకారం కొన్ని దిగుమతులకు 51 గ్రేస్ పీరియడ్ వర్తించనుంది. టారిఫ్‌ల అము సమయానికి ముందే నౌకలు, విమానాల్లోలోడ్ అయి, రవాణామధ్యలో ఉన్న కార్గోలకు ఈ మినహాయింపు కల్పించారు. అయితే, ఈ కార్గోలన్నీ మే 27లోగా అమెరికాకు వస్తే 10 శాతం సుంకం వర్తించదని అధికారులు వెల్లడించారు.

## జెలెన్‌స్కీ సొంతనగరంపై రష్యా దాడులు


**కీవ్, ఏప్రిల్ 5:** ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భీకర దాడులకు పాల్పడింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సొంత నగరం క్రైవీరీపై మాస్కో క్షిపణి ప్రయోగించిందని ఉక్రెయిన్ అధికారులు ప్రకటించారు. పిల్లల ఆటస్థలం సమీపంలో ఈ దాడులు జరగడంతో తొమ్మిదిమంది చిన్నారులు సహా మొత్తం 18 మంది మరణించారని 60 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు. ఐదు అపార్టుమెంట్ భవనాలు దెబ్బతిన్నాయన్నారు. ఎక్కడ దాడిచేస్తున్నామనే విషయం తెలిసే



రష్యా ఈ దురాగతానికి పాల్పడిందని జెలెన్‌స్కీ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఇవిప్రమాదవశాతూనత జరిగిన దాడులు కావని, ఎక్కడ దాడులుచేస్తున్నారనే అంశం వారికి కచ్చితంగా తెలుసు అన్నారు. రష్యా ఉద్దేశ్యపూర్వకంగానే క్రైవీరీలోని ఇంధన సౌకర్యాలున్న ప్రాంతంపైక్షిపణిని ప్రయోగించింది. ఈ చర్యలతోమాస్కో అమెరికాతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని విస్మరించిందన్నారు. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు కృషిచేస్తామని రష్యన్లు చేసిన వాగ్దానాలు ఈదాడులతో ముగిసాయి. దౌత్యం అంటే ఏమిటో వారికి ఎప్పటికీ అర్థం కాదని జెలెన్‌స్కీ మాస్కోపై మండిపడ్డారు. తమతో జరుగుతున్న యుద్ధాన్ని ముగించేఉద్దేశ్యం రష్యాకులేదనే సమాచారం ప్రపంచం మొత్తానికి తెలుస్తోందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యా అధినేత పుతిన్‌తో ఫోన్‌లోజరిపిన చర్చల్లో భాగంగా వారు పలునిర్ణయాలు తీసుకున్నారు. యుద్ధాన్ని విరమింపచేయడంలో భాగంగా ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజులపాటు దాడులు నిలిపివేసేలాచూడాలని అమెరికా రష్యా ఒప్పందంచేసుకున్నాయి. ముందుగా ఈరెండు రంగాలవరకూ దాడులు ఆపాలని ట్రంప్‌సూచించారు. పుతిన్ అంగీకరించారని, శాంతి దిశగా ఇది తొలి అడుగు అని అమెరికా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. నల్ల సముద్రంలో దాడుల విరమణకు ఆ తర్వాత పూర్తిగా యుద్ధం అంతానికి ఇది దారితీస్తుందని ఆశాభావం వ్యక్తంచేసింది. అయితే ఉక్రెయిన్ మాత్రం తమపై మాస్కో దాడులు కొనసాగుతూనే ఉన్నాయని చెపుతోంది.

## అంతరిక్షంలో పరిశోధన ముగించుకుని తిరిగి వచ్చిన పోయం-4

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** అంతరిక్షంలో పరిశోధనలు ముగించుకుని పిఎస్‌ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ పోయం-4 క్షేమంగా హిందూ మహాసముద్రంలో పడిపోయింది. ఇస్రో మరో ఘనత పరిశోధనలు ఈ పోయం-4తో పూర్తి చేసింది. గత ఏడాది డిసెంబర్ 30న పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి స్పేడెక్స్ జంట ఉపగ్రహాలను ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలను భూమికి 475 కిలో మీటర్ల ఎత్తులో ప్రవేశపెట్టిన తర్వాత పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్లోని ప్రత్యేకంగా రూపొందించిన ఎగువ దశ (పిఎస్4) మరో 24 పేలోడ్లతో ఒక అంతరిక్ష కక్ష్యను చేరుకుంది. పిఎస్‌ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్‌గా పోయం-4గా కూడా దీన్ని పిలుస్తారు. పోయం-4 55.2 డిగ్రీల వంపుతో 350 కిలోమీటర్ల ఎత్తులో వృత్తాకార కక్ష్యకు చేరి తన పరిశోధన ప్రారంభించింది. ఇందులో మొత్తం 24 పేలోడ్లను ఉంచుకుని వివిధ రూపాలలో అంతరిక్ష పరిశోధన చేసి భూకేం ద్రాలకు విలువైన సమాచారం అందించగలిగింది. ఈ పేలోడ్లలో 14 ఇస్రో రూపొందించగా, మిగిలినవి ఇతర ఇన్‌స్టిట్యూట్లు, పరిశ్రమలు రూపొందించాయి. ఈ అన్ని ఉపకరణాలు ఇప్పటిదాకా పోయం-4లోనే ఉండి తమ పనితీరు కనబరిచిన తర్వాత శుక్రవారం క్రమేణా అంతరిక్షం నుంచి దిగి భూ వాతావరణంలోకి




పోయం-4 యొక్క చివరి జాడలు

ప్రవేశించి అనంతరం హిందూ మహా సముద్రంలో పడినట్లు ఇస్రో ప్రకటించింది. పోయం-4 కక్ష్యలో ఉన్నప్పుడు ఇస్రో రాడార్ సౌకర్యాలు మరియు యునైటెడ్ స్టేట్స్ స్పేస్ కమాండ్ సౌకర్యాల ద్వారా నిరంతరం ట్రాక్ చేయబడింది. ట్రాకింగ్ డేటా రీఎంట్రీలో కూడా ఉపయోగపడింది. చివరిగా భూమికి 174 కిలో మీటర్లు/165 కిలోమీటర్లకు చేరిన తర్వాత ఇస్రో భూకేంద్రాల నుంచి దీన్ని పరిశీలించింది. అనంతరం ఇస్రో సిస్టం ఫర్ సేఫ్ అండ్ సష్టయినబుల్ స్పేస్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ నిశితంగా దీన్ని పరిశీలించింది. పోయం-4 మాడ్యూల్ వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత శుక్రవారం హిందూ మహాసముద్రంలో క్షేమంగా పడిందని, అయితే దీన్ని ప్రయోగించిన లక్ష్యం నెరవేరిందని ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇది ఇస్రోయొక్క నిబద్ధతకు నిదర్శనమని, బాహ్య అంతరిక్ష వాతావరణంతో పాటు అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకు కూడా ఇటువంటి ప్రయోగాలు,పరిశోధనలు అవసరమని చెప్తున్నారు.

## ఉక్రెయిన్ వాసులకు హోంల్యాండ్ మెసేజ్ టెర్రర్

### తర్వాత ఎర్రర్ మెసేజ్ అని దిద్దుబాటు

**వాషింగ్టన్,ఏప్రిల్ 5:** అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి డొనాల్డ్‌ట్రంప్ అధికారంలోకి వచ్చిన



ప్పటినుంచి వలసల పరంగా అమెరికా కఠినంగా వ్యవహతిస్తోంది. ఇప్పటికే అక్రమవలసదారులపై ఉక్కుపాదంమోపి వారిని దేశంనుంచి పంపిస్తున్న సంగతి తెలిసిందే. ఇక తాత్కాలిక వలసదారులుగా వచ్చిన వారిపైనా కన్నెర్రచేస్తోంది. ఇలాంటిపరిణామాలవేళ అగ్రరాజ్యంలోని ఉక్రెయిన్ పౌరులకు వచ్చిన ఒక సందేశం వారిని హడలెత్తించింది. వారంరోజుల్లోగా దేశాన్ని వీడాలని మెయిల్ వచ్చింది. అయితే అది పొరపాటు అని చెప్పడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత ఆదేశానికి చెందిన పౌరులను ఆదుకునేందుకు అమెరికా ముందుకొచ్చింది. మానవతా పెరోల్‌ప్రోగ్రావ్ కింద వారికి అగ్రరాజ్యంలో తాత్కాలిక నివాసం కల్పించారు. ఇటీవలే వీరందరికీ ఒక మెయిల్ వచినచంది. మీ పెరోల్‌ను రద్దుచేస్తున్నామని, ఇంకా అమెరికాలోనే ఉండాలని అనుకోవద్దు. ఏడురోజుల్లోగా దేశం విడిచివెళ్లిపోవాలి లేదంటే ఫెడరల్ ప్రభుత్వమే వెతికి పట్టుకుంటుంది. ఆ తర్వాత చట్టపరమైన చర్యలు ఎదుర్కొనాలిస ఉంటుంది. యుఎస్‌నుంచి మిమ్మల్ని వెళ్లగొట్టేస్తాం అని ఆసందేశంలో ఉంది. ఈక్రమంలోనే తాజాగా డిపార్టుమెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రతినిది స్పందించారు. అది పొరపాటుగా వెళ్లిన సందేశం అన్నారు. ఉక్రెయిన్‌పౌరులకు కల్పించిన పెరోల్‌ను రద్దుచేయలేదని పేరొనకన్నారు. ఎర్రర్ మెసేజ్‌లు వచ్చినవారందరికీ మళ్లీ మెయిల్స్ పంపించినట్లు తెలిపారు. వారి తాత్కాలిక నివాస హోదాలో ఎలాంటి మార్పులేదన్నారు. 2022 అక్టోబరు తన్వాత నాలుగుదేశాలనుంచి అమెరికాకు వలసవచ్చిన సుమారు 5.32 లక్షలమందికి తాత్కాలిక హోదాను కల్పించింది. అదేసమయంలో ఉక్రెయిన్‌నుంచి వచ్చిన 2.40 లక్షలమంది తాత్కాలిక చట్టహోదాను కూడా రద్దుచేయాలని ట్రంప్ యంత్రాంగం ప్రణాళిక చేస్తున్నట్లు వార్తలువచ్చాయి. అనుకున్నట్లుగానే ఎర్రర్‌మెసేజ్ రావడంతో ఉక్రెయిన్ వలసవాదులందరూ భయపడిపోయారు.



## స్నైపర్ షూటర్‌గా కిమ్‌జోంగ్

**ప్యాంగ్‌యాంగ్, ఏప్రిల్ 5:** ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ తుపాకీ ఎక్కుపెట్టారు. స్నైపర్ రైఫిల్‌ను పేల్చారు. కొత్తగా అభివృద్ధి చేసిన దానిని పరిశీలించారు. మిలిటరీకి చెందిన ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించే యూనిట్లకు వీటిని సరఫరా చేయడం కోసం స్వదేశం సిద్ధం చేసిన స్నైపర్‌ను కిమ్ పేల్చారు. తర్వాత తన ప్రదర్శన ఎలా ఉందో చెక్ చేసుకొని సంతృప్తి వ్యక్తం చేశారని ప్రభుత్వరంగ మీడియా వెల్ల డించింది. ఈ నేపథ్యంలో బలగాల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రస్తుతం కిమ్ మిలిటరీ వ్యూహంలో ప్రత్యేక యూనిట్లను బలో పేతం చేయటం ఒకటి. ఉక్రెయిన్-రష్యా యు ద్ధంలో పుతిన్ సేనలకు అనుకూలంగా ఉ. కొరియా తన బలగాలను పంపిన సంగతి తెలి సిందే. వారిలో ఈ ప్రత్యేక యూనిట్లకు చెందిన సభ్యులు కూడా ఉన్నారని ద.కొరియా వెల్లడించింది. రష్యా తరపున ఉక్రెయిన్ యుద్ధం చేయడానికి ఉత్తర కొరియా నుంచి విడతల వారీగా 14,000 మంది సైనికులు వెళ్లినట్లు తెలుస్తోంది. వారిలో 4,000 మంది మరణించడమో.. గాయపడటమో జరిగిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. కిమ్ సమక్షంలో ఇటీవల ఆత్మాహుతి డ్రోన్లను పరీక్షించారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ రంగ మీడియా సంస్థలు వెల్లడించాయి. కృత్రిమ మేధతో ఇవి పనిచేస్తాయని పేర్కొన్నాయి. తమ సేనల డ్రోన్ల సామర్థ్యాన్ని కిమ్ తనిఖీ చేసినట్లు వెల్లడించాయి. ఈ సందర్భంగా మానవరహిత విమానాలు నిర్దేశిత లక్ష్యాలను ఛేదించాయి. తమ దేశ అత్యాధునిక డ్రోన్లు శత్రువుపై నిఘా వేయ డంతోపాటు భూమి, సముద్రంపై కూడా దాడులు చేయగలవని తెలిపాయి.



## నేడు పంబన్‌లో రైల్వే వంతెన ప్రారంభం

**రామేశ్వరం(తమిళనాడు), ఏప్రిల్ 5:** రామేశ్వరాన్ని తమిళనాడుతో కలుపుతూ నిర్మించిన పంబన్‌రైల్ బ్రిడ్జిని ఆదివారం ప్రధాని మోడీ ప్రారంభించనున్నారు. ఓడలు వచ్చినపుడు బ్రిడ్జిని పైకిలేపి దారిచ్చేలా అద్భుతమైన ఇంజనీరింగ్ టెక్నాలజీతో ఈవంతెన నిర్మించారు. దేశంలో ఇలాంటి బ్రిడ్జిని నిర్మించడం ఇదే తొలిసారి. శ్రీరామనవమి సందర్భంగా భారత ఇంజనీరింగ్ అద్భుతానికి ప్రతీక అయిన ఈ వారధి ప్రారంభం అవుతోంది. ఈ బ్రిడ్జిని ప్రారంభించేందుకు ప్రధానిమోడీ తమిళనాడులో పర్యటించనున్నారు. సుమారు 2.5 కిలోమీటర్ల పొడవున ఈ పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జిమధ్యలో షిప్ వెళ్లేందుకు వీలుగా వర్టికల్ లిఫ్ట్‌ను ఏర్పాటుచేసారు. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఇంజనిర్‌లు బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. తుప్పుపట్టకుండా బ్రిడ్జి మొత్తం స్పెషల్‌కెమికల్‌తో కోటింగ్ చేసారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ప్రధాని మోడీ తమిళనాడు పర్యటనలో రామేశ్వరం నుంచి మెయిన్‌ల్యాండ్‌కు అనుసంధానించే నూతన పంబన్‌రైలు వంతెన ప్రారంభిస్తారు. అలాగే తమిళనాడులో రూ.8300 కోట్లకుపైగా వివిధ రైలు, రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన, పలు ప్రాజెక్టులు జాతికి అంకితంచేస్తారు. రామేశ్వరం తాంబరం మధ్య కొత్త రైలు సర్వీసును కూడా జెండా ఊపి ప్రారంభిస్తారు.

## అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ యశ్వంత్ వర్మ ప్రమాణం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ఇంట్లో నోట్లకట్టల వివాదంలో చిక్కుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌శర్మ శనివారం అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేసారు. ఎలాంటి ఆర్భాటంలేకుండా ప్రైవేటు ఛాంబర్‌లో ఆయన ప్రమాణస్వీకారంజరిగింది. సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ విచారణను ఆయన ఎదుర్కొంటున్నందున అలహాబాద్ హైకోర్టులోఎలాంటి న్యాయవిధులను అప్పగించలేదు. ప్రస్తుతం అలహాబాద్ చీఫ్ జస్టిస్ తర్వాత సీనియారిటీలో జస్టిస్ వర్మ ఆరో స్థానంలోఉన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీచేయాలని సుప్రీంకోర్టు కొల్లిజియం ఇటీవల సిఫారసుచేసింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ వ్యతిరేకించినా కొల్లీజియం సిఫారసును మార్చి 28న కేంద్రం ఆమోదించింది. బార్ అసోసియేషన్ డిమాండ్‌ను పరిశీలిస్తామని సిజెఐ సంజీవ్‌ఖన్నా హామీ ఇవ్వడంతో ఆందోళనను బార్ అసోసియేషన్ విరమించింది. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ గతవారంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలయింది దీనిని ప్రీమెచ్యూర్ పిటిషన్‌గా సుప్రీం బెంచ్ భావిస్తూ కొట్టివేసింది. త్రిసభ్య కమిటీ విచారణచేస్తున్నందున పూరికాగానే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో నిర్ణయం ప్రకటిస్తామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. గతనెల14న జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆయన నగరంలో లేరు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పారు. ఆ సమయంలో స్టోర్‌రూమ్‌లో పెద్ద ఎత్తున కాలిన నోట్లకట్టలు బయటపడ్డాయి. ఆ నోట్లకట్టలతో తనకు సంబంధంలేదని జస్టిస్ వర్మ వివరణ ఇచ్చారు. ఈ ఘటన పెద్ద ఎత్తున విమర్శలకు దారితీయడంతో నిజానిజాలు వెలికి తీసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని సిజెఐ నియమించిన సంగతి తెలిసిందే.

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

### ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపు

**ఛత్తీస్‌గఢ్,ఏప్రిల్ 5:** మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో పర్యటిస్తున్న ఆయన రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్‌డూమ్ వేడుకల్లో పాల్గొన్నారు. అమిత్‌షా మాట్లాడుతూ బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026నాటికి నక్సల్ సమస్య అంతం అవుతుందని అమిత్‌షా ఉద్ఘాటించారు. బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిసాయి. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు అమిత్‌షా ప్రకటించారు. మీరు కూడా మాలో భాగమే. ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం లేదు. ఆయుధాలు అడ్డంపెట్టుకుని స్థానిక గిరిజనుల అభివృద్ధిని ఆపలేరని అమిత్‌షా అన్నారు. లొంగిపోయి అభివృద్ధిలో భాగం అయిన వారికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందన్నారు. గత ఏడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా ఈ



ఏడాది తొలిమూడునెలల్లోనే 521 మంది లొంగిపోయినట్లు చెప్పారు. 50 ఏళ్లుగా బస్తర్ అభివృద్ధికి దూరం అయిందన్న అమిత్‌షా వచ్చే ఐదేళ్లలో ఈప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న నిశ్చయంతో ప్రధాని మోడీ ఉన్నారన్నారు. అయితే స్థానికులు, వైద్య, విద్య సదుపాయాలతోపాటు ఆధార్, రేషన్‌కార్డుల, ఆరోగ్యబీమా పొందినపుడే ఇది సాధ్యం అవుతుందన్న అమిత్‌షా నక్సల్స్ సమస్య తొలగిపోతేనే బస్తర్ అభివృద్ధిచెందుతుం దన్నారు. ఇక మావోయిస్టు రహిత గ్రామాల్లో రూ.కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఛతీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌సాయ్ హామీ ఇచ్చారు.



## మయన్మార్‌కు క్వాడ్‌దేశాలు 20 మిలియన్ డాలర్ల సాయం

**నాయ్‌పైథా,(మైన్మార్), ఏప్రిల్ 5:** భూకంపం కారణంగా అతలాకుతలమైన మయన్మార్‌ను ఆదుకునేందుకు క్వాడ్‌దేశాలుముందుకువచ్చాయి. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌దేశాలు కలిసి 20 మిలియన్ డాలర్ల మానవతా సాయం ప్రకటించాయి. భారత ప్రతినిధి రణధీర్‌జైస్వాల్ ఈ సమాచారం ప్రకటించారు. గతనెల 28న వచ్చిన భూకంపం కారణంగా మయన్మార్ తీవ్రంగా దెబ్బతిన్నదని మయన్మార్ థాయ్‌లాండ్ ప్రజలకు అండగా నిలిచేందుకు క్వాడ్‌దేశాలు ముందుకువచ్చాయని, 20 మిలియన్లకుపైగా మానవతా సాయాన్ని అందించేందుకు నిర్ణయించాయన్నారు. అంతేకాకుండా ప్రాణాధార సాయం కూడా అందిస్తారని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇప్పటికే ఆపరేషన్‌బ్రహ్మ కింద భారత్ అందిస్తున్న సాయానికి ఇది అదనం అని ఆయన ప్రకటించారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా థాయిలాండ్‌కు వెళ్లిన ప్రధానిమోడీ బర్మా సైనిక ప్రభుత్వ అధినేత జనరల్‌మిన్ ఆంగ్ హ్లాయింగ్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఆదేశప్రజలను ఆదుకునేందుకు భారత్‌తరపున అన్నివిధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో అక్కడ సాధ్యమైనంతగా త్వరగా విశ్వసనీయ రీతిలో ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని హ్లాయింగ్‌కు మోడీ సూచించారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపైనా చర్చించారు. గతనెల 28 వ తేదీ సంభవించిన భూకంపానికి మయన్మార్ పూర్తిగా దెబ్బతిన్నది.

ఈప్రకృతి విపత్తుకారణంగా ఇక్కడ మృతిచెందినవారి సంఖ్య 3వేలు దాటేసింది. ఈ క్రమంలో దేశానికి సాయం చేసేందుకు పలుదేశాలు ముందుకు వచ్చాయి. భారత్ ఆపరేషన్ బ్రహ్మ పేరుతో పెద్దఎత్తున మానవతా సాయం పంపిస్తోంది. ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు సైతం సహాయక చర్యలు చేపట్టాయి.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**అగిరిపల్లి, ఏప్రిల్, 5 ప్రభాతవార్త. :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 11వ తేదీననూజివీడు నియోజకవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను శనివారం ఆగిరిపల్లిలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు. మండల పరిధిలోని వడ్లమానులో హెలి ప్యాడ్ బహిరంగ సభకు సంబందించి అధికారులు ప్రతిపాదించిన ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు. హెలిప్యాడ్ కు ప్రతిపాదించిన స్థలంలో హెలికాప్టర్ లాండింగ్ అయ్యేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని, పరిసర ప్రదేశాలలో పటిష్టమైన భద్రతా ఉండేలా స్థలాన్ని గుర్తించాలన్నారు. హెలీప్యాడ్ నుండి బహిరంగ సభకు తక్కువ దూరం ఉండేలా చూడాలన్నారు. బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల సంఖ్య ననుసరించి అంత సామర్థ్యం కలిగిన ప్రదేశాన్ని గుర్తించాలన్నారు. వేసవి దృష్ట్యా బహిరంగ ప్రదేశంలో



ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని, హాజరయ్యే ప్రజల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. హెలీప్యాడ్ , బహిరంగ సభ నిర్వహించనున్న ప్రదేశాలు భద్రతా పరంగా అనువైన ప్రదేశాలను గుర్తించాలన్నారు. కలెక్టర్ వెంట నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణరాజ్, తహసీల్దార్ పి .ఎన్ .వి. ప్రసాద్, ఎంపిడిఓ బి. ఆనందరావు, అగిరిపల్లి సర్పంచ్ చౌటపల్లి లక్ష్మి, వడ్లమాను సర్పంచ్ జలసూత్రం లక్ష్మి కుమారి, స్థానిక నాయకులు నెరుసు సతీష్, మాదల సత్యకుమార్, చిట్నేని శివరామకృష్ణ, పామర్తి నరసయ్య, రాజు, కాజ రాంబాబు, ఎం శ్రావణ్ కుమార్, బెజవాడ శ్రీనివాసరావు, నక్కన బోయిన వేణు, జల సూత్రం వంశీకృష్ణ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# చంద్రబాబును కలిసిన మెంటే పార్థసారధి

**భీమవరం ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** ఏపీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థ సారధి మర్యాదపూర్వకంగా కలిశారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మెంటే పార్థసారధితో ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ తాజా పరిస్థితులు పరిపాలన గురించి ప్రస్తావించారు.



# ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు....



**ప్రభాతవార్త పాలకొల్లు :** పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్, మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో శనివారం బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి కుటమి నాయకులు, దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయ సెంటర్లో బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు మంత్రి రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల ఖబర్ధి, జనసేన జిల్లా కోఆర్డినేటర్ తులా రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మహిళలు, దివ్యాంగులకు చీరలు, దుప్పట్లు, బియ్యం ప్యాకెట్టు లను మంత్రి రామానాయుడు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాల బాటలో నేటి తరంతోపాటు భవిష్యత్ తరాలు నడవాలన్నారు. దేశ ఉప ప్రధానిగా, పలు మంత్రిత్వ శాఖలో పనిచేసిన బాబు బాబు జగజీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధులే కాదు గొప్ప సంఘసంస్కర్తని మంచి రామానాయుడు ప్రశంసించారు. పాలకొల్లులో బాబు జగజీవన్ రామ్ పేరుతో రూ 3 కోట్లతో కళ్యాణ మండప నిర్మాణంనకు కృషి చేస్తానన్నారు. చంద్రబాబు హయాంలోనే దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎస్సీ ఎస్టీ కమిషనర్ ఏర్పాటు చేసి 28 జీవోలను తీసుకువచ్చారన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఎస్సీల అభివృద్ధి సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటుతోపాటు లోక్సభ స్పీకర్ గా జిఎంసీ బాలయోగి, శాసనసభ స్పీకర్ గా ప్రతిభా భారతి దళిత వర్గాలకు అవకాశం కల్పించింది చంద్రబాబు అని గుర్తు చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పాలకొల్లు పట్టణంలోని ఎస్సీ వార్డుల్లో రూ 45 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా వైసిపి ప్రభుత్వంలో రూపాయి పని నోచుకోలేదన్నారు. పాలకొల్లులో గత టిడిపి ప్రభుత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని సుందరవణంగా నిర్మిస్తే గత వైసిపి ఐదేళ్లలో కనీసం రంగులు కూడా నోచుకోలేదన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో ఎస్సీలకు అండగా తోడుగా ఉంటానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు పెచ్చిటి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ధి, తులా రామలింగేశ్వరరావు, పసుపులేటి రాజేష్ ఖన్నా, పసుపులేటి చిన్న, ప్రభాకర్, కుందుర్తి సురేష్, కొండేటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.





# వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకూడదు:జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** వేసవి దృష్ట్యా జిల్లాలో ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని,జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీరు, మజ్జిగ అందించాలని కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, పిఎం సూర్యఘర్, పింక్ టాయిలెట్స్ ఏర్పాటు, పార్కుల అభివృద్ధి అంశాలపై జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఇళ్ళ నుండి చెత్త సేకరణ బాగానే



జరుగుతుందని, కానీ తడి, పొడి చెత్త వేరు చేసే ప్రక్రియ మందకొడిగా జరుగుతోందన్నారు. వ్యాపార సముదాయాల వద్ద గుట్టల గుట్టలుగా చెత్త వేయడం జరుగుతోందని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

**పెనుమంట్ర, ఏప్రిల్-05, ప్రభాతవార్త :** మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఎ. డి. ఆర్, ప్రిన్సిపాల్ డా. టి. శ్రీనివాస్ ముఖ్య హాజరయ్యారు. మొదటగా బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు బాబూ జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర, వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఘట్టాలు, అణగారిన వర్గాల సమాఖ్య స్థాపించి, సామాజిక న్యాయం కోసం పోరాటం వంటి అనేక అంశాలపై ప్రసంగించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమతా వాది, రాజకీయ, సామాజిక ఉద్యమాలను ఏకకాలంలో నడిపిన యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర ను విద్యార్థులు ఆదర్శంగా



తీసుకోవాలన్నారు. తదుపరి వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్ర లను తెలుసుకొని వారి స్ఫూర్తి తో శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, సిబ్బంది మరియు వ్యవసాయ పాలిటెక్నిక్ బోధనా బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన ప్రధాన కార్యదర్శి సంజయ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**వేలేరుపాడు, ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** వేలేరుపాడు మండలం కమ్మరిగూడెం లో గత రెండు వారల క్రితం డాబాపై నుండి కిందపడిన మీడియం చిన్నబాబుకి ఆరోగ్యశ్రీ కార్డులో పేరు లేకపోవడం చేత ఆపరేషన్ ఆలస్యం అయినది.పోలవరం %బీజాం% కూటమి జనసేన %బీజాం% చిర్రి బాలరాజు చొరవతో హాస్పిటల్ సిబ్బంది ఆపరేషన్ కి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే చిన్నబాబు కుటుంబం ఆర్థిక పరిస్థి బాగాలేదని ఆపరేషన్ తరువాత ఫిజియో తెరపి కోసం కూడా బాగా ఖర్చు అవుతుందని తెలుసుకున్న వేలేరుపాడు మండల జనసేన ప్రధాన కార్యదర్శి మాచినేని. సంజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతి షాప్ కి తిరిగి చందా వసూలు చేశారు. మొత్తం 20 వేల రూపాయలను చిన్నబాబు కుటుంబ సభ్యులకు అందజేసి తమ ధాతృత్వాన్ని చాటారు. సహాయం అందేలా చేసిన వారిలో జనసేన సంయుక్త కార్యదర్శులు శివారం, కిరణ్, వంశీ,వీరాస్వామి, భాను, సాయి,శంకర్ మొదలైన వారు ఉన్నారు. తమకోసం ఎంతగానో కష్టపడి 20వేల రూపాయలు సహాయం చేసిన జనసేన ప్రధాన కార్యదర్శి మాచినేని. సంజయ్ మరియు టీమ్ సభ్యులందరికీ చిన్నబాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. సహాయం చేయదలచిన దాతలు 9676635247 నెంబర్ కి ఆర్థిక సహాయం చేయగలరని కుటుంబ సభ్యులు కోరుచున్నారు.


# మావుళ్ళమ్మకు విరాళం

**భీమవరం ఏప్రిల్ 5 ప్రభాతవార్త :** శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి శనివారం విజయవాడ కి చెందిన వై. శ్రీనివాసు రావు దీప్తి దంపతులు 50,000 రూపాయలు కానుకగా అందించారు. వీరికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు కొప్పేశ్వరరావు పూజలు నిర్వహించా రు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదాలు అందించారు.



# బాబు జగజ్జీవన్ రామ్ చిరస్మరణీయుడు: బాబురావు, నాగరాజు

**పోడూరు,ఏప్రిల్ 05,ప్రభాత వార్త:** బాబు జగజ్జీవన్ రామ్ చిరస్మరణీయుడు అని పెనుమదం గ్రామ సర్పంచి తానేటి బాబురావు, పెనుమదం గ్రామ అధ్యక్షుడు నాగరాజు అన్నారు. పెనుమదం గ్రామం లో శనివారం పెనుమదం గ్రామ ఎనిమిది దళిత పాలాల ఎమ్. ఆర్. పి. ఎస్ అధ్యక్షులు బోసుపాముల నాగరాజు ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా గ్రామ సర్పంచ్ తానేటి బాబు రావు పాల్గొని మాట్లాడారు. ముందుగా చిత్ర పటలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సి వర్గీకరణ చేసిన సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల



గౌరవ అధ్యక్షులు నూటికర్తి శ్యాంబాబు, మండల అధ్యక్షులు నాగేంద్ర బాబు, ఎమ్మెర్పిస్ గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ యార్లగడ్డ ప్రసాద్, సెక్రటరీ కాటూరి సువర్ణ రాజు, జాయింట్ సెక్రటరీ దొడ్డపాటి రాంబాబు, కమిటీ సభ్యులు యు. శ్రీను, కె. కిషోర్, డి. నాగరాజు, పి. నాగరాజు, డి. శ్రీను, ఎన్.చంద్రశేఖర్,పి. కిరణ్, బి. మోషే, ఎమ్. రమణ, ఎల్. శ్రీను, కె. శ్రీను, టి. అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో 11 కాసులు బంగారం చోరీ.

**ముదినేపల్లి. ఏప్రిల్ 5( ప్రభాత వార్త):** మండలంలోని వడాలి గ్రామంలో తాళం వేసిన ఇంట్లో 11 కాసులు బంగారం చోరీకి గురైనట్టు ముదినేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే బత్తుల నాగమణి సుమారు ఐదు సంవత్సరాల క్రితం భర్త చనిపోయి ఒంటరిగా జీవిస్తున్నది గత నెలలో 16వ తారీఖున అనారోగ్యంగా ఉన్నదని ఇంటికి తాళాలు వేసి గుడివాడ ఆర్క్ హాస్పిటల్ కి వెళ్లి చూపించుకుని అక్కడే రాజేంద్రనగర్ లో నివాసం ఉంటున్న తన తల్లిదండ్రుల ఇంటి వద్ద ఉండి తిరిగి శనివారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి గొళ్ళెం వంచి ఇంటిలోనికి ప్రవేశించి బీరువాలో ఉన్న సుమారు 11 కాసుల బంగారపు వస్తువులు దొంగలించకపోయినారు అని ఫిర్యాదు చేయగా



ఎస్ఐ వీరభద్ర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించి దర్యాప్తులో భాగంగా క్లోస్ టీం రప్పించి ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, ముదినేపల్లి పోలీసులు పాల్గొన్నారు.

# తాసిల్దారు గా సత్యనారాయణ

**ప్రభాతవార్త నరసాపురం :** తాసిల్దారుగా ఐ వివి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. నరసాపురంలో పనిచేస్తున్న రాజేశ్వరి సెలవు వెళ్లడంతో సివిల్ సప్లై తాసిల్దారుగా ఇక్కడ పని చేసి వెళ్లిన సత్యనారాయణ ను పూర్తి బాధ్యతలపై ఇక్కడ నియమించారు. ఆయనకు నరసాపురం మండలంలో ప్రతి విషయం తెలుసు. తీర గ్రామాలపై మంచి అవగాహన ఉంది. ఆయనను పలువురు కలిసి పూల గుచ్చాలను అందించారు. సంకు భాస్కర నాయుడు మూర్తి వి అర్ ఓ లు గ్రామ సర్పంచులు టీసీలు పలు రాజకీయ పార్టీ నాయకులు ఆయన కలిశారు.



# గొప్ప వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్



**కాళ్ళ ఏప్రిల్ 5, (ప్రభాతవార్త):** చిన్ననాటి నుండి సమాజం కోసం, అంటరాని తనం నిర్మూలన. కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం మండలంలోని వేంపాడులో బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీతో కలిసి ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారని, దళితులు హక్కులు, సమ సమాజం కోసం న్యాయవాద వృత్తితో ఎంత కృషి చేయడం జరిగిందన్నారు. చిన్న వయసులోనే పార్లమెంటేరియన్ గా గెలుపొంది భావి భారత దేశంలో జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్లో అత్యంత కీలకమైన వ్యవసాయ శాఖను నిర్వహించిన సమయంలో ఆహార కొరత ఏర్పడినప్పుడు రైతు విప్లవంతో అభివృద్ధి పదంలో పయనించేందుకు బాటలు వేశారన్నారు. స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.వి.ఎస్.బి. రామాంజనేయ రాజు, గ్రామ సర్పంచ్ యిర్రింకి పద్మావతి, ఎంపీడీవో స్వాతి ఈవోపీఆర్డి భాస్కర్ రావు, పంచాయితీ కార్యదర్శి సుంకర వెంకటేష్, వార్డు సభ్యులు, మదర్ థెరీసా యూత్ కమిటీ, వేంపాడు పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 117వ బాబు జగజీవన్ రామ్ జయంతి

**చింతలపూడి... ప్రభాత వార్త :** చింతలపూడి పట్టణంలో ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద ఉన్నటువంటి బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి మరియు డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అలాగే స్థానిక సుప్రీంపేటలో బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ దేశానికి తొలి మాజీ ఉప ప్రధానిగా చేసిన ఘనత జగజ్జీవన్ రామ్ దక్కిందని అలాగే ఆయన ఆయన చేసినటువంటి పదవులు ఎన్నో ఉన్నాయని,ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాత అని మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్



దేశానికి రెండు కళ్ళు లాంటివారని చెప్పి కొనియాడారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు యువ నాయకులు యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# కేపీ పాలెం గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మొగల్తూరు ఏప్రిల్ 5(ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన మొగల్తూరు. కేపీ పాలెం గ్రామంలో శనివారం బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దాసరి బాబి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు మరియు భారత మాజీ ఉప ప్రధాని సమ సమాజ స్థాపన కై కృషిచేసిన కృషివళుడు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దాసరి బాబి బిజెపి నాయకురాలు ఝాన్సీ రాణి ఎమ్మార్పీఎస్ సభ్యులు జీవరత్నం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పులపర్తి రమేష్ దాసరి సాంబశివరావు నాయకులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు



మొగల్తూరు ప్రభాత వార్త : మొగల్తూరు మండలం కేపి పాలెం సౌత్ బెల్లంకొండ వారి మెరకలో బాబూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రభుత్వ విప్,నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ముందుగా బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తని బాబు జగ్జీవన్రామ్ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



**ద్వారకా తిరుమల ప్రభాతవార్త :** చిన్న వెంకన్న క్షేత్రం శనివారం ఉదయం గోవింద నామస్మరణలతో మార్మోగింది. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు,పదవ తరగతి ఇంటర్ పరీక్షలు మోగియడంతో విద్యార్థులను మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం ఆలయ విభాగాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి. కేశఖండనశాల క్యూ లైన్లు,అనివేటి మండపం, తూర్పు రాజగోపాల ప్రాంతం, జంట గోపురాలు ప్రసాదం టికెట్ కౌంటర్లు భక్తులతో నిండాయి. ఆలయ సిబ్బంది వేసవి కావడంతో క్యూలైన్లో మంచినీటి సరఫరాను చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు పర్యవేక్షణ చేశారు.

# టీ.నర్సాపురం మండలంలో నాటు సారాయి స్థావరాలపై దాడి

చింతలపూడి.. ప్రభాత వార్త: చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో టి .నర్సాపురం మండలం తిరుమలదేవిపేట గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా అబ్బదాసరి సత్యనారాయణ అను వ్యక్తి వద్ద నుండి రెండు ప్లాస్టిక్ డ్రమ్ము లలో ఉన్న (200) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, (500) గ్రాములు ఈస్ట్ , (250) గ్రాములు అమోనియా ను స్వాధీన పరచుకొని ,తనకు బెల్లం సరఫరా చేసిన వ్యక్తి మధ్యన్నపువారిగూడెం గ్రామము లో సుబ్బారావు జనరల్ స్టోర్స్ దుకాణము యజమాని అయిన కాకి సుబ్బారావు వద్ద నుండి (110) కేజీలు బెల్లం ను స్వాధీన పరచుకొని , అతనిని కూడా అదుపులోకి తీసుకొని , వారి ఇద్దరి పై కేసు నమోదు చేయడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు ,అబ్దుల్ ఖలీల్,



జె.జగ్గరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# లింగపాలెం లో 117వ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు..



లింగపాలెం ఏప్రిల్ 5 ప్రభాతవార్త......117వ పురస్కరించుకుని లింగపాలెం మండలంలో సొంగా రోషన్ కుమార్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు మాట్లాడుతూ దేశానికి తొలి మాజీ ఉప బాబు జగజీవన్ రామ్ గారి జయంతి ధర్మాజీగూడెం గ్రామం శాసనసభ్యులు శ్రీ విగ్రహానికి మరియు డా. బి. ఆర్ అంబేద్కర్ లర్పించారు,శాసనసభ్యులు రోషన్ కుమార్ ప్రధానిగా చేసిన ఘనత జగ్జీవన్ రామ్ గారికి దక్కిందని అలాగే ఆయన ఆయన చేసినటువంటి పదవులు ఎన్నో ఉన్నాయని,ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాత అని మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు బాబు జగ్జీవన్ రామ్ గారు బడుగు, బలహీన వర్గాలకురెండు కళ్ళు లాంటివారని చెప్పి కొనియాడారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు యువ నాయకులు యువత అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## బెల్ట్ షాపుపై దాడి, వ్యక్తి అరెస్టు




పోడూరు, ఏప్రిల్–05, ప్రభాతవార్త: పోడూరు మండలం పండిత విల్లూరులో జి శ్రీనివాసు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 07 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియచేశారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు.



లింగపాలెం ఏప్రిల్ 5 ప్రభాతవార్త... లింగపాలెం మండల తాసిల్దార్ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలలు ఘనంగా జరిగాయి తాసిల్దార్ ప్రసాద్ రిసర్వే డిటీ. నాగబాబు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.
[illegible]
తేది: 02-04-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఎస్ సి ,ఎస్టీ, బిసి న్యాయవాదుల సంఘ కార్యదర్శిగా ప్రతాప్.



అత్తిలి – ఏప్రిల్ 5 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఆరవల్లి గ్రామానికి చెందిన ముమ్మిడివరపు ప్రతాప్ కుమర్ ఎస్ సి,ఎస్టీ,బిసి న్యాయవాదుల సంఘ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యరు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ప్రతాప్ కుమార్ ను అభినందించారు. అందరి సహకారం తో న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని ప్రతాప్ కుమార్ తెలిపారు .

## మంచిలి లో లక్ష్మి గణపతి పూజ.



అత్తిలి – ఏప్రిల్ 5 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం మంచిలి లో గల వినాయకుని ఆలయం వద్ద కొండలరాయుడు ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి పూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవం గా నిర్వహించారు . మహిళా భక్తులు ఆధ్వర్యంలో లలిత సహస్ర నామ పారాయణం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గైనకాలజిస్ట్ చుండూరు మల్లేశ్వరి కి సత్కారం



భీమవరం ఏప్రిల్ 5 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ చుండూరు మల్లేశ్వరి ఏపీ మెడికల్ బోర్డు సభ్యురాలుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా డి ఎన్ ఆర్ అసోసియేషన్ కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు ఉపాధ్యక్షులు గోకరాజు పాండురంగరాజు డాక్టర్ చుండూరి మల్లేశ్వరి ని ఘనంగా సత్కారించారు. డి ఎన్ ఆర్ అసోసియేషన్ జ్ఞాపికను అందించారు.

# దళిత అభ్యున్నతికి పాటుపడిన జగజ్జీవనరామ్



అత్తిలి – ఏప్రిల్ 5 ( ప్రభాత వార్త ):దేశ ఉప ప్రధానిగా, కేంద్రమంత్రిగా బాబూ జగజ్జీవన్ రామ్ చేపట్టిన పదవులకు వన్నె తెచ్చిన మహనీయుడు అని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. . సమానత్వం కోసం పాటుపడిన బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను పురస్కరించుకొని అత్తిలి కాలువ గట్టున గల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగజ్జీవన్ రామ్ కుల వివక్షకు గురై సమానత్వం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. దేశంలో అణగారిన వర్గాల కోసం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ఈరోజుకీ ఎంతోమందిలో స్ఫూర్తిని నింపుతోందని చెప్పారు. కులమతాలకు అతీతంగా సమాజం స్థాపింపబడాలనే ఆయన ఆశయాలకు అనుగుణంగా సమానత్వం సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితుల కోసం ఎన్నో పథకాలతో పాటు సబ్ ప్లాన్ నిధులు ఇలా బడ్జెట్ లో కేటాయింపులు చేశారని గుర్తు చేశారు. పేదరికాన్ని గెలిచే విధంగా ప్రతి ఒక్కరు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు పి4 విధానంలో బాబు జగ్జీవన్ రామ్ కలలుగన్న ఆశయాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని చెప్పారు. అమరావతి రాజధానిలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని నెలకొల్పే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు ఆల్తి సత్యనారాయణ , బోడపాటి సూర్యచంద్రరావు , తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జరగవరం మండలం కావలిపురం గ్రామంలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు..

## జగ్జీవన్ రాం ఆశయాలు సాధిద్దాం - తోట సీతారామలక్ష్మి.



భీమవరం ఏప్రిల్ 5 ప్రభాతవార్త : భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు ఆధ్వర్యంలో భీమవరంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయమునందు బాబు జగ్జీవన్ రాం జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ అనగారిన వర్గాల అభివృద్ధి కొరకు పోరాటం చేసిన జగ్జీవన్ రాం స్వతంత్ర ఉద్యమంలోనూ పోరాడి భారతదేశ ఉపరాష్ట్రపతిగా స్వరాజ్య నిర్మాణానికి విశేష కృషిచేశారని వారి ఆశయలు సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

## కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శ్రీ బండి ముత్యాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్



మొగల్తూరు ఏప్రిల్ 5(ప్రభాతవార్త) మండల కేంద్రమైన మొగల్తూరు. ముత్యాలపల్లి గ్రామపంచాయతీలు వెలసి ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ తల్లి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శనివారం పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం కాళ్ళకూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శ్రీ బండి ముత్యాలమ్మ ఆలయ టెస్ట్ బోర్డ్ చైర్మన్ కడలి మాణిక్యాలరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు వారితోపాటు బండి ముత్యాలమ్మ ఆలయ ఈవో మోకా అరుణ్ కుమార్ టెస్ట్ బోర్డ్ సభ్యులు దాసరి ముత్యాలరావు జూనియర్ అసిస్టెంట్ మండల జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.
[illegible]
తేది: 29-03-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## తణుకు నియోజకవర్గంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

తణుకు, ఏప్రిల్ 5 ( ప్రభాత వార్త) :దేశ ఉప ప్రధానిగా, కేంద్రమంత్రిగా బాబూ జగజ్జీవన్ రామ్ చేపట్టిన పదవులకు వన్నె తెచ్చిన మహనీయుడు అని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. సమానత్వం కోసం పాటుపడిన బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం తణుకులోని ఎన్టీఆర్ పార్కు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగజ్జీవన్ రామ్ కుల వివక్షకు గురై సమానత్వం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఉన్నత చదువులు చదివి స్వాతంత్ర్య భారతదేశంలో కోసం పోరాడిన మహనీయులు బాబు జగజీవన్ రామ్ ఒకరిని అన్నారు. కేంద్ర మంత్రిగా ఉప ప్రధానిగా, ఆయన నిర్వహించిన పదవులకు గుర్తింపు తీసుకువచ్చి ఆయా రంగాల్లో భారతదేశం పురోగతి సాధించడానికి తనవంతు కృషి చేశారని పేర్కొన్నారు. దేశంలో అణగారిన వర్గాల కోసం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ఈరోజుకీ ఎంతోమందిలో స్ఫూర్తిని నింపుతోందని చెప్పారు. కులమతాలకు అతీతంగా సమాజం స్థాపింపబడాలనే ఆయన ఆశయాలకు అనుగుణంగా సమానత్వం సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాబూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దళితుల కోసం ఎన్నో పథకాలతో పాటు సబ్ ప్లాన్ నిధులు ఇలా బడ్జెట్ లో కేటాయింపులు చేశారని గుర్తు చేశారు. పేదరికాన్ని గెలిచే విధంగా ప్రతి ఒక్కరు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు పి4 విధానంలో బాబు జగ్జీవన్ రామ్ కలలుగన్న ఆశయాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని చెప్పారు. అమరావతి రాజధానిలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని నెలకొల్పే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అంతకుముందు జరగవరం మండలం కావలిపురం గ్రామంలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అత్తిలి, రేలంగి, కంతేరు, తేతలి గ్రామాల్లో జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్జీవన్ రాం జయంతి వేడుక



ప్రభాతవార్త నరసాపురం : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం 117 వ జయంతి కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నర్సాపురం పట్టణం, భూపతి వారి వీధిలో గల సంఘ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ముందుగా బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి పూల మాల అలంకరించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏపీ మాదిగ సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు తెన్నేటి సురేష్ మాదిగ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోదుడిగా, సంఘ సంస్కర్తగా, గొప్ప రాజకీయ వేత్తగా డాక్టర్ బాబూ జగ్జీవన రాం దేశానికి చేసిన సేవలు అమోఘమని గర్వకారణమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుకై అను నిత్యం చట్టసభల్లో జగ్జీవన్ రాం తన గళం వినిపించారని అన్నారు. అప్పట్లో ఆయన్ను బాపూజీ అని ముద్దుగా పిలిచేవారని గుర్తుచేసారు. సుమారు నలభై యేళ్ళ పాటు వివిధ శాఖల మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి సేవలందించడం గర్వకారణమని కొనియాడారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన "ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్" అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రాం, మహాత్మ జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆశయాలు కొనసాగింపుకు నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రంలో సంఘ నాయకులు తెన్నేటి ఏసుబాబు, సిర్రా రాధాకృష్ణ, కొండేటి రాజు పాల్, మూటూరి లావణ్య కుమార్, తెన్నేటి సునీల్, మెట్టపల్లి సుందర్ సింగ్, చెట్టుం శ్రీధర్, సనమంద్ర డేవిడ్, లక్కవరపు బుజ్జిబాబు, ఉల్లంపర్తి వెంకటేశ్వర్లు, చెట్టుం చిట్టిబాబు, తెన్నేటి రవి, ఉల్లంపర్తి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. బాబు జగజ్జీవన్ జయంతి వేడుకలు

నూజివీడు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: భారత మాజీ ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధులు డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం నూజివీడులో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన.వెంకటేశ్వరరావు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం దళిత జనబాంధవులు, సమతావాది, సంఘసంస్కర్త, డా. బాబు జగజ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులుగా, ఉప ప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయులకి ఘననివాళులు అర్పిస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.
[illegible]
తేది: 29-03-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## బాబూ జగ్జీవన్ రామ్ కు నివాళులు



భీమవరం ఏప్రిల్ 5 ప్రభాతవార్త : భారత దివంగత ఉప ప్రధాని శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జన్మ దినం సందర్భంగా శనివారం ఉదయం భీమవరం శాసన మండల చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు కుమారుడు కొయ్యే సుందర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోకూరి విజయరాజు మాట్లాడుతూ ఓటమి ఎరగని ప్రజానాయకుడిగా ఆయన ప్రజల హృదయాల్లో సుస్థిర స్థాయి సంపాదించుకున్నారని నేటి తరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బలే యేసు బాబు , మంతెన వెంకట బాపిరాజు , మాకిరెడ్డి వెంకటేశ్వర రావు , ఇందుకూరి వర్మ , మెరుపే రాకేష్ పాల్గొన్నారు.

## నేడే ధ్యానం పై శిక్షణ

అత్తిలి – ఏప్రిల్ 5 ( ప్రభాత వార్త ):అత్తిలి లో దాసం వెంకట ప్రసాద్(పెద తాతయ్య) ఇంటి వద్ద ధ్యానం పై శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ మూవ్మెంట్ నిర్వాహకులు దాసం ప్రసాద్ తెలిపారు .మంగళగిరి. కి చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ శివ , సౌజన్య , శిక్షణ ఇస్తారని తెలిపారు. అందరూ తప్పకుండ హాజరు కావల్సిందిగా కోరారు.

## భద్రాచలంనకు ప్రత్యేక బస్సులు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: శ్రీరామనవమి సందర్భంగా జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో నుండి భద్రాచలంనకు ఈనెల 5వ తేదీ శనివారం ఉదయం 8గంటల నుండి ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని డిపో మేనేజర్ గంగాధరరావు తెలిపారు. 6వ తేదీ సీతారాముల కళ్యాణం అనంతరం భద్రాచలం నుండి తిరిగి రావడానికి కూడా ప్రత్యేక బస్సులు నడుస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని భద్రాచలం సీతారాముల కళ్యాణ ఉత్సవానికి వెళ్ళు భక్తులు వినియోగించు కోవాలని డిఎం గంగాధరరావు తెలిపారు.

# గుమ్మంపాడులో గో సమారాధన

అత్తిలి – ఏప్రిల్ 5 ( ప్రభాత వార్త): సుబ్రహ్మణ్యేశ్వర గోమహా లక్ష్మి సమేత నారికే ళ వరాహ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం సన్నిధిలో ఉన్న గోమాత కు గో సమారాధన ఆలయ సన్నిధిలో నిర్వహించారు. గోమాత గతనెల 25 న పరమ పదించింది. ఈ సందర్భంగా రుత్వికుల సమక్షంలో గోమాత కు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించిన అనంతరం బ్రాహ్మణులకు , భక్తులకు అన్నదానం జరిపారు. ఆలయ కమిటీ చైర్మన్ పులవర్తి గిరిజ , ప్రధాన గురువు రవీంద్ర ఫణిగోపాల్ , అర్చకుడు శ్రీ హరి గోపాల్ , పూర్ణిమ దంపతులు , ములక పాటి విశ్వభారతి తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి పార్టీ కొత్త మండల అధ్యక్షుడిని ప్రకటించని మొగల్తూరు మండలం

మొగల్తూరు ఏప్రిల్ 5(ప్రభాతవార్త): మండల కేంద్రమైన మొగల్తూరు. భారత జనతా పార్టీ రాష్ట్రంలో అన్ని జిల్లాల అధ్యక్షులు మరియు మండల అధ్యక్షులను కొత్తగా నియమించడం జరిగింది కానీ మొగల్తూరు మండలానికి కొత్తగా నిర్మించకపోవడంతో వర్గ విభేదాలు ఎదురవుతున్నాయి కావున దీనిని ఐ కమాండ్ స్పందించి మొగల్తూరు మండలానికి కొత్త అధ్యక్షుడిని నియమించాలని శనివారం బిజెపి పార్టీ మొగల్తూరు మండలం కాళీపట్నం పడమర పంచాయతీ బిజెపి సామాన్య కార్యకర్త కంబాల ఆంజనేయులు (జూనియర్ బండి సంజయ్) ఆవేదన వ్యక్తం చేశారు

# 'పెద్ది' ఫస్ట్ షాట్ వర్క్ కంప్లీట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో సంచలనాత్మక దర్శకుడు బుచ్చి బాబు సానా తెరకెక్కిస్తున్నచిత్రం 'పెద్ది'. శ్రీరామ నవమి సందర్భంగా పెద్ది ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేయబోతూన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ ఫస్ట్ షాట్‌కు సంబంధించిన పనుల్ని పూర్తి చేశారు. ఇక ఏప్రిల్ 6న ఫస్ట్ షాట్ విడుదలకు కేవలం రెండురోజులు మాత్రమే మిగిలి ఉండగా బుచ్చి బాబు సానా, సంగీత దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్ తుది మిక్సింగ్ పనిని పూర్తి చేశారు. ఈ ఆదివారం ఫస్ట్ షాట్ గ్రాండ్‌గా విడుదల కానుంది. అభిమానులు ఇప్పుడు ఏప్రిల్ 6న ఈ గ్లింప్స్‌ను చూడటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ఫస్ట్ షాట్ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషలలో విడుదల కానుంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పెద్ది చిత్రం టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో అభిమానుల అంచనాల్ని పెంచేలా పెద్ది ఫస్ట్ షాట్ పవర్‌ప్యాక్డ్ విజువల్ ట్రీట్ ఇస్తుందని చిత్రయూనిట్ హామీ ఇస్తోంది. ఈ చిత్రంలో యువ నటి జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ నటుడు శివ రాజ్ కుమార్ అద్భుతమైన పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు, దివ్యేందు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆర్. రత్నవేలు డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా పనిచేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా ఉన్నారు. ఈ చిత్రం



ఈ ఫస్ట్ షాట్‌ను రిలీజ్ చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ ఫస్ట్ షాట్ ఏప్రిల్ 6న ఉదయం 11:45 గంటలకు విడుదల కానుంది. గురించి మరిన్ని అప్‌డేట్‌లు త్వరలో రానున్నాయి. ప్రస్తుతం పెద్ది ఫస్ట్ షాట్ కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతోఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# 'మ్యాడ్ స్క్వేర్' విజయోత్సవం

ఈ వేసవికి ప్రేక్షకులకు వినోదాల విందుని అందిస్తూ, సంచలన విజయం సాధించిన చిత్రం మ్యాడ్ స్క్వేర్. భారీ అంచనాల నడుమ మ్యాడ్ స్క్వేర్ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వుల జల్లు కురిపిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లతో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో విజయోత్సవ వేడుకను నిర్వహించారు నిర్మాతలు. ఈ వేడుకకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ మాట్లాడుతూ, "అభిమాన సోదరులందరికీ నమస్కారం. చాలాకాలం అయిపోయింది మిమ్మల్ని ఇలా కలిసి. ఈరోజు నాగవంశీ పుణ్యాన మనం ఇలా కలుసుకోగలిగాం. నవ్వించడం అనేది చాలా గొప్ప వరం. మనకు ఎన్నో బాధలున్నా, ఎన్ని కష్టాలున్నా ఒక మనిషి వచ్చి మనల్ని నవ్వించగలిగితే ఈ కష్టాల నుంచి బయటకు వెళ్ళి పోదాం కదా అనే ఆలోచన మన అందరికీ ఉంటుంది. అలా నవ్వించగలిగిన మనిషి చాలా అరుదుగా దొరుకుతారు. ఈరోజు దర్శకుడు కళ్యాణ్ శంకర్‌గా మనకు దొరికాడు ఇక్కడ. మ్యాడ్ 2



తో ఇంతటి భారీ విజయాన్ని అందుకున్న కళ్యాణ్‌కి కంగ్రాచులేషన్స్. ఒక చిత్రాన్ని హిట్‌చేసిన తర్వాత సీక్వెల్‌గా అంతకంటే గొప్పగా ప్రేక్షకులను రంజింపజేయడం చాలా కష్టం. కానీ కళ్యాణ్ సాధించగలిగాడు. ఎందుకంటే ఆయనది స్వచ్ఛమైన హృదయం అన్నారు.ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "అందరికీ నమస్కారం. ముందుగా మ్యాడ్ టీంకి యాక్టర్లకి, టెక్నీషియన్స్‌కి అందరికీ పేరుపేరునా కంగ్రాచులేషన్స్. మన ఇంటి ఫంక్షన్‌లో మన వాళ్ళని మనమే పొగొడుకోవడం అనేది కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. అందుకే నేను ఎక్కువగా మాట్లాడట్లేదు అన్నారు. చిత్ర కథానాయకుడు నార్నె నితిన్ మాట్లాడుతూ, "మా ఈవెంట్‌కి వచ్చిన బావ(ఎన్టీఆర్) అభిమానులు థాంక్యూ సో మచ్. నాకు జనతా గ్యారేజ్‌లోని ఒక డైలాగ్ చెప్పాలని ఉంది. ఫర్ ఏ చేంజ్.. ఆ బలహీనుడి పక్కన ఒక బలముంది. ఈ మాట నేను ఊరికే చెప్పట్లేదు. మా మ్యాడ్1 షూటింగ్ పూర్తయింది. కానీ అప్పటికి సినిమాపై బజ్ లేదు. అప్పుడు బావ ట్రైలర్ లాంచ్ చేశారు. కావాల్సినంత బజ్ వచ్చింది అన్నారు.

# 'మహాకాళి'లో అక్షయ్ ఖన్నా

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (పివిసియు)ను ప్రేక్షకులను పరిచయం చేసిన హనుమాన్ పాన్ఇండియా విజయం తర్వాత, ఈ ఫ్రాంఛైజీలోని నెక్స్ట్ ప్రాజెక్టుల కోసం దేశవ్యాప్తంగా అంచనాలు పెరుగుతున్నాయి. ఇంతకుముందు ప్రకటించిన మూడవ ప్రాజెక్ట్ మహాకాళి పివిసియులో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. ఆర్‌కెడి స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఇటీవల చావాలో తన పవర్ ఫుల్ నటనతో చెరగని ముద్ర వేసిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా మహాకాళి తారాగణంలో చేరబోతున్నారు. ఈ చిత్రంలో అతని సూపర్ హీరో యూనివర్స్‌కి కొత్త కోణాన్ని, డెప్త్ యాడ్ చేయ బోతోంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో మహాకాళి ప్రతిష్టాత్మకంగా రూపొందు తోంది, పౌరాణిక ఇతివృత్తాలను వినూత్నమైన సూపర్ హీరో కథలతో బ్లెండ్ చేస్తుంది. దర్శకుడు, కీలక తారాగణం, సహా మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో రివిల్ చేయనున్నారు. తారాగణం: అక్షయ్ ఖన్నా
సాంకేతిక సిబ్బంది:
షోరన్నర్: ప్రశాంత్ వర్మ
బ్యానర్: ఆర్‌కెడి స్టూడియోస్
పీఆర్వో: వంశీ శేఖర్.



# అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'

అవార్డు విన్నింగ్ మూవీ ముత్తయ్య త్వరలో ఓటిటిలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. సినిమాల్లో నటించాలనే కలగనే 70 ఏళ్ల వృద్ధుడి కథను తెరపై హృద్యంగా ఆవిష్కరించిందీ సినిమా. తన కలను నెరవేర్చుకునే క్రమంలో ఎన్నో అడ్డంకులు అధిగమించిన అతని జర్నీ ఎంతో స్ఫూర్తిని పంచుతుంది. ముత్తయ్య సినిమాను దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. ఈ చిత్రాన్ని హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్‌ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. బాలగం, బాపు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న




కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మోనికా బొమ్మ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ముత్తయ్య సినిమా లండన్ లోని యుకె ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్లో వరల్డ్ ప్రీమియర్‌గా ప్రదర్శితమైంది. 28వ కోల్ కతా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఇండియన్ లాంగ్వేజెస్ కేటగిరీలో ఉత్తమ ఫీచర్ ఫిల్మ్, దుబాయ్‌లోని మెటా ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ తొలి దర్శకుడు, ఇండిక్ చిత్రోత్సవాల్లో ఉత్తమ చిత్రం అవార్డులను గెలుచుకుంది. ఇది సౌత్ ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మాంట్రియల్ (కెనడా), హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ (న్యూ ఢిల్లీ) ఇండియా, ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ అల్బెర్టా (కెనడా), థర్డ్ యాక్షన్ ఫిల్మ్ ఫెస్టివల్ (కెనడా), సినిమాకింగ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (బంగ్లాదేశ్), ఇస్చియా గ్లోబల్ ఫెస్టివల్ (ఇటలీ)లలో కూడా ప్రదర్శించబడింది. ఈటీవీ విన్‌లో ఈ చిత్రం ప్రీమియర్ కాబోతున్న సందర్భంగా దర్శకుడు భాస్కర్ మౌర్య మాట్లాడుతూ, ఈటీవీ విన్ ద్వారా ముత్తయ్య చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం సంతోషంగా ఉంది. నా మొదటి సినిమా ముత్తయ్య అనేక చలన చిత్రోత్సవాలలో గొప్ప గుర్తింపు పొందినందుకు ఆనందంగా ఉంది. పలు అవార్డ్స్ మా మూవీకి దక్కాయి. ప్రేక్షకులు ముత్తయ్య సినిమాను ఆదరిస్తారని నమ్మకం ఉంది. కె సుధాకర్ రెడ్డి, కొత్త నటుడు అరుణ్ రాజ్ అద్భుతంగా నటించారు అన్నారు. నిర్మాత వంశీ కారుమంచి మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు మంచి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను ఎప్పుడూ ఆదరిస్తారు. ఈటీవీ విన్ రీసెంట్‌గా ఎన్నో క్లాసిక్ మూవీస్ స్ట్రీమింగ్ చేసింది. ఈ వేసవి చివరలో ముత్తయ్య ఈటీవీ విన్‌లో ప్రీమియర్ కానుండటం సంతోషంగా ఉంది అని అన్నారు. నిర్మాత వృందా ప్రసాద్ మాట్లాడుతూ, ముత్తయ్య ఒక గొప్ప మూవీ. ఈ స్క్రిప్ట్ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. డైరెక్టర్ భాస్కర్ మౌర్యతో కలిసి పనిచేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.

మన్నారా చోప్రా నయా లుక్



# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' సాంగ్ రిలీజ్

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి వేసవిలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలెంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ప్రియమార సాంగ్ రిలీజ్ చేశారు. రధన్ సాంగ్ లవ్లీ మెలోడీ కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. శరత్ సంతోష్, లిప్సిక భాష్యం వోకల్స్ మెలోడీని మరింత ఎలివేట్ చేశాయి. ప్రదీప్ దీపికల కెమిస్ట్రీ, ఆన్‌స్క్రీన్ లవ్లీగా వుంది. ప్రదీప్ తొలి చిత్రం లాగానే, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి విడుదలకు ముందే మ్యూజికల్ హిట్‌గా సంచలనాలు సృష్టిస్తోంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్ గా పని చేస్తున్నారు, కోదాటి పవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్. తారాగణం: ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి, వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను, మురళీధర్ గౌడ్, జి ఎం సుందర్, జాన్ విజయ్, రోహిణి, ఝాన్సీ, తదితరులు. సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ బ్యానర్: మాంక్స్ అండ్ మంకీస్, స్క్రీన్ ప్లే అండ్ దర్శకత్వం: నితిన్ – భరత్, సంగీతం: రధన్, డిఓపి: ఎంఎన్ బాలరెడ్డి, ఎడిటర్: కోదాటి పవనకల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: ఆశిస్తేజ పులాల, కథ అండ్ మాటలు: సందీప్ బొల్లా, కోడైరెక్టర్: సంఘమిత్ర గడ్డం, కాస్ట్యూమ్ డిజైనర్: మానస నున్న, కొరియోగ్రఫీ: శేఖర్ విజె, విశ్వ రఘు, యష్, రామ్, సాహిత్యం: చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రీధర్ ఆవునూరి, విఎఫ్ఎక్స్: దక్కన్ డ్రీమ్స్ విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: అరుణ్ పవార్, డి అండ్ ఎస్ఎఫ్ఎక్స్ అండ్ మిక్సింగ్: అన్నపూర్ణ స్టూడియోస్ డైరెక్షన్ టీం: కొలను కార్తీక్ దబ్బెట, బొక్క గౌతమి రెడ్డి, హిమవంత్, వీజే మద్దాల, అసోసియేట్ ఎడిటర్: లిఖిత్ లీ, ప్రొడక్షన్ మేనేజర్: ఏరోళ్ల ప్రమోద్ కుమార్, మేకప్ చీఫ్: ప్రవీణ్ (పాండు).



# 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్ రిలీజ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. రశ్మిక మందన్న బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విశెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ రేయి లోలోతుల రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో రశ్మిక వారియర్ లుక్‌లో గన్, కత్తితో పవర్ ఫుల్‌గా కనిపిస్తోంది. రేయి లోలోతుల పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు. ఈ పాటలో వచ్చే పోయెమ్ ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. రేయి లోలోతుల పాట ఎలా ఉందో చూస్తే రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే,మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగమాగెనే, యెద జారెనే మనసా.. అంటూ మంచి లవ్ ఫీల్‌తో సాగుతుందీ పాట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్: శ్రావ్య వర్మ ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ వంశీ కాక, జీఎస్ కే మీడియా, మార్కెటింగ్: ఫస్ట్ షో, సమర్పణ: అల్లు అరవింద్, బ్యానర్స్: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్‌మెంట్, నిర్మాతలు: ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి, రచన-దర్శకత్వం: రాహుల్ రవీంద్రన్.



# 18న 'డియర్ ఉమ' విడుదల

ఆడియన్స్ ప్రస్తుతం రెగ్యులర్ ఫార్మాట్ చిత్రాల కంటే.. డిఫరెంట్ కంటెంట్, కాన్సెప్ట్ చిత్రాలను చూసేందుకు ఇష్టపడుతున్నారు. కొత్త పాయింట్‌ను ప్రేక్షకులు కోరుకుంటున్నారు. అలాంటి ఓ కొత్త పాయింట్‌తో ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా 'డియర్ ఉమ' చిత్రం తెరకెక్కింది. తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా చేసిన ఈ చిత్రం ప్రస్తుతం ఆడియెన్స్ ముందుకు రానుంది. అలా మల్టీ టాలెంటెడ్ తెలుగమ్మాయి సుమయ రెడ్డి ఈ మూవీని సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద నిర్మించారు. ఇందులో సుమయ రెడ్డి, పృథ్వీ అంబర్ జంటగా నటించారు. ఈ మూవీకి నిర్మాతగా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పనిచేశారు. ఇప్పటికే డియర్ ఉమ నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు, టీజర్ సినిమా మీద అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. ఓ ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీని చూడబోతోన్నామని ఇప్పటి వరకు వచ్చిన కంటెంట్ చెబుతోంది. మరి ఈ ప్రేమ కథను చూసే టైం వచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు తాజాగా ప్రకటించారు. ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో పాటు చక్కని సందేశాన్ని ఇవ్వబోతోన్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 18న రిలీజ్ చేయబోతోన్నారు. హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో ఈసినిమాను లవ్, ఫ్యామిలీ, యాక్షన్ డ్రామా ఇలా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కించారు. 18న ఈమూవీని భారీఎత్తున విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో కమల్ కామ రాజు, సప్తగిరి, అజయ్ ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల, పృథ్వీ రాజ్, రూప లక్ష్మీ.



# 'హృదయ కాలేయం' 11వ యానివర్సరీ మీట్

హృదయ కాలేయం సినిమాతో బర్నింగ్ స్టార్‌గా ప్రేక్షకుల అభిమానం పొందారు సంపూర్ణేష్ బాబు. దర్శకుడు సాయి రాజేశ్ రూపొందించిన ఈ సినిమా 11 ఏళ్లకిందట రిలీజై సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమా 11వ యానివర్సరీ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో సంపూర్ణేష్ బాబు మీడియా మిత్రులతో మాట్లాడారు. బర్నింగ్ స్టార్ సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ, సినిమా కల సాకారం చేసుకునేందుకు వందలాది మంది ప్రయత్నిస్తుంటారు. వారిలో నాకు ఒకరిగా అవకాశం, గుర్తింపు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా. నరసింహా చారిగా చిన్న పల్లెటూరి నుంచి వచ్చిన నన్ను హృదయకాలేయం సినిమాతో సంపూర్ణేష్ బాబుగా మార్చారు సాయి రాజేశ్ అన్న. ఆయనకు రుణపడి ఉంటాను. సాయి రాజేశ్ అన్న, ఆయన అమృత ప్రొడక్షన్స్ నాకు ఎప్పుడూ అండగా ఉంటాయి. సాయి రాజేశ్ అన్న కొంత టైమ్ పట్టినా నాతో మూవీ చేస్తా అన్నారు. హృదయ కాలేయం రిలీజ్ టైమ్‌లో దర్శకులు రాజమౌళి చేసిన ట్వీట్ వల్ల నాకు ఎంతో గుర్తింపు దక్కింది. ఎప్పుడు కలిసినా రాజమౌళి సంపూ ఎలా ఉన్నావు అని పలకరిస్తారు. ఆయన సినిమాలో అవకాశం వస్తే అంతకంటే కావాల్సింది ఏముంది. హృదయ కాలేయం టైమ్‌లో సందీప్ కిషన్ అన్న, మారుతి, తమ్మారెడ్డి భరద్వాజ ఎంతో సపోర్ట్ చేశారు. 11 ఏళ్లయినా ఇప్పటికీ హృదయ కాలేయం సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకోవడం సంతోషంగా ఉంది. ఈ 11 ఏళ్లలో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించాను. త్వరలో సోదరా అనే మూవీతో మీ ముందుకు రాబోతున్నా. ఈ సినిమా ఈ నెల 25న రిలీజ్ కు వస్తోంది. మరో రెండు సినిమాలు రిలీజ్‌కు ఉన్నాయి. కామెడీతో పాటు సీరియస్ క్యారెక్టర్స్ కూడా చేయాలని అనుకుంటున్నా. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చినప్పుడు చాలామంది ఆ షోలో ఉంటే బాగుండేది కదా అన్నారు.కానీ నా లైఫ్ స్టైల్ కు అక్కడి పరిస్థితికి సరిపోక ఉండలేకపోయాను. నా సంపాదనలో కొంత ఛారిటీకి ఇవ్వడం ఎంతో సంతృప్తిని కలిగిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండను. ఎవరైనా విమర్శించినా వాటిని సీరియస్‌గా తీసుకోను. కనీసం కారులో తిరగగలనా అని అనుకున్న నన్ను హృదయ కాలేయం సినిమా, సాయి రాజేశ్ అన్న ఇచ్చిన అవకాశంవల్ల ఫ్లైట్స్‌లో తిరిగాను. త్వరలో మరిన్ని మంచి మూవీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నా అన్నారు.



# విటమిన్ సి పుష్కలంగా ఉండే పండ్లు



శరీరానికి సి-విటమిన్ ఎంతో అవసరం. కణాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా తెల్ల రక్తకణాల సంఖ్యను పెంచి.. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే గుణం సి-విటమిన్‌కు ఉంది. ఇంతకీ ఏయే పండ్లలో సి-విటమిన్ ఎక్కువ దొరుకుతుందో తెల్సుకుందాం. వందగ్రాముల నారింజలో 53 మిల్లీ గ్రాముల సి-విటమిన్ ఉంటుంది. గుప్పెడు నల్లద్రాక్ష తింటే 181 మి.గ్రా సి.విటమిన్ లభ్యమవుతుంది. అంటే నారింజ పండ్లకంటే మూడు రెట్లు ఎక్కువ. కివి పండ్లలో మినరల్స్, ఫైబర్ కంటెంట్ ఎక్కువ. వంద గ్రాముల కివి పండ్లలో 93 మి.గ్రా. విటమిన్-సి దొరుకుతుంది. స్ట్రాబెర్రీస్‌లో అధికంగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. కనీసం వందగ్రాముల స్ట్రాబెర్రీలను తింటే 58 గ్రామలు సి- విటమిన్ శరీరానికి అందుతుంది.


## మధురం శ్రీరామనామం

పవిత్రతకు సీతాదేవి
సోదర మైత్రికి లక్ష్మణుడు
వినయానికి భరతుడు
విశ్వాసానికి గుహుడు
స్నేహానికి సుగ్రీవుడు
భక్తికి శబరి, హనుమంతుడు
ఇలా ఎన్నో మహోన్నత
విలువలతో కూడిన
రమణీయమైన రామ కథను
ఎన్ని సార్లు విన్నా తనివి తీరదు
శ్రీరామ నామం ఎంతో మధురం
శ్రీరాముని జన్మదినం
లోకానికంతటికీ పర్వదినం
సీతారాముల కళ్యాణం
సర్వజనులకు ఆనంద దాయకం.

**- కాయల నాగేంద్ర**

## జుట్టురాలకుండా ఉండేందుకు

**నల్లని ఒత్తైన పొడవాటి జుట్టు ఉండాలని అమ్మాయిలంతా కోరుకుంటారు. కానీ ఆ ఆశ అందరికీ నెరవేరడం లేదు. వాతావరణ కాలుష్యం, పోషకాహార లోపం, ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి, రక్తహీనత వంటి కారణాల వల్ల యువతులు, మహిళలు జుట్టురాలే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలు..**



**పోషకాహారం :** జుట్టు రాలడానికి ప్రధాన కారణం వెంట్రుకల కుదుళ్లు బలహీనమవడమే. కుదుళ్లు బలంగా ఉండాలంటే విటమిన్లు, మినరల్స్, ప్రొటీన్లు ఉండే పోషకాహారం తీసుకోవాలి. రోజు ఆకుకూరలు, గుడ్లు, చేపలు, నట్స్, మొలకలు, పండ్లు ఉండేలా డైట్ ప్లాన్ చేసుకోవాలి.

**మసాజ్ :** వెంట్రుకల కుదుళ్లు బలంగా ఉండేందుకు వాటికి తగినంత రక్త ప్రవాహం అందేందుకు మాడుమీద మసాజ్ చేసుకోవాలి. ప్రతీ రోజూ కనీసం పదిహేను నిమిషాలు కొబ్బరినూనెతో తలమీద సున్నితంగా మర్దన చేసుకోవాలి. దీని వల్ల కుదుళ్లు ఉత్తేజితమై శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి.

**గుడ్లు :** జట్టు రాలడాన్ని అరికట్టి వెంట్రుకలకు పోషణ అందించడంలో గుడ్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఒక గిన్నెలో కోడిగుడ్డు తెల్లసొన వేసి నురుగు వచ్చేలా బాగా గిలక్కొట్టాలి. దీనిని వెంట్రుకల కుదుళ్లకు చేరేలా తలకు పట్టించాలి. కనీసం ఇరవై నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగి మైల్డ్ షాంపుతో తలస్నానం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.

**కొబ్బరి పాలు :** కొబ్బరి పాలలో క్యాల్షియం, ఐరన్, పాస్పరస్, విటమిన్లు, ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి.తాజా కొబ్బరి పాలను తలకు పట్టించి అరగంట ఆరనివ్వాలి. తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే జుట్ట రాలడం తగ్గుతుంది. వెంట్రుకలకు కాల్సిన తేమ పోషణ అందుతాయి.

**కలబంద :** కలబంద గుజ్జును తలకు పట్టించి గంట సేపు ఆరనివ్వాలి. తరవాత గోరువెచ్చని నీటితో కడగాలి. కలబంద గుజ్జు తలలోని పీహెచ్ లెవల్స్‌ని సమతుల్యం చేస్తేంది. చుండ్రును నివారిస్తుంది.

**గ్రీన్ టీ :** ముందుగా గ్రీన్ టీ తయారు చేసుకుని చల్లార్చి పక్కన పెట్టండి.తలస్నానం పూర్తయిన తరువాత ఈ టీని తల వెంట్రుకలకు పట్టిస్తే కండిషనర్‌లా చేసి వెంట్రుకలకు మెరుపు నిస్తుంది.

# కమనీయం, రమణీయం సీతారాముల కళ్యాణం

శ్రీరామనవమి హిందువులకు ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు. ఆ మహనీయుని జన్మదినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారు. హిందూ మతంలో శ్రీరామ నవమికి ఎంతో ప్రాధాన్యత ఉంది. హిందూ మతాన్ని విశ్వసించే వారందరూ శ్రీరామ నవమి పండుగ రోజున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. అదే విధంగా శ్రీరాముని ఆలయాలు, ఆంజనేయుని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో శ్రీరాముని ప్రాముఖ్యత, శ్రీ సీతారాముల కళ్యాణ విశిష్టత, పూజా విధానా లేంటో తెలుసుకుందాం.



**శ్రీరాముని ప్రాముఖ్యత:** రామాయణంలో శ్రీరాముడికి వశిష్ట మహర్షి నామకరణం చేశారు. ఇందులో రమంతే యోగినో యత్ర రామ అని ఒక అర్థం అంటే.. యోగీశ్వరులు ఏ దేవుడి నుంచి ఆస్వాదన చెందుతారో వారే రాముడు అని అర్థం. శ్రీరామ నవమి రోజున రామ నామ స్మరణ చేయడం వలన అనేక పుణ్య ఫలం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. శ్రీరామ నవమి రోజే సీతారాముల కళ్యాణం జరిగిందని, పట్టాభిషేకం కూడా ఇదే రోజు జరిగిందని చెబుతారు. అందుకని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. శ్రీరామ నవమి నాడు ప్రత్యేక పూజలు చేయడం, కళ్యాణం నిర్వహించడం, రామ మంత్రాలు జపించడం వల్ల వెయ్యి రెట్ల ఫలితం కలుగుతుందని విశ్వసిస్తారు. అంతేకాకుండా రామనామాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జపించడం వల్ల అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందని పండితులు అంటారు.

శ్రీరామచంద్రుడు అయోధ్య రాజు దశరథుని కుమారుడిగా అవతరించాడు, అతను ఇక్ష్వాకుల మహారాజు వంశానికి చెందినవాడు. దశరథుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, కైకేయి, సుమిత్ర, కానీ అతనికి పిల్లలు లేరు. మహర్షి వశిష్టుని సలహా మేరకు రాజు పుత్ర కామేష్ఠి యాగం చేస్తాడు. ఫలితంగా, ముగ్గురు భార్యలకు కుమారులు జన్మిస్తారు. కౌసల్యకు రాముడు, కైకేయికి భరతుడు, సుమిత్రకు లక్ష్మణుడు, శత్రుఘ్నుడు.

శ్రీరాముని జీవితం, కార్యకలాపాలను మహర్షి వాల్మీకి రామాయణంలో వివరించారు. శుకదేవ గోస్వామి పరీక్షిత్ మహారాజుకు చెప్పిన రామాయణం యొక్క సంగ్రహరూపం శ్రీమద్భాగవతం (భాగవత పురాణం) తొమ్మిదవ స్కంధంలో చేర్చబడింది. శ్రీరామనవమి అనేది హిందూ మతం ప్రకారం చైత్ర మాసం తొమ్మిదవ రోజున రాముడి జన్మదినాన్ని జరుపుకునే ఒక హిందూ పండుగ. రాముడు అయోధ్య రాజు దశరథుడు, కౌసల్య దంపతుల మొదటి కుమారుడు, హిందూ దేవుడు విష్ణువు యొక్క ఏడవ అవతారంగా నమ్ముతారు. రాముడు కేవలం ఒక సాధారణ యువరాజు కాదు. అతను విశ్వాన్ని సంరక్షించే భగవంతుడు విష్ణువు అవతారమని నమ్ముతారు. భూమి నుండి చెడును తొలగించి ధర్మాన్ని స్థాపించడానికి భువికి దిగివచ్చాడు. అందువల్ల, అతని జననం అయోధ్య ప్రజలు, స్వర్గంలో దేవతలు జరుపుకునే ఒక చిరస్మరణీయ సందర్భం.

**పూజా విధానం:** శ్రీరామ నవమి రోజున సూర్యోదయం కంటే ముందే నిద్రలేవాలి. ఇంట్లో మామిడాకుల తోరణాలు కట్టాలి, కొబ్బరికాయను కలశంపై ఉంచాలి. శ్రీ సీతారాములకు ధూపం, దీపం, పండ్లు, పువ్వులు, వస్త్రాలు, ఆభరణాలు సమర్పించాలి. రాముకు లోరికి తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించాలి. పూజ పూర్తయిన తర్వాత విష్ణు సహస్రనామం పఠించి హారతి ఇవ్వాలి. సామర్థ్యం మేరకు అన్నదానం చేయాలి.

**రామ జపం విశిష్టత:** రామ అనే రెండక్షరాలను జపించడం వల్ల మనలో ఏకాగ్రత పెరిగి ఆధ్యాత్మికతపై ఆసక్తి పెరిగేలా చేస్తుంది. అంతేకాదు ఈ ఒక్క నామంతో దుష్ఫలితాలను పోగొట్టుకోవచ్చు. ఈ మంత్రాలను పఠించడానికి ముందు భగవంతుని విగ్రహం ముందు దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతున్నారు. శ్రీరాముని అనుగ్రహం కోసం శ్రీరామ నవమి రోజున రాముని విశిష్టత తెలిపే ఈ శ్లోకాలను కూడా మీ పిల్లలతో చదివించండి.. వారు రాముని జీవితం ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దండి.

**ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదామ్।**
**లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్॥**
**దక్షిణే లక్ష్మణస్య వామేచ జనకాత్మజాపురతో**
**మారుతిర్యస్యతం వందే రఘునందనమ్**
**కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరం**
**ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్**

ఈ శ్లోకాలను పఠించడం వల్ల శ్రీరాముని అనుగ్రహం తప్పకుండా లభిస్తుందని నమ్ముతారు. సుందరకాండ పఠించాలి.శ్రీరామనవమి రోజున రామ భక్తులందరూ విధిగా శ్రీరాముడిని స్మరించుకోవాలి. సంతోషకరమైన వైవాహిక జీవితం కోసం శ్రీ సీతారాములను పూజించాలి. జీవితంలో కష్టాల నుంచి విముక్తి పొందడానికి గంగా జలాన్ని లేదా ఏదైనా పవిత్ర నది నీటిని ఒక పాత్రలో తీసుకుని ఓం హ్రీం క్లీం రామచంద్రాయ శ్రీ నమః అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. దాన ధర్మాలు చేయాలి.

శ్రీరామ నవమి రోజున రామాలయంలో పసుపు రంగు వస్త్రాలను సమర్పించాలి.అదే విధంగా సామర్థ్యం మేరకు పేదలకు అన్నం, బట్టలు తదితర వస్తువులను దానం చేయాలి. తండ్రి మాటను జవదాటని తనయుడిగా, సోదరులను అభిమానించిన అన్నగా, భార్య దూరమైనా నిరంతరం ఆమె కోసం పరితపించే భర్తగా, ప్రజల సంక్షేమం కోసమే వారి మాటకు విలువిచ్చిన రాజుగా ఎక్కడా ధర్మం తప్పకుండా మనిషి అనేవాడు ఇలా జీవించాలని చూపించినవాడు శ్రీరాముడు. ధర్మానికి ప్రతీక శ్రీరామచంద్రుడు. త్రేతాయుగంలో శ్రీమహావిష్ణువే లోక కల్యాణం కోసం రాముడిగా అవతరించి, దుష్ట శిక్షణ చేశాడని రామాయణం తెలుపుతుంది. తండ్రి ఇచ్చిన మాట కోసం కట్టుబడి అరణ్యాలకు వెళ్లిన రాముడు ఇప్పటికీ ఎప్పటికీ ఆదర్శ మూర్తే. రామాయణంలో రాముడి లక్షణాలు గురించి వర్ణిస్తూ షోడశ మహాగుణాలు ఆయనలో ఉన్నట్లు తెలిపారు. అయితే రాముడితోపాటు సీత, లక్ష్మణుడు, హనుమంతుడు కూడా కొన్ని ధర్మాలకు ప్రతీకలుగా నిలిచారు. అయితే రాముడిలోని పదహారు గుణాలే మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దాయి. గుణ వంతుడు, వీర్యవంతుడు, ధర్మా త్ముడు, కృతజ్ఞతాభావం కలిగిన వాడు, సత్యం పలికేవాడు, దృఢమైన సంకల్పం కలిగిన వాడు, చారిత్రం కలిగిన వాడు, సకల ప్రాణుల మంచి కోరేవాడు, విద్యా వంతుడు, సమం ర్థుడు, ఎన్నిసార్లు చూసినా ఇంకా చూడాలనిపించే సౌందర్యం కలిగినవాడు, ధైర్య వంతుడు, క్రోధాన్ని జయిం చినవాడు, తేజస్సు కలిగిన వాడు, ఎదుటివారిలో మంచిని చూసేవాడు, అవసరమైనప్పుడు కోపాన్ని తెచ్చుకోగలిగినవాడు.



శ్రీరామ నవమిని వివిధ ఆచారాలు, ప్రార్థనలు, ఉత్సవాలతో జరుపుకుంటారు. చాలా మంది భక్తులు రామనవమి నాడు ఉపవాసం ఉండి తపస్సుద్ధిని సాధిస్తారు. వారు ఆహారం తినకుండా ఉండి, శాంతి, శ్రేయస్సు, కోరికలు నెరవేరాలని శ్రీరాముని ఆశీస్సులు కోరుతూ ప్రార్థనలు చేస్తారు. కొంతమంది భక్తులు రామాయణం నుండి శ్లోకాలు పఠించడంలో లేదా రాముడి జీవితం, బోధనల ప్రాముఖ్యతను ప్రతిబింబించే ఆధ్యాత్మిక ప్రసంగాలలో పాల్గొంటారు. కొన్ని ప్రాంతాలలో రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడి అలంకరించబడిన విగ్రహాలతో ఊరేగింపులు సంగీతం, మంత్రోచ్చారణలు,నృత్యాల మధ్య నిర్వహించబడతాయి. ఈ ఊరేగింపులు రాముడి దైవిక అవతారం యొక్క ఆనందకరమైన వేడుక, చెడుపై మంచి విజయాన్ని సూచిస్తాయి.శ్రీరాముడు ఆశీర్వదించిన దైవిక నైవేద్యం వలె పండ్లతో కూడిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేస్తారు. రామ నవమి సమయంలో భక్తులు ఇతరుల పట్ల తమ కృతజ్ఞత, కరుణను వ్యక్తం చేయడంతో పేదలకు ఆహారం పెట్టడం, దానధర్మాలు కూడా సర్వసాధారణం. శ్రీరామ నవమి అనేది ఆధ్యాత్మికతకు ప్రతిబింబం, భక్తి, వేడుకల సమయం, శ్రీరాముని దైవిక ఆదర్శాలైన నీతి, ప్రేమ, కరుణ భక్తులను ఏకం చేస్తుంది. ధర్మం యొక్క శాశ్వత సూత్రాలను, భక్తి యొక్క శాశ్వత శక్తిని గుర్తు చేస్తుంది.

**- రేపాక రఘునందన్**

# కొత్త ఆర్థిక సంవత్సరంలో.. సర్కార్‌కు నిధుల సవాల్

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త** కొత్త ఆర్థిక సంవత్సరం 2025-26లో తెలంగాణ సర్కార్‌కు నిధులు పెద్ద సవాల్ కానున్నాయి. అప్పులను సమకూర్చుకునే విషయంలో కేంద్ర ఆర్థిక ఆంక్షలు, గ్రాంట్లలో కోత వంటి వాటి ప్రభావం రాష్ట్ర ఆర్థిక ప్రణాళికపై చూపించనుంది. ఇచ్చిన హామీలను విధిగా అమలు చేయడం తప్పనిసరి పరిస్థితుల్లో అందుకు అవసరమైన నిధుల సమీకరణపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. అసలే తెలంగాణ ఖజానా లోటుతో కష్టాల్లో కొట్టుమిట్టాడుతోంది. ఆదాయ, వ్యయాలు మధ్య వ్యత్యాసం భారీగా ఉండటంతో అభివృద్ధి, సంక్షేమానికి నిధుల కొరత ఏర్పడింది. నెలవారీ ఆదాయం మరో రూ.4వేల కోట్లు పెరిగితే తప్ప ఆర్థిక పరిస్థితి మెరుగు పడేలా కనిపించడం లేదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించడం విశేషం. ఆర్థిక శాఖ లెక్కల ప్రకారం తెలంగాణలో ప్రస్తుతం నెలకు రూ.18వేల 500కోట్ల ఆదాయం వస్తోంది. అయితే. తెచ్చిన అప్పుల కిస్తీలు, వడ్డీలు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకే ప్రతి నెలా రూ.13వేల కోట్లు ఖర్చవుతోంది. మిగిలిన రూ.5 వేల కోట్లతోనే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు. ఈ నేపథ్యంలోనే ఈ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3,04,965 కోట్లతో వార్షిక అంచనా బడ్జెట్‌ను తీసుకొచ్చింది. ఇందులో ఆరు ఎన్నికల హామీల అమలు కోసం రూ.56,000 కోట్లకు పైగా అవసరం ఉండగా, బహిరంగ మార్కెట్ రుణాల ద్వారా రూ.64,000 కోట్లు సేకరించాలని భావిస్తోంది. మరో పక్క రాష్ట్ర బకాయిలు రూ. 4.51 లక్షల కోట్లకు పైగా (ఎఫ్ఆర్‌బిఎం రుణాలు) ఉన్నాయి మరియు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇది రూ. 5 లక్షల కోట్లకు పైగా పెరుగుతుందని అంచనా వేసింది. 2025-26లో సొంత పన్ను ఆదాయం రూ.1,45,420 కోట్లుగా బడ్జెట్‌లో అంచనా వేయబడింది. ఇదే సమయంలో బడ్జెట్ వెలుపల రుణాల సమస్యను పరిష్కరించడానికి, రుణ ఖర్చులను తగ్గించడానికి మరియు ఈ రుణాలకు సంబంధించిన తిరిగి చెల్లించే కాలాలను పొడిగించడానికి రాష్ట్రం ఆర్థిక సంస్థలతో చురుకుగా చర్చలు జరుపుతోంది, ఈ పరిస్థితుల్లో అప్పుల విషయంలో కేంద్ర ఆర్థిక నియంత్రణ చర్యలు సర్కార్‌ను ఇబ్బందులపాల్జేసేవిగా ఉన్నాయి. కేంద్రం నుండి ఇప్పటి వరకూ ఆశించిన గ్రాంట్లు రానప్పటికీ మరోమారు 64 వేల కోట్ల రూపాయలను అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. కీలకమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు ఎన్నికల హామీలలో మహిళలకు నెలకు రూ.2,500, రూ.500 కి గ్యాస్ సిలిండర్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద రైతులు మరియు కౌలు రైతులకు ఎకరానికి రూ.15,000 ఉన్నాయి. ఇక గృహ జ్యోతి కింద అన్ని గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు కింద ఇంటి స్థలం మరియు ఇల్లు లేని వారికి ఐదు లక్షలు, యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5 లక్షలు, చేయు పథకం ప్రకారం నెలకు రూ.4 వేల సామాజిక భద్రతా పెన్షన్ అమలు చేయడం ప్రభుత్వానికి సవాల్‌గా మారనుంది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖకు రూ.24,439 కోట్లు కేటాయించగా, ఇందులో రైతు భరోసా నిమిత్తం ఎకరానికి ఏటా రూ.12,000 పెట్టుబడి మద్దతు, రైతుల నుండి సేకరించిన సన్న రకం వరికి క్వింటాలుకు రూ.500 అదనపు ప్రోత్సాహకం చెల్లించాల్సి ఉంది. వీటన్నింటికీ పెద్ద ఎత్తున నిధులు కావాల్సి ఉంది. అలాగే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టుల పనులను కొంత వరకూ అయినా చేపట్టాల్సి ఉంటుంది. మరోపక్క పీఆర్సీ అమలు చేయాలని విద్యుత్ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారు. దీంతో పాటు కొత్త ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ వల్ల శాలరీ బడ్జెట్ పెరగనుంది. దీనికి ఒకట్రెండు పెండింగ్ డీఏలు తోడైతే ఆ మేరకు అదనపు నిధులు కావాలి. పైగా గత ఏడాదితో పోలిస్తే అప్పుల కిస్తీలు, వడ్డీల మొత్తం కూడా పెరగనుంది.నేపథ్యంలో అందుకు అనుగుణంగా నిధులను సమకూర్చు కోవడంపై దృష్టిసారించింది.

**ఆర్థిక ప్రణాళికపై కేంద్రం ఆంక్షల ప్రభావం**

**సొంత ఆదాయంపైనే ఎక్కువ ఆధారం**

**కీలకం కానున్న హామీల అమలు**

# రాష్ట్రంలో పెరుగుతున్న పులుల సంఖ్య

**13 జిల్లాల్లో నమోదైన కదలికలు - అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అత్యధికంగా 33 పులులు ఉన్నట్లు నిర్ధారణ**

**- కవ్వాల్ టైగర్ రిజర్వ్ వెలుపల ఐదారు తిరుగుతున్నట్లు గుర్తింపు**

**హైదరాబాద్,ఏప్రిల్ 5, ప్రభాత వార్త :** తెలంగాణలో పెద్ద పులుల సంఖ్య పెరుగుతోంది.రాష్ట్రంలోని రెండు పులుల అభయారణ్యాలైన అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్), కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్)లలోనే కాకుండా కొత్త ప్రదేశాల్లోనూ పులులు కనిపిస్తున్నట్లు సమాచారం. కొన్నిచోట్ల 30, 40 ఏళ్ల తర్వాత వాటి కదలికలు రికార్డవుతున్నట్లు తెలిసింది.టైగర్ రిజర్వ్‌లలో పులుల సంఖ్య పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఉండటంతోపాటు పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని తిప్పేశ్వర్, తడోబా, ఛత్తీస్ గఢ్ లోని ఇంద్రావతి అభయారణ్యాల్లోంచి రాష్ట్రంలోకి పులుల వలసలు క్రమంగా పెరుగుతున్నాయి.దీనికి ప్రధాన కారణం తెలంగాణలో మెరుగైన అటవీ విస్తరణ, వేటకు తగిన సంఖ్యలో జంతువులు, నీటివనరులు, గడ్డి భూములు ఉన్నాయి. దీంతో పులులు ఇక్కడకు తరలి వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకుగాను 13కుపైగా జిల్లాల్లో పులుల కదలికలను అధికారులు ఇటీవల గుర్తించారు.ఒక పులి స్వేచ్ఛగా తిరుగుతూ తన జీవనాన్ని సాగించేందుకు 50 చ.కి.మీ. అడవి అవసరమవుతుంది. దీన్నిబట్టి తెలంగాణలోని అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లతో కలుపుకుంటే దాదాపు 5 వేల చ.కి.మీ. అటవీ ప్రాంతం అందుబాటులో ఉంది. ఇది సుమారు 100 పులులు జీవించేందుకు, స్థిరనివాసం ఏర్పరచుకోవడానికి అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా 33 పులులు ఉన్నట్లు తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.ఇక కవ్వాల్లో కోర్ ఏరియాలో కొంతకాలంగా ఒక్క పులి కూడా స్థిరనివాసం ఏర్పరచుకోలేదంటున్నారు.అయితే మహారాష్ట్ర తెలంగాణ (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా) టైగర్ కారిడార్, సరిహద్దు ప్రాంతాల్లో ఐదారు పెద్ద పులులు సంచరిస్తున్నట్లు తాజా ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయి.ఇటీవల కాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే మనుషులపై పులుల దాడులు, ఒకరి మృతి, మరొకరు తీవ్రంగా గాయపడటం, పలుచోట్ల పశువుల సంహారం వంటివి చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే.దాదాపు 10 నుంచి 15 ఏళ్ల కిందట టైగర్ టెరిటరీగా ఉన్న అడవులు కొన్నిచోట్ల ఆక్రమణలతో పొలాలు, పత్తి చేన్లుగా మారిపోయాయి.మళ్లీ పులులు అక్కడకు చేరుకొనేటప్పటికి పత్తిచేన్లు మూడున్నర, నాలుగు అడుగుల మేర ఏపుగా పెరగడం, కిందకు వంగి పత్తి ఏరే కూలీలను వెనక నుంచి చూసి పులులు ఎరగా పొరబడి దాడులకు పాల్పడుతున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.మహారాష్ట్రలో సంతానానికి జన్మనిచ్చిన తర్వాత పెద్ద పులులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్న క్రమంలో సరైన ఆవాసం దొరకకపోవడంతోపాటు ఆహారాన్వేషణలో దాడులు జరుగుతున్నాయని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పులులు ఒకే మార్గంలో కాకుండా 3, 4 దిశల నుంచి వస్తుండటం వల్ల వాటి కదలికలను అంచనా వేయడం కష్టంగా మారుతోందన అధికారులు చెబుతున్నారు.కొన్నేళ్లుగా పెద్ద పులులు కనిపించని భూపాలపల్లి, ఏటూరునాగారం, కిన్నెరసాని, పాకాల, మంచిర్యాల, ఇచ్చోడ, బోథ్, పెద్దపల్లి వంటి చోట్ల ఇటీవల కాలంలో పులుల కదలికలు నమోదయ్యాయి. రాష్ట్ర పర్యావరణానికి సంబంధించి దీన్ని ముఖ్యమైన పరిణామంగా పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 54 పులుల అభయారణ్యాలు ఉండగా వాటిలో 2 వేల చ.కి.మీ. పైబడి అటవీ వైశాల్యమున్న కొన్నింటిలో ఏపీలోని నాగార్జునసాగర్‌శ్రీశైలం టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్ఈఆర్) 3,728 చ.కి.మీ.లలో. తెలంగాణలోని అమ్రాబాద్ 2,611 చ.కి.మీ.లలో, కవ్వాల్ టైగర్ రిజర్వ్ 2,016 చ.కి.మీ.ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి.పులికి హాని జరగకుండా సంరక్షించుకుంటే దాని ద్వారా ఇతర జంతువులకూ రక్షణ లభిస్తుంది.పర్యావరణ వ్యవస్థ, జీవవైవిధ్యం కూడా పులితోనే ముడిపడి ఉంది. అడవులు, ముఖ్యంగా పులుల అభయాణ్యాల నుంచే వంద్లనీరు కిందకు ప్రవహించి నదుల్లోకి చేరుతోంది. వాననీటితోపాటు బురద, ఇసుక వంటివి నదుల్లోకి సిల్ట్ రూపంలో చేరకుండా అడవులు అడ్డుకుంటాయి. పండ్లు, ఫలాలతోపాటు అడవుల్లోని ఔషధ మొక్కల ద్వారా మనకు మందులు లభిస్తున్నాయి.



# కుటుంబాల్లో చిచ్చురేపుతున్న వివాహేతర సంబంధాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధాలు అనేక కుటుంబాల్లో చిచ్చురేపుతున్నాయి. పెళ్లయి ఐదేళ్లు అంతకన్నా ఎక్కువ సంవత్సరాలు గడిచి ఇ ద్దరు, ముగ్గురు పిల్లలు వున్న తరువాత కూడా దంపతుల్లో ఒకరు దారితప్పుతూ అక్రమ సంబంధాల బాటన పయనించడంతో పాటు తమ జీవిత భాగస్వాములు లే దా పిల్లలను చంపుతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువవుతున్నాయి. గడచిన నెలన్నర రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని నాలుగు వేరు వేరు ప్రాంతాలలో జరిగిన ఘటనల్లో మూడు చోట్ల భర్తలు హత్యలకు గురికాగా ఒకచోట ముగ్గురు చిన్నారులు అసువులు బాశారు. నాలుగు ఘటనల్లోనూ భార్యలతో పాటు వారి ప్రియులు, కి రా యి హంతకులు నిందితులుగా వుండడం గమనార్హం. కొన్ని రకాల సినిమాలు, సీరియళ్లు సోషల్ మీడియా ప్రభావం వల్ల ఇటువంటివి పెరిగాయని పోలీసులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో దంపతుల మధ్య తలెత్తుతున్న చిన్నపాటి గొడవలు, మనస్పర్థలు వివాహేతర సంబంధాలకు దారితీస్తూ చివరకు పగలు, ప్రతీకారాల వరకు వెళు తూ జీవిత భాగస్వాముల హత్యలకు దారితీస్తోంది. ఇందులో మొదటగా వరంగల్ జిల్లా హనుమకొండలో ఫిబ్రవరి నెలలో జరిగిన యువ వైద్యుడు సుమంత్ రెడ్డి హ త్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఆసుపత్రి నుంచి కారులో వస్తున్న అతన్ని గుర్తు తెలియని దుండగులు దాడిచేసి తలపై సుత్తితో కొట్టడం తెలిసిందే. ఈ దాడి లో తీవ్రంగా గాయపడ్డ అతను ఎనిమిది రోజుల పాటు మృత్యువుతో పోరాడి మరణించాడు. దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఈ దారుణానికి వైద్యుడి భార్య ఫ్లో రా మారియా, ఆమె ప్రియుడు శామ్యూల్, వారి సహచరుడు సైబరాబాద్‌లో ఏ ఆర్ కానిస్టేబుల్‌గా వున్న రాజ్‌కుమార్‌లు కారణమని తేలింది. వైద్యుడి భార్య శామూ ్యల్‌తో వున్న అక్రమ సంబంధం కారణంగా వైద్యుడు హత్యకు గురయ్యాడు. దీని తరువాత మహబూబాబాద్ జిల్లా శనిపురంలో వారం రోజుల క్రితం హెల్త్ సూపర్ వై జర్ పార్థసారథి హత్య ఈ కోవలోకే వస్తుంది. ఇతని భార్య స్వప్న తన ప్రియుడు టీచర్‌గా వున్న విద్యాసాగర్‌తో కలిసి మరో ఇద్దరు కిరాయి హంతకులను నియమిం చుకుని భర్తను చంపేసి ఏమీ ఎరగనట్లు నటించగా పోలీసుల విచారణలో బండారం రట్టయ్యింది. ఈ ఘటనలో ఐదేళ్ల లోపు వున్న ఈ దంపతుల ఇద్దరు పిల్లలు అ నాథలయ్యారు. దీని తరువాత నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో విఠల్ రెడ్డి అనే రైతును అతని భార్య కాశవ్వ ప్రియుడితో కలిసి హత్య చేసింది. ఈ దంపతులకు ముగ్గురు అమ్మాయిలు కాగా ఒకరికి వివాహం జరిగింది, మరో ఇద్దరిరి వివాహం కుదిరిన దశలో తల్లి ఇలాంటి నీచానికి దిగింది. ఈ ఘటన తరువాత విఠల్ రెడ్డి కుటుంబం పరువు ప్రతిష్టలు ఊళ్లో మంటకలిశాయి. దీని తరువాత తాజాగా సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో రచిత అనే మహిళ ప్రియుడి మోజులో 12, 10, ఎనిమిదే ళ్ల ముగ్గురు పిల్లలను గొంతు నులిమి చంపేసింది. ఈ కేసులో ట్విస్ట్ ఏమిటంటే రజిత కంటే ఆమె భర్త 20 ఏళ్ల పెద్దవాడు. మొదటి భార్య చనిపోవడంతో రజితను రె ండవ వివాహం చేసుకున్నాడు. వీరికి పెళ్లయి 14 ఏళ్లయ్యింది. 15 ఏళ్ల క్రితం పదవ తరగతి చదివిన వారు గెట్ టు గెదర్ పార్టీ చేసుకుంటే నాటి స్నేహితుడు కలవ గానే అతనితో గతంలో వున్న పాత జ్ఞాపకాలను నెమరువేసుకుని అతనితోనే కలిసి జీవించాలని అనుకుంది. దీని తరువాత ప్రియుడు చెప్పినట్లు ముగ్గురు పిల్లలను రజి త చంపేసింది. తరువాత భర్తను హత్య చేసేందుకు అన్నంలో విషం కలిపింది. అయితే ఆ అన్నం అతను తినక పోవడంతో బతికిపోయాడు. దీని తరువాత తనకు ఫు డ్ పాయిజన్ అయ్యిందని నాటకం ఆడింది. అయితే పోలీసుల విచారణలో అన్ని విషయాలు వెలుగు చూడడంతో ప్రియుడితో కలిసి కటకటాల పాలయ్యింది. అంతకు ముందు జరిగిన మూడు ఘటనల్లోనూ నిందితులు అరెస్టయ్యారు. ఇక ఈ ఘటనలతో పాటు వరంగల్ జిల్లా నర్సం పేట్‌లో బ్యాంకు ఉద్యోగి ధరావత్ సుమన్‌పై జరి గిన హత్యా యత్నం కేసును పోలీసులు చేధించారు.

ఆట

# ఫైనల్స్‌లో హితేశ్

## వరల్డ్ బాక్సింగ్ కప్ సెమీస్‌లో ఓడిన జదుమణి, విశాల్, సచిన్



**ఢిల్లీ:** ప్రతిష్ఠాత్మక వరల్డ్ బాక్సింగ్ కప్‌లో భారత యువ బాక్సర్, జాతీయ ఛాంపియన్ హితేశ్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న ఈ వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నమెంట్ పురుషుల 70కిలోల విభాగంలో సెమీస్ బౌట్‌లో హితేశ్ 50 తేడాతో మకాన్ ట్రారోరె (ఫ్రాన్స్)పై అద్భుత విజయం సాధించాడు. ఆది నుంచే ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన హితేశ్ పదునైన పంచ్‌లతో చెలరేగాడు. తద్వారా టైటిల్ పోరుకు అర్హత సాధించిన తొలి భారత బాక్సర్‌గా హితేశ్ నిలిచాడు. తుది పోరులో ఇంగ్లండ్ బాక్సర్ ఒడెల్ కమారతో హితేశ్ తలపడనున్నాడు. మరోవైపు పోటీలో ఉన్న ఇతర భారతీయులలో 50కిలోల విభాగం సెమీస్‌లో జదుమణి సింగ్ అసిల్బెక్ జలీలోవ్ (ఉజ్బెకిస్థాన్) చేతిలో ఓడగా, విశాల్ (90కి), సచిన్ (60కి) పరాజయం పాలయ్యారు. జదుమణి సింగ్ మండెంగ్ బామ్ మాజీ ఆసియా అండర్ 22 ఛాంపియన్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అసిల్‌బెక్ జలిలోవ్‌తో పోరాడాడు కానీ 50 కిలోల సెమీఫైనల్లో 2-3 తేడాతో ఓడిపోయాడు. అలాగే 90 కిలోల సెమీఫైనల్లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన తురాబెక్ ఖబిబుల్లేవ్ చేతిలో విశాల్ 0-5 తేడాతో ఓడిపోగా, 60 కిలోల బౌట్‌లో సచిన్ పోలాండ్‌కు చెందిన పావెల్ బ్రాచ్ చేతిలో ఓడిపోయాడు.

# రిషబ్‌కు 12 లక్షల జరిమానా

## మ్యాచ్ ఫీజులో దిగ్వేశ్‌కు మళ్లీ కోత



**న్యూఢిల్లీ:** లక్నో సూపర్ గెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు జరిమానా పడింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి 12 లక్షల ఫైన్ వేశారు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు 12 రన్స్ తేడాతో నెగ్గింది. బౌలింగ్ జట్టు 90 నిమిషాల్లో నిర్ణీత 20 ఓవర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే 19 ఓవర్లు ముగిసే వరకు ఆ సమయం ముగిసిపోయింది. దీంతో లక్నో జట్టు చివరి ఓవర్‌లో 30 గజాల సర్కిల్ బయట ఒక ఫీల్డర్‌ను కోల్పోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో లక్నో జట్టు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.22 ఉల్లంఘించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. దీని ప్రకారం కెప్టెన్ రిషబ్ పంత్‌కు 12 లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించింది. మరో వైపు లక్నో సూపర్ జెయింట్స్‌లోని బౌలర్ దిగ్వేశ్ రాఠీకి రెండో సారి ఫైన్ పడింది. మ్యాచ్ ఫీజులో అతను 50 శాతం ఫైన్ కట్టాల్సి వచ్చింది. ఐపీఎల్‌లోని లెవల్1 ప్రవర్తనా నియమావళి కోడ్‌ను ఉల్లంఘించిన కేసులో అతనికి ఫైన్ వేశారు. నమన్ ధీర్‌ను ఔట్ చేసిన తర్వాత నోట్ బుక్ టిక్ సెలబ్రేషన్ చేయడంతో రాఠీకి జరిమానా విధించారు. ఓ డీమెరిట్ పాయింట్ ఇచ్చారు. దీంతో అతని డీమెరిట్ పాయింట్ల సంఖ్య రెండుకు చేరుకున్నది. అంతకు ముందు పంజాబ్‌తో మ్యాచ్‌లోనూ అతనికి ఫైన్ పడింది.



# పాక్ ఘోర ఓటమి

## 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన న్యూజిలాండ్

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ ఘోర ఓటమిని చవిచూసింది. ఇందులో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండా అవమాన భారంతో సిరీస్‌ను కోల్పోయింది. పాకిస్థాన్‌తో స్వదేశంలోని మౌంగనూయ్‌లో శనివారం జరిగిన మూడో వన్డేలో న్యూజిలాండ్‌లో ఘన విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. నసీం షా బౌలింగ్‌లో ఓపెనర్ నిక్ కెల్లీ 3 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యాడు. అయితే మరో ఓపెనర్ రైస్ మరియూ, హెన్రీ నికోల్స్ కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. రైస్ 61 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 58 పరుగులు చేసి అర్థ సెంచరీ సాధించగా, నికోల్స 40 బంతుల్లో ఒక ఫోర్ సాయంతో 31 రన్స్ రాబట్టాడు. ఇక 4వ స్థానంలో బ్యాటింగ్ చేసిన డారిల్ మిచెల్ 53 బంతుల్లో 43 రన్స్‌తోను, టీమ్ సీఫర్ట్ 26 పరుగులతో రాణించారు. మిగిలిన వాళ్లలో కెప్టెన్ మైకేల్ బ్రేస్ వెల్ 40బంతుల్లో 59పరుగులతో అర్థసెంచరీ చేసి ఆకట్టుకున్నాడు. కాగా అవుట్ ఫీల్డ్ తడిగాఉన్న కారణంగా ఈ మ్యాచ్‌ను 42 ఓవర్లకు కుదించగా, నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి న్యూజిలాండ్ 264 పరుగులు సాధించింది. పాక్ బౌలర్లలో ఆకిఫ్ జావేద్ అత్యధికంగా 4 వికెట్లు తీయగా, నసీం షా 2, షాహి మ్ అష్రఫ్,సుఫియాన్ ముకీమ్ ఒక్కో వికెట్ తీశారు. ఈ క్రమంలో లక్ష్య ఛేద నకు దిగిన పాకిస్థాన్ మరోసారి నిరాశపరిచింది.40 ఓవర్లలో 221పరుగులు చేసిఆలౌట్ అయింది. ఓపెనర్లలో అబ్దుల్లా షఫీక్ 56 బంతుల్లో 33 రన్స్‌తో పర్వాలేదనిపించగా, ఇమామ్ ఉల్ హక్ (1) పూర్తిగా విఫలమయ్యాడు. అయితే బాబర్ అజం మాత్రం ఈసారి అర్థ శతకంతో రాణించాడు. కివీస్ బౌలర్లలో బెన్‌సేర్స్ 9 ఓవర్ల బౌలింగ్‌లో 34 పరుగులే ఇచ్చి 5 వికెట్లు కూల్చాడు. జేకబ్ డఫీ 2, మైకేల్ బ్రేస్‌వెల్, ముహమ్మద్ అబ్బాస్, డారిల్ మిచెల్ ఒక్కో వికెట్ తమ ఖాతాలోవేసుకున్నారు. కాగా మూడో వన్డేలో ఓటమితో పాక్,న్యూజిలాండ్ పర్యటన పరాజయంతో ముగిసింది. అంతకు ముందు 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌లోనూ పాకిస్థాన్ న్యూజిలాండ్ చేతిలో 4-1తో ఓటమి పాలైంది.

# క్యూరేటర్లపై ఆరోపణలు

## ఓటములపై ఫ్రాంచైజీల కొత్త పల్లవి.. తాజాగా ఈ జాబితాలో లక్నో



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆడలేక మద్దెల ఓడె అన్న చందంగా పలు ఫ్రాంచైజీల పరిస్థితి ఉంది. జట్లులోని లోపాలు కవర్ చేసుకోలేక, ఓటములపై పిచ్ క్యూరెటర్లపై చెన్నై, కేకేఆర్, లక్నో తదితర ఫ్రాంచైజీలు ఆరోపణలు చేస్తున్నాయి. ఇప్పటికే పలు జట్లు పిచ్‌లపై బురదజల్లగా, మరో జట్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తాజాగా తమ హోం గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో పిచ్ వల్లే తాము ఓడిపోయామని లక్నో సూపర్ జెయింట్స్ పేర్కొంది. ఇటీవల జరిగిని మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ చేతిలో లక్నో ఓడిపోయింది. అయితే ఈ మ్యాచ్‌లో తాము పిచ్ స్పిన్నర్లకు సహకరిస్తుందని, అందుకు తగిన విధంగా సిద్ధమయ్యామని, అయితే ఆశ్చర్యకరంగా పేసర్లకు సహకరించిందని లక్నో కోచ్ జహీర్ ఖాన్ వాపోయాడు. లక్నో తమకు హోం గ్రౌండ్ అని, అందుకు తగిన విధంగా పిచ్ ఉండాలని కోరుకోవడం తప్పేమీ కాదు కదా అని ప్రశ్నించాడు. అయితే క్యూరెటర్లు మాత్రం స్పిన్‌కు బదులుగా పేసర్లకు సహకరించేలా పిచ్ రూపొందించారని, ఇది కరెక్టు కాదని వ్యాఖ్యానించాడు. దీనిపై క్యూరెటర్లతో మాట్లాడుతామని, భవిష్యత్తులో దీనిపై మరింత ఫోకస్ పెడతామని పేర్కొన్నాడు. ఇక పిచ్ గురించి లక్నో కెప్టెన్ రిషభ్ పంత్ కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాము స్పిన్ కు అనుకూలిస్తుందని, అందుకు తగిన విధంగా పేసర్ ప్రిన్స్‌కు బదులు సిద్ధార్థ్‌ను తీసుకున్నామని, అయితే పేసర్లకు సహకరించేలా పిచ్ ఉండటంతో తాము నష్టపోయామని పేర్కొన్నాడు. నిజానికి ఇక్కడ తాము ఏడు మ్యాచ్‌లు ఆడతామని, తమకు తగిన విధంగా పిచ్ ఉండాలని కోరుకుంటున్నామని తెలిపాడు. రాబోయే రోజుల్లో పిచ్ క్యూరెటర్ల నుంచి మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇక ఈ మ్యాచ్ లో పంజాబ్ పేసర్లు కలిసి 5 వికెట్లు తీశారు. ఇక ఈ సీజన్ లో ఇప్పటికే కొన్ని జట్లు పిచ్ రూపకల్పనపై ఆరోపణలు చేశాయి. తమకు తగిన విధంగా పిచ్ రూపొందించడం లేదని ఫిర్యాదు చేస్తున్నాయి. ఫస్ట్ డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ ఈ అంశాన్నితెరపైకి తీసుకురాగా, ఆ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఇదే పల్లవి అందుకుంది. తమ హోం గ్రౌండ్ లోని క్యూరెటర్లకు ఆయ జట్లకు తగిన విధమైన పిచ్ లు రూపొందించడం లేదని పేర్కొంటున్నాయి. అయితే దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఆయా జట్లలో లోపాలు సరిదిద్దుకోకుండా పిచ్ లపై ఓటమి నెపం నెట్టివేయడం కరెక్టు కాదని వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేమైనా ఇలా సొంత గ్రౌండ్ లోని క్యూరెటర్లపై ఆరోపణలు చేయడం మాత్రం కాస్త సంచలనంగా మారింది. రాను రాను రోజుల్లో ఈ ఆరోపణలు ఏ మలుపు తీసుకోనున్నాయని చర్చ జరుగుతోంది.



# ఢిల్లీ మూడో గెలుపు

## 25 పరుగుల తేడాతో చైన్నై ఓటమి

**న్యూఢిల్లీ:**నఐపీఎల్ 18వ సీజన్‌లో అజేయంగా దూసుకెళ్తున్న ఢిల్లీ క్యాపిటల్స్ మూడో మ్యాచ్ లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌పై హ్యాట్రిక్ విజయాన్ని సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 6 వికెట్ల నష్టానికి 20 ఓవర్లలో 183 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 158 పరుగులు చేయగలిగింది. దీంతో 25 పరుగుల తేడాతో క్యాపిటల్ మరో విజయాన్ని చవిచూసింది. చెపాక్ స్టేడియంలో శనివారం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకన్న ఢిల్లీకి సీఎస్కే పేసర్ ఖలీల్ అహ్మద్ ఆదిలోనే షాకిచ్చాడు. డేంజరస్ ఓపెనర్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(0)ను డకౌట్‌గా వెనక్కి పంపాడు. సున్నాకే వికెట్ పడిన వేళ కేఎల్ రాహుల్(), అభిషేక్ పోరెల్(33)లు దూకుడుగా ఆడి సీఎస్కేపై ఒత్తిడి పెంచారు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడుతున్న పోరెల్, రవీంద్ర జడేజా బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడబోయి పథిరనకు చిక్కాడు. పోరొల్ వెనుదిరగడంతో 54 పరుగుల వద్ద ఢిల్లీ రెండో వికెట్ కోల్పోయింది. 90 వద్ద ఢిల్లీ మూడో వికెట్ పడింది. అక్షర్ పటేల్ వెనుదిరిగాక కేఎల్ రాహుల్ గేర్ మార్చాడు. 33 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్న రాహుల్ ఆ తర్వాత మరింత దూకుడుగా ఆడాడు. సమీర్ రిజ్వీతో కలిసి నాలుగో వికెట్‌కు 56 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఢిల్లీ స్కోర్ బోర్డును ఉరికిస్తున్న ఈ జోడీని ఖలీల్ విడదీశాడు. ఆ తర్వాత ఎంట్రీ ఇచ్చిన ట్రిస్టన్ స్టబ్స్(21) రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో జట్టు స్కోర్ 180 దాటించాడు. పథిరన వేసిన 20వ ఓవర్లో రాహుల్, ఫినిషర్ అశుతోష్ శర్మ(1)లు ఔట్ కావడంతో ఢిల్లీ 183 పరుగులకే పరిమితమైంది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ల విజృంభణతో పవర్ ప్లేలో మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 184 పరుగుల ఛేదనలో టాపార్డర్ వైఫల్యంతో ఓటమి అంచుల్లోకి వెళ్లింది. తొలి ఓవర్లోనే రిటర్న్ క్యాచ్‌తో రచిన్ రవీంద్ర(3)ను వెనక్కి పంపాడు. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే డెవాన్ కాన్వే(13)ను విప్రజ్ నిగమ్ బోల్తా కొట్టించాడు. ఆ కాసేపటికే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(5) పెద్ద షాట్ ఆడగా బౌండరీ లైన్ వద్ద క్యాచ్ అందుకున్నాడు. దాంతో, 41 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఆపద్బాంధవుడు శివం దూబే(18), రవీంద్ర జడేజా(2)లు ఘోరంగా విఫలమయ్యారు. దూబే ఔట్ అయ్యాక విజయ్ శంకర్(68 నాటౌట్) అండగా ఎంఎస్ ధోనీ(30 నాటౌట్) చివరివరకూ పోరాడాడు. ఆరో వికెట్‌కు 84 పరుగులు జోడించినా ఓటమి తప్పించలేకపోయారు.

## వాణిజ్యం

# బిల్‌గేట్స్ సమక్షంలోనే మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల నిరసన

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమక్షంలోనే ఉద్యోగులు నిరసన తెలిపారు. గాజా ఘర్షణ నేపథ్యంలో ఇజ్రాయెల్ మిలిటరీకి ఏఐ టెక్నాలజీని అందిస్తుండటాన్ని వారు వ్యతిరేకించారు. మైక్రోసాఫ్ట్ 50 వసంతాల సందర్భంగా ఆ సంస్థ ఏఐ సిఇఒ ముస్తఫా సులేమాన్ ప్రజెంటేషన్ ఇస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. 50వ వార్షికోత్సవంలో భాగంగా మైక్రోసాఫ్ట్ ఏఐ అసిస్టెంట్ కోపైలట్ ప్రొడక్ట్ అప్‌డేట్స్ గురించి సులేమాన్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు. అప్పుడు ఆడియన్స్‌లో బిల్‌గేట్స్‌తో పాటు మాజీ సిఇఒ స్టీవ్ బామర్ కూడా ఉన్నారు. సరిగ్గా ఆ సమయంలోనే ఓ ఉద్యోగిని లేచి..“ముస్తఫా ఇది సిగ్గుచేటు చర్య. ఏఐను మంచి కోసం ఉపయోగిస్తామని, ఆ దిశగా శ్రద్ధ వహిస్తామని చెప్తున్నారు. కానీ ఏఐ సాంకేతికతను ఇజ్రా యెల్ సైన్యానికి విక్ర యిస్తున్నారు. ఇప్పటి వరకు గాజాలో 50 వేల మంది మరణించారు. మారణహోమానికి మైక్రోసాఫ్ట్ సహకరిస్తోంది. ఇది ఆపేయండి” అని గట్టిగా కేకలు వేశారు. నిరసన తెలుపుతూ ఆమె వేదిక వద్దకు వస్తుండగా సులేమాన్ తన ప్రసంగాన్ని ఆపివేశారు. “నేను మీ మాటలు వింటున్నా. థాంక్యూ” అంటూ ఆ సిఇఒ బదులిచ్చారు. ఆమెను బయటకు పంపివేస్తుండగా.. పాలస్తీనా వాసులకు



మద్దతుగా ఉపయోగించే స్కార్ఫ్‌ను ఆమె వేదిక పైకి విసిరేశారు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తర్వాత గేట్స్, బామర్, సత్యనాదెళ్ల వేదికపై ఉండగా మరో సారి నిరసన వ్యక్తమైంది. కాగా, హమాస్ చేసిన దాడికి ప్రతిగా 2023 అక్టోబర్ నుంచి గాజాలో ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. ఈ ఘర్షణతో గాజా ప్రజలు అత్యంత దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నా రు. దాదాపు 50వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మారణ హోమాన్ని ఆపేయాలని ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు పిలుపు నిస్తున్నాయి. ఇక ఘర్షణల్లో భాగంగా గాజా, లెబనాన్‌పై దాడి సమయంలో మైక్రోసాఫ్ట్, ఓపెన్‌ఏఐకి చెందిన ఏఐ సాంకేతికతను ఇజ్రాయెల్ సైన్యం ఉపయోగించిందని కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో నిరసన లు చోటు చేసుకున్నా యి.


# ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్‌ను కొనుగోలు చేస్తున్న డెలివరీ

**ముంబై, ఏప్రిల్ 5:** ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీ డెలివరీ తన ప్రత్యర్థి కంపెనీ ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్‌ను కొనుగోలు చేయనుంది. రూ.1407 కోట్లకు ఆల్ క్యాష్ డీల్ రూపంలో కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ కొనుగోలు పూర్తయ్యాక ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్, డెలివరీకి అనుబంధ సంస్థగా కొనసాగనుంది. నియంత్రణ సంస్థల ఆమోదానికి లోబడి ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని డెలివరీ శనివారం తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్, ఆ కంపెనీ షేరు హోల్డర్లతో షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ కుదుర్చుకోవడానికి బోర్డు ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ కొనుగోలుకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలపాల్సి ఉంటుంది. రానున్న ఆరునెలలో లావాదేవీ పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు డెలివరీ అంచనా వేస్తోంది. ఈకొనుగోలు వల్ల కస్టమర్లకు ఇరు కంపెనీలు మరింత మెరుగ్గా సేవలందించే అవకాశం లభిస్తుందని డెలివరీ ఎండీ, సిఇఒ సాహిల్ బారువా తెలిపారు. డెలివరీతో భాగస్వామ్యం వల్ల మరింత వృద్ధి చెందేందుకు అవకాశం లభిస్తుందని ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ వ్యవస్థాపకులు కె సత్యనారాయణ పేర్కొన్నారు. ఒకే వ్యాపారంలో ఉన్న రెండు కంపెనీలు ఒక్కటవ్వడం వల్ల లాజిస్టిక్ ఇండస్ట్రీకి మేలు జరుగుతుందన్నారు. 2012 ఏర్పాటైన ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ సంస్థలో ప్రైవేట్ ఈక్విటీ సంస్థలైన వార్‌బర్గ్ పింకస్, పార్ట్‌నర్ గ్రూప్, బ్రిటిష్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు పూర్తిగా వైదొలగనున్నాయి. గతంలో ఐపిఒ కోసం దాఖలు చేసిన పత్రాల ప్రకారం, పార్ట్‌నర్ గ్రూపునకు 49.76 శాతం, వార్‌బర్గ్ పింకస్‌కు 27.13 శాతం, బ్రిటిషన్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు 10శాతం చొప్పున ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్‌లో వాటాలు ఉన్నాయి. మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో రూ.1200 కోట్ల ఐపిఒ ప్రణాళికను గతంలో రద్దు చేసుకుంది. అయితే ఐపిఒ పత్రాల్లో తన కార్యకలాపాలకు సమాచారాన్ని తప్పుగా చూపించిందంటూ డెలివరీ అప్పట్లో ఆరోపించింది. ఇప్పుడు అదే కంపెనీని కొనుగోలు చేస్తుండడం విశేషం.



# ట్రంప్ చర్యలతో యుఎస్‌లో ఉద్యోగాలుండవ్: జెపి మోర్గాన్

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** ఈ ఏడాదిలోనే అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ప్రముఖ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జేపీ మోర్గాన్ అంచనా వేసింది. ఇంతకుముందు 40 శాతం ఉన్న ఈ అవకాశం ఇప్పుడు 60శాతానికి పెరిగినట్లుపేర్కొంది. అంతేకాకుండా దేశ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ప్రపంచ దేశాలపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలే దీనికి ప్రధాన కారణమని జేపీ మోర్గాన్ సీఈవో మైఖేల్ ఫెరోలి పేర్కొ న్నారు. మాంద్యం వల్ల అమెరికాలో నిరుద్యోగ రేటు 5.3 శాతానికి పెరుగుతుందని దీనివల్ల అగ్రరాజ్యంలో ఉద్యోగాలుండవని అన్నారు. ప్రపంచదేశాల నుంచి యూఎస్‌కు వచ్చే దిగుమతులు 20శాతం కంటే ఎక్కువగా తగ్గే అవకాశం ఉందని యూఎస్ ఆర్థికవేత్త జోనాథన్ పింగిల్ పేర్కొన్నారు. రాబోయే త్రైమాసికాలలో జీడీపీలో దిగుమతులు 1986కు ముందు స్థాయిలకు తిరిగి వెళ్లే అవకాశం ఉంద న్నారు. అమెరికా నూతన సుంకాల విధానంపై ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ యంత్రాంగం అమలు చేస్తున్న సుంకాలు దేశా నికి గతంలో ఊహించిన దానికంటే చాలా ఎక్కువ ఆర్థికనష్టాన్ని కలిగిస్తాయన్నారు. బార్క్లేస్, బోఫా గ్లోబల్ రీసెర్చ్, డ్యూష్ బ్యాంక్, యూబీఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ వంటి ఇతర పరిశోధనా సంస్థలు సైతం అమెరికా విధిస్తున్న కొత్త టారిఫ్‌లు అమెరికా ఆర్థికవ్యవస్థ పతనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిం చాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా అన్ని ప్రపంచదేశాలపై సుంకాలతో విరుచుకుపడ్డారు. తమతో వాణిజ్య లావాదేవీలు ఉన్న దేశాలన్నింటిపైనా ఆయన టారిఫ్‌లు వేశారు. భారత్ 27శాతం, వియత్నాం 46 శాతం, ఇజ్రాయెల్ 17 శాతం సుంకాలు విధించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని, అయితే కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ఆయన స్పష్టంచేశారు. మొత్తం 27 శాతం టారిఫ్‌లో 10 శాతం సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి రానుండగా, మిగతా 17 శాతం ఏప్రిల్ 10 నుంచి విధించనున్నట్లు తెలుస్తోంది.



# రూ.కోట్లు కురవాలంటే ఇవి చేయాల్సిందే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ‘స్టార్టప్ మహాకుంబ్ 2025’లో చేసిన వ్యాఖ్యలు భారత స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో చర్చకు దారితీశాయి. సంస్థలు డీప్‌టెక్ ఇన్నోవేషన్‌పై దృష్టిసారించడంలేదని, ఈ విభాగానికి వెంచర్ కేపిటల్ (విసి) నిధులు తగ్గిపోతున్నాయన్నారు. 2023లో డీప్‌టెక్ విసి ఒప్పం దాల్లో 11శాతం పెట్టుబడి విలువలో 13శాతం వాటాను కలిగి ఉన్నాయని, అయితే ఈ గణాంకాలు 2024లో వరుసగా 9శాతం, 6శాతంకు పడిపోయాయని తెలి పారు. 2025 ప్రారంభం నాటికి డీప్‌టెక్ వెంచర్లు మొత్తం విసి పెట్టుబడుల్లో 9శాతం మాత్రమే ఆకర్షించాయని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ వంటి అద్భు తమైన టెక్నాలజీలపై దృష్టి సారించే డీప్‌టెక్ రంగం లోని స్టార్టప్‌లు వెంచర్ కేపిటలిస్టులను ఆకర్షించ డంలో సవాళ్లను ఎదు ర్కొంటున్నాయి. ఈ విభాగంలోని స్టార్టప్‌లు తమ విలువను ప్రదర్శించడానికి, నష్టాలను తగ్గించడానికి పెట్టుబడిదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా వ్యూహాత్మక చర్యలను అవలంబించాలి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.